PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupati, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuram

సంపుటి : 45 సంచిక : 3 | విజయవాడ, ఆదివారం 3 ఆగస్టు 2025 | 8 + 8 పేజీలు + స్నేహ పేజీ : 7.00

Vol No Vijayawada, Sunday 3 August 2025 Rs

రాజ్యాంగ రక్షణకు రాజ్యాంగమే ఆయుధం

- కాంగ్రెస్ 'న్యాయ సదస్సు'లో రాహుల్
- ఇసిపై మరోమారు ఫైర్

7

జైస్వాల్ సెంచరీ

- ఆకాశ్‌దీప్, జడేజా, సుందర్ అర్ధసెంచరీలు
- ఇంగ్లండ్ లక్ష్యం 374పరుగులు

8

రైతును నిలబెడతా..

• అన్నదాతలకు ఆధునిక పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానం అందిస్తాం : ముఖ్యమంత్రి చంద్రబాబు

- దర్శి సమీపంలోని వీరాయపాలెంలో 'అన్నదాతా సుఖీభవ' ప్రారంభం
- పంట పొలాల్లోనే మండుటెండలో రైతులతో ముఖాముఖి

ప్రజాశక్తి- ఒంగోలు బ్యూరో, దర్శి

పంట పండినా, పండకపోయినా వ్యవసాయాన్నే నమ్ముకున్న రైతును నిలబెట్టే బాధ్యత తనదేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. చంద్రన్న ఉన్నంతకాలం రైతులకు ఇబ్బంది లేదని భరోసా ఇచ్చారు. అన్నదాతలకు ఆధునిక పరికరాలు, సాంకేతిక సాయం అందిస్తామన్నారు. దర్శి నియోజకవర్గంలోని వీరాయపాలెంలో అన్నదాతా సుఖీభవ పథకాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. పొలాల్లో రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ప్రధాని మోడి ప్రసంగాన్ని వీడియో ద్వారా అందరూ ఆలకించారు. అనంతరం రైతులకు చంద్రబాబు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చుట్టూ పొలాలు, మండుటెండలోనే ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఇది ఓ చరిత్రగా పేర్కొన్నారు. ఇటీవల 'తల్లికివందనం' కింద ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ నగదు వేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. ఇప్పుడు అన్నదాతా సుఖీభవ కింద తొలివిడతలో రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు, పిఎం కిసాన్ కింద కేంద్రప్రభుత్వం రూ.2 వేలు కలిపి రూ.7 వేల నగదును లబ్ధిదారుల ఖాతాల్లో జమచేసినట్టు



చెక్కులు పంపిణీ చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

తెలిపారు. రాష్ట్రంలో 46.85 లక్షల మంది రైతులకు రూ.3,174.43 కోట్లు వారి ఖాతాల్లో వేశామన్నారు. ఈ పథకం కింద మూడు విడతల్లో సాయం చేస్తామని వివరించారు. ఎన్నికల ముందు మాట ఇచ్చిన ప్రకారం ఈ పథకాన్ని ప్రారంభించామని తెలిపారు. రైతులు లాక్‌డౌన్‌లోనూ పంటలు పండించారని, పంట పండినా, పంటకపోయినా వ్యవసాయాన్ని వారు వదిలిపెట్టే ప్రసక్తేలేదని అన్నారు. వారి కోసం ఎన్నో చేస్తున్నామని, పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని 15,245 గ్రామాల్లో నిర్వహించామని తెలిపారు. 1,17,880 ఎకరాలకు డ్రిప్ ఇరిగేషన్ కల్పించామన్నారు. 90 శాతం సబ్సిడీ అమలు చేశామని తెలిపారు. పండించిన పంటకు గిట్టుబాటు ధరల్లేనప్పుడు ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా దాన్యం, శనగలు, పొగాకు వంటివి కొనుగోలు చేస్తోందన్నారు. అమెరికా ఇప్పుడు ఆంక్షలు విధించినందున ఆక్వా రంగంపై ప్రభావం ఉంటుందని తెలిపారు. అందుకే ప్రభుత్వం ఆలోచించి కొన్ని నిర్ణయాలు చేస్తుందని, వాటిని రైతులు పాటించాలని కోరారు. రాయలసీమలో పండ్ల తోటలు, కోస్తాలో ఆక్వా సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎరువులు, పురుగు మందులు తక్కువగా వాడాలన్నారు. ప్రకృతి సేద్యం వైపు రైతులు మొగ్గ చూపాలని కోరారు. ఇందుకోసం 50 శాతం సబ్సిడీలో 26 వేల మందికి పనిముట్లు అందజేశామన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో ఆర్థిక విధ్వంసం చేసినా ఎన్నికలకు ముందు మాట ఇచ్చిన ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఏదిమంచి ప్రభుత్వమో తేడాను ప్రజలు గమనించాలని కోరారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో ఏటా రెండు వందల యాభై చొప్పున పింఛనును రూ.3 వేలు చేసిందన్నారు. తాము అధికారంలోకి రాగానే ఒక్కసారిగా రూ.4 వేలు చేసి ఇచ్చామని తెలిపారు. 64 లక్షల మందికి పింఛను అందజేస్తున్నామన్నారు. కిడ్నీ రోగులకు రూ.10 వేలు, మంచంపైనే ఉన్న వారికి రూ.15 వేల పింఛను ఇస్తున్నామని తెలిపారు. ఇటీవల 1.19 లక్షల మందికి కొత్తగా పింఛన్లు మంజూరు చేశామన్నారు. గతంలో ఒక నెలా పింఛను తీసుకోకుంటే ఇచ్చేవారు కాదని, ఇప్పుడు మూడు నెలలైనా ఇబ్బందిలేదని, లబ్ధిదారులు ఎక్కడున్నా అక్కడకు వెళ్లి పింఛను ఇస్తామని తెలిపారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్‌టిసి బస్సుల్లో ఉచితంగా ప్రయాణం కల్పిస్తామని, దీనివల్ల 2.62 కోట్ల మిగతా 7లో

స్మార్ట్ మీటర్ల పేరుతో దోపిడీ

- ప్రతి వ్యక్తిపైనా రూ.20 వేల విద్యుత్ భారం
- ప్రజా ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు సిహెచ్.బాబూరావు

3

అన్నదాతా..2 లక్షల మందికి జమ కాలేదు

- ప్రభుత్వం వెల్లడి
- పిఎం కిసాన్, సుఖీభవ లబ్ధిదారుల మధ్య 5 లక్షల వ్యత్యాసం
- ఒక సాయమే పద్ద వారు లక్షల్లో
- కౌలు రైతులకు అక్టోబర్‌లో

2

స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ ఆపాలి

- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్

ఎసిబికి ఎదురుదెబ్బ

- సాంకేతిక కారణాలతో 15 కేసులు రద్దు
- నోటిఫై చేయని పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు
- హైకోర్టు సంచలన తీర్పు

ప్రజాశక్తి-అమరావతి

ఎసిబికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ సంస్థ రిజిస్టర్ చేసిన 15 అవినీతి కేసులను హైకోర్టు రద్దు చేసింది. సాధారణ పోలీస్‌స్టేషన్ల తరహాలోనే ఎసిబికికూడా ప్రత్యేకంగా పోలీసు స్టేషన్లు ఉంటాయి. అయితే, వాటిని ప్రభుత్వం ఎసిబి పోలీస్‌స్టేషన్లుగా గుర్తిస్తూ నోటిఫై చేయాలి. అలా నోటిఫై చేసిన స్టేషన్లలోనే ఎసిబి అధికారులు కేసులు రిజిస్టర్ చేయాల్సి ఉంటుంది. అయితే, రాష్ట్రంలో ఎసిబి అధికారులు దానికి భిన్నంగా వ్యవహరించారు. సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ యూనిట్ (సిఐయు)లో కేసులు నమోదు చేశారు. అయితే, ఇది నిబంధనలకు విరుద్ధమని పేర్కొంటూ ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారంటూ ఆరోపణలు ఎదుర్కొంటున్న

విశాఖపట్నంకు చెందిన మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ దాయం రంగారెడ్డితో పాటు మరో 14 మంది హైకోర్టు ను ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం పిటిషనర్ల వాదనతో ఏకీభవించింది. మొత్తం 15 కేసులను కొట్టివేసింది. సాంకేతిక కారణాలతో అవినీతి కేసులను కొట్టివేయవద్దంటూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన వాదనను హైకోర్టు తోసిపుచ్చింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ ఎన్ హరినాథ్ తీర్పు వెలువరించారు. కేసులు నమోదు అయ్యేనాటికి విజయవాడలోని సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ యూనిట్ ఆఫీసును నోటిఫై చేయలేదన్న విషయాన్ని కోర్టు గుర్తు చేసింది. కాబట్టి అక్కడ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లకు చట్టబద్ధత ఉండదని తేల్చి చెప్పింది. ఎఫ్ఐఆర్‌లను రద్దు చేస్తూ తీర్పు వెలువరించింది. ఏ విధమైన గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయనందున విజయవాడ ఎసిబి సిఐయులో నమోదైన ఎఫ్ఐఆర్‌లు చట్ట వ్యతిరేకమని వెల్లడించింది.

సిఆర్‌పిసి సెక్షన్ 2 (ఎస్) ప్రకారం పోలీస్ స్టేషన్‌గా గుర్తించేందుకు ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ వెలువరించాలి. కేసులు నమోదు చేసిన విజయవాడలోని ఎసిబి సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ యూనిట్ ఆఫీస్‌ను నోటిఫై చేస్తూ గవర్నమెంట్ గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వలేదు. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17 ప్రకారం ఆదాయానికి మించి ఆస్తులను కూడబెట్టారనే కేసు నమోదు చేయాలంటే ఎస్‌పి స్థాయి అధికారి ప్రొసీడింగ్స్ ఇవ్వాలి. ఎసిబి డిప్యూటీ డైరెక్టర్‌కు అడిషనల్ ఎస్‌పి హోదా మాత్రమే ఉంది. ఈ హోదాఉన్న అధికారికి అక్రమ ఆస్తుల కేసు నమోదు జారీ అధికారం ఉండదు. కాబట్టి పిటిషనర్లపై నమోదైన కేసును కొట్టివేయాలి' అని పిటిషనర్ల లాయర్లు వాదించారు.

ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ ప్రతివాదన చేస్తూ.. 'సాంకేతిక కారణాలతో ఆదాయానికి మించి ఆస్తులను ఆర్జించారనే కేసుల నుంచి పిటిషనర్లు విముక్తి పొందడానికి వీల్లేదు. నోటిఫై చేయలేదని చెప్పి ఎఫ్ఐఆర్‌లను కొట్టేయాలని కోరడం చెల్లదు. ఎసిబి జాయింట్ డైరెక్టర్ల ఆఫీసులను పోలీస్ స్టేషన్లుగా గుర్తిస్తూ 2003లో ఉమ్మడి ఎపిలోనే ప్రభుత్వ జిఓ వెలువడింది. ఎపి పునర్విభజన చట్టంలోని సెక్షన్ 101, 102 ప్రకారం తెలుగు రాష్ట్రాల విభజన తర్వాత అవే చట్టాలు అమల్లో ఉన్నాయి. విజయవాడలోని ఎసిబి సిఐయు ఆఫీసును పోలీస్ స్టేషన్‌గా నోటిఫై చేస్తూ 2022లో అధికారికంగా నోటిఫికేషన్ వెలువడింది. పిటిషనర్లపై కేసు నమోదు అయ్యేనాటికి నోటిఫై చేయలేదన్నది కేవలం సాంకేతికపరమైన సాకు మాత్రమే. ' అని ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. ఇరుపక్షాల వాదనల తర్వాత హైకోర్టు.. విజయవాడలోని సెంట్రల్ మిగతా 7లో

ఉద్యోగాల పేరుతో జనసేన ఎంపి బాలశౌరి పిఎ మోసం

ప్రజాశక్తి- మచిలీపట్నం అర్బన్

జనసేన పార్టీకి చెందిన కృష్ణా జిల్లా మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరి వద్ద పిఎగా పనిచేస్తున్న గోపాల్ అనే వ్యక్తి తమకు ఉద్యోగాలు ఇప్పిస్తానని ఒక్కొక్కరి నుంచి రెండు లక్షలు నుంచి మూడు లక్షల రూపాయల వరకూ వసూలు చేసి మోసం చేశారంటూ శనివారం మచిలీపట్నంలో ఎంపి ఇంటి వద్ద బాధితులు ధర్నా చేశారు. కృష్ణా యూనివర్సిటీలో, బందరు పోర్టులో, మెడికల్ కళాశాలలో, విద్యుత్ శాఖలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఇప్పిస్తానని డబ్బులు వసూలు చేసి ఉత్తుత్తి అపాయింట్‌మెంట్ లెటర్లు ఇచ్చారంటూ కృష్ణా జిల్లాలోని కోడూరు, అవనిగడ్డ, గుడివాడ, నాగాయలంక, చల్లపల్లి ప్రాంతాలకు చెందిన నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. గోపాల్ తమను విజయవాడలోని ఓ హోటల్‌కు రమ్మని చెప్పి మొహం చాటేశారని, ఫోన్ స్విచాఫ్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపి బాలసౌరి స్పందించి తమకు న్యాయం చేయాలని బాధితులు డిమాండ్ చేశారు. బాధితుల కథనం ప్రకారం... ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి దాదాపు 60 మంది నుంచి గోపాల్ డబ్బులు వసూలు చేశారు. కొందరి నుంచి రూ.2

న్యాయం చేయాలని కోరుతూ ఎంపి ఇంటి వద్ద బాధితుల ధర్నా

ఆందోళన చేస్తున్న బాధితులు

లక్షలు, మరికొందరి నుంచి రూ.3 లక్షలు వరకూ వసూలు చేసి ఉత్తుత్తి అపాయింట్‌మెంట్ లెటర్ చేతిలో పెట్టారు. ఉద్యోగంలో ఎప్పుడు చేరాలని బాధితులు అడుగుతుంటే అదిగో... ఇదిగో అంటూ గోపాల్ వాయిదాలు వేస్తూ వచ్చారు. చివరికి గత నెల 31న విజయవాడలోని ఓ హోటల్‌కు తాను వస్తానని, అక్కడికి మీరు రావాలని ఆయన సమాచారం ఇచ్చారు. దీంతో, బాధితులు ఆ హోటల్‌కు వెళ్లారు. అయితే, అక్కడికి ఆయన రాలేదు. ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది. దీంతో, తాము మోసపోయామని బాధితులు గుర్తించారు. మచిలీపట్నంలోని ఎంపి కార్యాలయానికి వెళ్లారు. ఎంపికి చెందిన శివ అనే మరో పిఎ 'మీకు ఉద్యోగాలు రావు. డబ్బులు వెనక్కి ఇప్పిస్తాం' అని చెప్పారు. ఆ తర్వాత ఆయన కూడా ప్లేట్ మార్చి గోపాల్‌ని పోలీసులకు అప్పగించామని, చిలకలపూడి మిగతా 7లో

ఏజెన్సీలో స్కూళ్లకు పక్కా భవనాలు

మంత్రి లోకేష్‌కు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఏజెన్సీ ప్రాంతాల్లో రేకుల షెడ్డు స్కూళ్లకు పక్కా భవనాలు నిర్మించాలని మంత్రి నారా లోకేష్‌కు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం లేఖ రాశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం, మారుమూల ఒల్డా పంచాయతీ పేడిరాయిలో ఎంపిపి ప్రైమరీ పాఠశాలను జులై 24న పరిశీలించినట్లు పేర్కొన్నారు. 2020-21లో నాడు - నేడు ఫేజ్-2లో మంజూరైన రూ.25 లక్షల నిధులతో నిర్మాణం ప్రారంభించి రూ.10 లక్షలు ఖర్చుచేసి మధ్యలో నిలిపేశారని వివరించారు. దీంతో గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రుల ఆర్థిక సాయంతో సిమెంటు రేకుల షెడ్డు ఏర్పాటు చేసుకున్నారని వివరించారు. ఆ స్కూలులో 22 మంది ఆదివాసీ విద్యార్థులు చదువుతున్నారని పేర్కొన్నారు. నిర్మాణ పనులు మధ్యలో ఆగిపోవడంతో వర్షాకాలంలో పాఠశాల భవనం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెదురుబొంగులతో ఇరువైపులా కంచె నిర్మించి వాటిమధ్యలో విద్యాభోదన జరుగుతోందని పేర్కొన్నారు. విష సర్పాలు సంచరించే ప్రాంతం కావడంతో విద్యార్థులకు ప్రాణహాని ఉందని, నిర్మాణం అసంపూర్ణంగా ఉన్న భవనాలకు ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించి నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరారు. అలాగే పాడేరు జిల్లా పరిధిలోని ఏజెన్సీ మొత్తం 250 పాఠశాలలు భవనాలు లేక విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్య వలన విద్యాబోధనపై విద్యార్థుల విద్యాభ్యాసంపై తీవ్ర ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు. తక్షణమే గిరిజన ప్రాంత విద్యాభివృద్ధికి ప్రభుత్వం మరింత శ్రద్ధ చూపాలని, అన్ని విద్యాలయాలకు పక్కా భవనాలు, వసతులు కల్పించాలని కోరారు.

18న డిగ్రీ అడ్మిషన్లకు నోటిఫికేషన్?

- ఉన్నత విద్యామండలి కసరత్తు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో డిగ్రీ అడ్మిషన్లపై ఉన్నత విద్యామండలి కసరత్తు ప్రారంభించింది. ఈ నెల 18వ తేది నుంచి డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలు ప్రారంభించాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలిసింది. డిగ్రీలో సింగిల్ మేజర్‌కు మారేందుకు ఈ నెల 4వ తేది వరకు కళాశాలలకు ఉన్నత విద్యామండలి అనుమతి ఇచ్చింది. ఈ ప్రక్రియ ఈ నెల 7 వరకు జరుగుతుంది. 9 నుంచి 16వ తేదీ వరకు యూనివర్సిటీలు కళాశాలల గుర్తింపులను విడుదల చేస్తాయి. 18వ తేదీ నుంచి అడ్మిషన్లకు నోటిఫికేషన్ విడుదల చేసి అదే రోజు రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించనుంది. 21 నుంచి 24 వరకు ఆప్షన్ల ఎంపిక ఉంటుంది. ఈ నెల 27న సీట్ల కేటాయింపు వివరాలను విడుదల చేసి 28వ తేదీ నుంచి ప్రథమ సంవత్సరం విద్యార్థులకు తరగతులను ప్రారంభించనుంది.

బిఎల్‌ఒలకు గౌరవ భృతి పెంపు

- కేంద్ర ఎన్నికల కమిషన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

బూత్ లెవెల్ ఆఫీసర్లతో పాటు బిఎల్‌ఒ సూపర్ వైజర్లకు గౌరవ భృతి పెంచుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు శనివారం ఉత్తర్వులు విడుదల చేసింది. బూత్ లెవెల్ ఆఫీసర్సు (బిఎల్‌ఒలకు) ఇప్పటి వరకు నెలకు రూ.500 వంతున ఏడాదికి రూ.6 వేలు చెల్లిస్తుండగా, తాజా ఉత్తర్వులతో వారికి నెలకు వెయ్యి వంతున ఏడాదికి రూ.12 వేలకు భృతిని పెంచింది. బిఎల్‌ఒ రివిజన్ ఆఫ్ ఇన్సెంటివ్ ఎలక్టోరల్ రోల్‌కు ఇప్పటి వరకు రూ.వెయ్యి చెల్లిస్తుండగా, తాజాగా ఆ మొత్తాన్ని రూ.2 వేలకు పెంచారు. బిఎల్‌ఒ సూపర్ వైజర్లకు రూ.12 వేలు చెల్లిస్తుండగా, తాజాగా ఆ మొత్తాన్ని రూ.18 వేలకు పెంచారు. ఎఇఆర్‌ఒకు రూ.25 వేలు, ఇఒఆర్‌కు రూ.30 వేలు వంతున గౌరవ భృతిని నిర్ణయిస్తూ ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేసింది.

న్యాయ పోరాట ఫలితంగా విడుదలైన సిస్టర్ ప్రీతి మేరీ, వందన్ ఫ్రాన్సిస్‌కు, మరో వ్యక్తి సుఖ్‌మన్ మాండవికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న రాజ్యసభ సభ్యులు జాన్ బ్రిట్టాస్ (సిపిఎం), జోస్ కె మణి (కేరళ కాంగ్రెస్ - ఎం), పి సంతోష్ కుమార్ (సిపిఐ)

కేరళ నన్స్‌కు బెయిల్

బిలాస్‌పూర్ : కేరళ నన్స్‌కు బెయిల్ మంజూరైంది. మానవుల అక్రమ రవాణా, మతమార్పిడికి పాల్పడ్డారన్న ఆరోపణలపై ఇద్దరు కేరళ నన్స్ సిస్టర్ ప్రీతి మేరీ, వందన ఫ్రాన్సిస్, మరో వ్యక్తి సుఖ్‌మన్ మాండవితో కలిసి ఛత్తీస్‌గఢ్ పోలీసులు బిలాస్‌పూర్‌లో అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో వీరు ముగ్గురికి లోకల్ కోర్టు బెయిల్ మంజూరు చేసినట్టు వారి న్యాయ సలహాదారు శనివారం ధ్రువీకరించారు. దీంతో వారు ముగ్గురు దుర్గ్ జైలు నుంచి విడుదలయ్యారు. నన్స్‌పై భారత న్యాయ సంహిత (బిఎన్ఎస్) లోని సెక్షన్ 143, ఒరిస్సా మత స్వేచ్ఛ చట్టం 1967లోని సెక్షన్ 3 కింద పోలీసులు కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. జైలు నుంచి విడుదల అయిన నన్స్ ప్రీతీ మేరీ, వందన ఫ్రాన్సిస్‌కు కేరళలోని వామపక్ష ప్రజాతంత్ర కూటమి (ఎల్‌డిఎఫ్)కి చెందిన రాజ్యసభ సభ్యులు జాన్ బ్రిట్టాస్ (సిపిఎం), జోస్ కె మణి (కేరళ కాంగ్రెస్-ఎం), పి సంతోష్ కుమార్ (సిపిఐ) స్వాగతం పలికారు. ధీరోచితంగా వారు సాగిస్తున్న న్యాయ పోరాటానికి అండగా ఉంటామని తెలిపారు.



ప్రజ్వల్ రేవణ్ణ

ప్రజ్వల్ రేవణ్ణకు యావజ్జీవం

బెంగళూరు : పనిమనిషిపై అత్యాచారానికి పాల్పడిన హసన్ మాజీ ఎంపి, మాజీ ప్రధాని దేవగౌడ మనవడు ప్రజ్వల్ రేవణ్ణకు యావజ్జీవ శిక్ష పడింది. ఈ కేసులో శుక్రవారం ఆయనను దోషిగా నిర్ధారించిన ప్రజా ప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం శనివారం శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. ఆయనపై నమోదైన నాలుగు కేసుల్లో ఇప్పటివరకు ఒక కేసులోనే తీర్పు వెలువడింది. దీంతో పాటు రూ.10లక్షల జరిమానాకూడా విధించింది. అలాగే బాధితురాలికి రూ.7లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశాలు జారీ చేసింది. మహిళపై లైంగిక దాడి జరిపిన వీడియోలు బయటకు రాగానే జర్మనీ పారిపోయిన ప్రజ్వల్‌ను అక్కడ నుండి రప్పించిన వెంటనే అరెస్టు చేశారు. దాంతో గతేడాది మే 31నుండి ప్రజ్వల్ జైల్లో విచారణా ఖైదీగా వున్నారు.

భారత్‌పై ట్రంప్ సుంకాలు..

రూ.4 లక్షల కోట్ల ఎగుమతులకు దెబ్బ

ఇతర దేశాల కంటే దారుణమైన పరిస్థితి : పరిశ్రమ వర్గాలు

న్యూఢిల్లీ : భారత ప్రధాని నరేంద్ర మోడీ తన దోస్త్ అని సంబోధించే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన అధిక టారిఫ్‌లు దేశ ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. భారత్ నుండి అమెరికాకు 86 బిలియన్ డాలర్ల విలువైన ఎగుమతులు జరుగుతున్నాయి. ఇందులో సగానికి పైగా.. 48 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.4 లక్షల కోట్ల పైగా) ఎగుమతులపై ట్రంప్ టారిఫ్‌లు ప్రభావం చూపనున్నాయని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. భారత్‌పై విధించిన 25 శాతం సుంకాలు ఆగస్టు 7నుంచి అమల్లోకి రానున్నాయి. ఇది వస్త్రాలు (10.3 బిలియన్ డాలర్లు), రత్నాలు, ఆభరణాలు (12 బిలియన్ డాలర్లు), సముద్ర ఉత్పత్తులు (2.24 బిలియన్ డాలర్లు), తోలు, పాదరక్షలు (1.18 బిలియన్ డాలర్లు), రసాయనాలు (2.34 బిలియన్ డాలర్లు), ఎలక్ట్రికల్, మెకానికల్ మెషినరీ (9 బిలియన్ డాలర్లు) తదితర రంగాలను తీవ్రంగా ప్రభావితం చేయనుందని పరిశ్రమ, ప్రభుత్వ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

కొన్నిటికి మినహాయింపు

ఔషధాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, క్రూడ్ ఆయిల్, ఇంధనాలు, సహజ వాయువు, బొగ్గు, కీలక

ఖనిజాలు, సెమీకండక్టర్లు, కంప్యూటర్లు, స్మార్ట్‌ఫోన్‌లు వంటి ఉత్పత్తులపై సెక్షన్ 232 కింద యుఎస్ సుంకాలను మినహాయించింది. వీటి విలువ 38 బిలియన్ డాలర్లు ఉంటుందని అంచనా. 2024 - 25లో భారత్-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్యం 131.8 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇందులో ఎగుమతులు 86.5 బిలియన్ డాలర్లు, దిగుమతులు 45.3 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి.

ఉద్యోగ కోతలు తప్పవు.. : పరిశ్రమ వర్గాలు

వస్త్ర ఎగుమతులపై అధిక సుంకాల వల్ల పరిశ్రమ తీవ్రంగా దెబ్బతిననుందని అని అపెరల్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ (ఎఇపిసి) మిగతా 7లో

క్రిమినల్ జస్టిస్ వ్యవస్థలో డిజిటల్ మార్పులకు శ్రీకారం

- డిజిపి హరీష్‌కుమార్ గుప్తా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కేంద్ర ప్రభుత్వం, హోమ్ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆమోదించిన ఇంటరాపరబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్ 2.0ను డిజిపి హరీష్‌కుమార్ గుప్తా శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రిమినల్ జస్టిస్ వ్యవస్థలో ముఖ్యమైన పోలీస్, జైలు, ప్రాసిక్యూషన్, ఫోరెన్సిక్, కోర్టులలో ఆధునిక హార్డ్‌వేర్, మౌలిక సదుపాయాలను అమలు చేస్తున్నామని అన్నారు. కాగితం లేని సాంకేతికత ఆధారిత డేటా మార్పిడి ద్వారా న్యాయ వ్యవస్థను సమర్థవంతంగా, పారదర్శకంగా, వేగవంతంగా చేయడమే లక్ష్యమని చెప్పారు.

పియర్సన్, హెచ్‌సిఎల్ టెక్ భాగస్వామ్యం

బెంగళూరు : హెచ్‌సిఎల్‌టెక్, పియర్సన్ సంస్థలు సంయుక్తంగా ఎఐ ఆధారిత ఉత్పత్తులను అభివృద్ధి చేయడానికి భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు తెలిపాయి. "హెచ్‌సిఎల్‌టెక్‌తో కలిసి ఎఐ ఆధారిత సాధనాలతో వ్యక్తులకు నైపుణ్యాలు, విజయవంతమైన కెరీర్‌లను అందిస్తాము," అని పియర్సన్ షిఇఒ ఒమర్ అబ్బోష్ పేర్కొన్నారు. "జెన్‌ఎఐతో రూపాంతర అభ్యాస అనుభవాలను సృష్టిస్తాము," అని హెచ్‌సిఎల్‌టెక్ ఎండి సి విజయ కుమార్ తెలిపారు. నైపుణ్యాల అంతరాన్ని తగ్గించడానికి, వ్యక్తుల కెరీర్ అభివృద్ధికి ఎఐ ఆధారిత ఉత్పత్తులు, సేవలను అభివృద్ధి చేస్తామన్నారు.

అన్నదాతా..
2 లక్షల మందికి జమ కాలేదు

- ప్రభుత్వం వెల్లడి
- పిఎం కిసాన్, సుఖీభవ లబ్ధిదారుల మధ్య 5 లక్షల వ్యత్యాసం
- ఒక సాయమే పడ్డ వారు లక్షల్లో
- కౌలు రైతులకు అక్టోబర్‌లో

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

అన్నదాతా సుఖీభవ నిధులు రెండు లక్షల మంది రైతు ఖాతాలకు జమ కాలేదని ప్రభుత్వం వెల్లడించింది. మొత్తం 46.85 లక్షల మంది రైతులను అర్హులుగా గుర్తించగా, ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న ప్రాంతాల్లో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు లక్ష మందికి సొమ్ము జమ చేయలేదని, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ)లో చురుకుగాలేని, మ్యాపింగ్‌కాని మరో లక్ష మంది రైతులకు కూడా సొమ్ము పడలేదని పేర్కొంది. ఆ రెండు లక్షలూపోను 44.75 లక్షల ఖాతాల్లో తొలి కిస్తు జమ అయిందని వివరించింది. రెండు లక్షల ఖాతాలూ తీసేస్తే తతిమ్మా సొమ్ము పడాల్సిన రైతుల్లో 99.98 శాతం మందికి సొమ్ము జమ అయిందని తెలిపింది. కేవలం 1,067 ఖాతాలకు మాత్రమే నగదు బదిలీ జరగలేదని పేర్కొంది. ఎన్‌పిసిఐ సమస్యతో సొమ్ము జమ కానంతమాత్రాన తిరస్కరణకు గురైనట్లు కాదని తెలిపింది. కాగా కౌలు రైతులకు అక్టోబర్‌లో సొమ్ము విడుదల చేస్తారని వ్యవసాయశాఖ కమిషనర్ ఢిల్లీరావు ఒక ప్రకటనలో తెలిపారు. కౌలు రైతులకు సిసిఆర్‌సి ఉండాలన్నారు. లబ్ధిదారుల గుర్తింపులో వ్యవసాయశాఖ బాగా పని చేసిందని ఆర్‌టిజిఎస్ అభినందించిందని వెల్లడించారు. రైతులకు ఏటా రూ.20 వేల ఆర్థిక సాయం అందించే 'సూపర్ సిక్స్' పథకం అన్నదాతా.. శనివారం ప్రారంభమైంది. స్వంత భూమి కలిగిన రైతులకు పిఎంకిసాన్‌తో కలిపి పథకాన్ని సర్కార్ అమలు చేస్తోంది. తొలి విడతలో పిఎంకిసాన్ కింద కేంద్రం నుంచి రూ.2 వేలు, అన్నదాతా కింద రాష్ట్రం నుంచి 5 వేలు... మొత్తం 7 వేలు రైతుల ఖాతాలో శనివారమే జమ అవుతాయన్నారు. ప్రభుత్వమే రెండు లక్షల మందికి సొమ్ము కాలేదని పేర్కొంది. డబ్బులు పడ్డాయంటున్న వారికి సైతం శనివారం పడలేదని రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఒకరికి పిఎంకిసాన్ పడితే, మరొకరికి అన్నదాతా పడింది. ఇటువంటి కేసులు లక్షల్లో ఉన్నాయని క్షేత్ర స్థాయి నుంచి సమాచారం అందుతోంది. ఇదిలా ఉండగా పిఎంకిసాన్ లబ్ధిదారులు 41 లక్షల మందేనని సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం 46.85 లక్షలంటోంది. పిఎంకిసాన్ లబ్ధిదారులకు, అన్నదాతా లబ్ధిదారులకు మధ్య ఐదు లక్షల వ్యత్యాసం ప్రాథమికంగా కనిపిస్తోంది. ఆ ఐదు లక్షల మందికి రాష్ట్రం ఇచ్చే అన్నదాతా సొమ్ము ఒక్కటే పడుతుందని, కేంద్రం నుంచి పిఎంకిసాన్ పడదని సమాచారం. మరికొన్ని రోజులు గడిస్తే వాస్తవ గణాంకాలు అందుతాయని ఉన్నతాధికారులు చెబుతున్నారు.

ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల ఆగడాలు అరికట్టాలి..

- సిపిఎం బైటమంజులూరు శాఖ డిమాండ్

ప్రజాశక్తి- పంగులూరు (బాపట్ల జిల్లా)

బైటమంజులూరు గ్రామంలో ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీల ఆగడాలను అరికట్టాలని, గ్రామంలో విచ్చలవిడిగా మద్యాన్ని అమ్ముతున్న బెల్ట్ షాపులను తీసివేయాలని, ఇంకా రైతులు ఇళ్ల వద్దే ఉన్న నల్లబర్లీ పొగాకును త్వరగా కొని, రైతులకు గిట్టుబాటు అయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సరికొండ రామచంద్రరాజు అధ్యక్షతన శనివారం జరిగిన సిపిఎం బైటమంజులూరు గ్రామ శాఖ సమావేశం డిమాండ్ చేసింది. ప్రతి నెల మొదటి వారంలో శాఖా సమావేశాలు జరపాలని, వాటి పరిధిలోని ప్రజా సమస్యలపై కార్యాచరణ ప్రణాళికను నిర్ణయించాలనీ సిపిఎం రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో నిర్వహించిన శాఖా సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, పంగులూరు మండల కార్యదర్శి తలుపనేని రామారావు పాల్గొన్నారు. వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఊరు, వాడ కోసం సిపిఎం శాఖలు కదులుతున్నాయని, రాష్ట్రంలో ప్రతి సిపిఎం శాఖా ఈ వారంలో సమావేశమై స్థానిక సమస్యలపై చర్చించి వాటి పరిష్కారానికి కార్యాచరణకు ఉపక్రమిస్తుందని తెలిపారు. బైటమంజులూరు శాఖ పరిధిలోని సమస్యలపై చర్చించి పలు తీర్మానాలు చేశారు. వాటిపై ప్రజలను కదిలించేందుకు కార్యాచరణ రూపొందించారు. బాకీలు రాబట్టుకునేందుకు పేద ప్రజలను ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలు అనేక ఇబ్బందులు పెడుతున్నాయని, ప్రభుత్వం తక్షణమే వీరి ఆగడాలను అరికట్టాలని సమావేశం కోరింది. గ్రామంలో 350 కుటుంబాలు ఉంటే ఐదు బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని, పేదలు కష్టపడి సంపాదిస్తున్న కష్టం మొత్తం మద్యం బెల్ట్ షాపుల వాళ్లే దోచుకుంటున్నారని విమర్శించింది. మహిళలు మరోసారి బెల్ట్ షాపులకు వ్యతిరేకంగా ఉద్యమించేలా కార్యక్రమం తీసుకోవాలని శాఖ నిర్ణయించింది. బైటమంజులూరు జగనన్న కాలనీలో రోడ్లు వేయాలని, గ్రామంలో సైడ్ కాలువలు నిర్మించాలని తీర్మానించింది. గ్రామానికి చెందిన హిందూ స్మశానం లోతట్టులో ఉండటం వల్ల కుంట తీయాలంటే నీళ్లు వస్తున్నాయని, తక్షణమే ఈ స్మశానానికి మెరక తోలాలని, జాతీయ రహదారి నుండి గ్రామంలోకి వచ్చే ప్రధాన రోడ్లు కొంత భాగం సిమెంట్ రోడ్డు వేయలేదని, పూర్తిగా ఈ రోడ్డును నిర్మించాలని కోరింది. ఈ సమస్యలపై ప్రజలను సమీకరించి ఉద్యమాల ద్వారా వాటి పరిష్కారానికి కృషి చేయాలనీ శాఖ నిర్ణయించింది.

మీడియాతో మాట్లాడుతున్న వడ్డే శోభనాద్రీశ్వరరావు

13న 'క్విట్ కార్పొరేట్'

- రైతు సంఘాల సమన్వయ సమితి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దేశ రైతాంగానికి నష్టకరమైన ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర రైతు సంఘాల పిలుపు మేరకు ఈ నెల 13న 'క్విట్ కార్పొరేట్' కార్యక్రమం పేరుతో నిరసనలు చేపడుతున్నామని ఎపి రైతు సంఘాల సమన్వయ సమితి వెల్లడించింది. సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా ట్రంప్, మోడీ దిష్టిబొమ్మలను ఆ రోజు దగ్ధం చేయాలని కోరారు. రాష్ట్ర రైతు సంఘాల నాయకుల సమావేశం విజయవాడలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం జరిగింది. అనంతరం మాజీ మంత్రి, రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు విలేకరులతో మాట్లాడారు. వాణిజ్య ఒప్పందాలు, వ్యవసాయానికి, రైతులకు వినాశకరంగా ఉండకూడదన్నారు. కానీ అమెరికా అధ్యక్షులు ట్రంప్, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఒప్పందాల వల్ల దేశవ్యాప్తంగా రైతులకు తీవ్రంగా నష్టం వాటిల్లుతుందని, వ్యవసాయ రంగానికి తీవ్ర ప్రమాదం అని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ కంపెనీలకు లాభాలు తప్ప రైతులు, ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. పదేళ్లు దాటిన ట్రాక్టర్‌లను రద్దు చేసి వాటి స్థానంలో కొత్తవి కొనుగోలు చేయాలని రైతులను ఆదేశించే విధానాలు దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయాన్ని నాశనం చేసి భూములను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని చంద్రబాబు ఆధ్వర్యాన కూటమి ప్రభుత్వం ప్రజల సంపదను, ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్లకు దోచిపెడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానంగా రైతు, వ్యవసాయం, భూమి వంటి అంశాలను ఏమాత్రం పరిగణనలోకి తీసుకోవడం లేదన్నారు. ఎస్‌సి, ఎస్‌టిలకు కేటాయించిన భూములను ప్రభుత్వం లాగేసుకుంటున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎపి రైతు సంఘం సీనియర్ నాయకులు వై కేశవరావు మాట్లాడుతూ.. అన్ని పంటలకూ మద్దతు ధరలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతులు, కౌలు రైతులకు, వ్యవసాయ కార్మికులకు రుణాలు రద్దు చేయాలని కోరారు. ఎపి రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ మాట్లాడుతూ.. అటవీ జంతువుల నుండి పంటలకు, రైతులకు రక్షణ కల్పించాలని కోరారు. కార్పొరేట్ కంపెనీలకు భూపందేరం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సింహాద్రి ఝాన్సీ మాట్లాడుతూ.. ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంటును రద్దు చేసి కార్పొరేట్ కంపెనీలను బహిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 13న బైక్, ట్రాక్టర్‌లతో ర్యాలీలు, నిరసన ప్రదర్శనలు జరపాలని కోరారు. ఆగస్టు 15 నుంచి జనవరి 26 వరకు జిల్లా, రాష్ట్ర కేంద్రాల్లో పెద్దయెత్తున ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కొల్లా రాజమోహన్, కాంగ్రెస్ కిసాన్ సెల్ ఛైర్మన్ కె ప్రభాకరరావు, రైతు కూలీ సంఘం నాయకులు యు వీరబాబు, కిసాన్ సంఘటన్ నాయకులు మరీదు ప్రసాద్ బాబు, కిసాన్ సభ నాయకులు తోట ఆంజనేయులు, ప్రగతిశీల రైతు సంఘం నాయకులు ఎస్‌కె గౌస్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగవుతోన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ

- బయోడైవర్సిటీ బోర్డు ఛైర్మన్ విజయ్‌కుమార్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మెరుగవుతోందని ఎపి బయోడైవర్సిటీ బోర్డు ఛైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్ తెలిపారు. టిడిపి కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సిఎం చేపట్టిన సంకల్ప బలంతో విపత్కర పరిస్థితుల నుంచి బయటపడుతున్నామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన జిఎస్‌టి గణాంకాల ప్రకారం 2025 జులైలో రాష్ట్ర జిఎస్‌టి ఆదాయం రూ.3,803 కోట్లకు చేరిందన్నారు. జూన్ నెల కాగ్ నివేదిక ఆధారంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని మాజీ సిఎం వైఎస్ జగన్ చేసిన ఆరోపణలను తమ పార్టీ ఖండిస్తుందన్నారు. ఆర్థిక వ్యవస్థలో మరో కీలక సూచికగా నిలిచే స్టాంపులు, రిజిస్ట్రేషన్ ఆదాయాల్లో 46 శాతం వృద్ధి నమోదైందన్నారు.

సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా పోరాటం

- కేరళ రాజ్యసభ సభ్యులు రహీమ్

ప్రజాశక్తి-నెల్లూరు

మాదకద్రవ్యాలకు బానిసలై బంగారు జీవితాన్ని యవత నాశనం చేసుకోవద్దని డివైఎఫ్ఐ ఆల్ ఇండియా అధ్యక్షులు, కేరళ రాజ్యసభ సభ్యులు ఎఎ రహీమ్ అన్నారు. 'డ్రగ్స్ వద్దు..ఆరోగ్యం ముద్దు, మాదకద్రవ్యాలను అరికడుదాం..సమాజాన్ని కాపాడుదాం' అంటూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నెల్లూరులో ప్రదర్శన కొనసాగింది. నగరంలోని అయ్యప్పగుడి సెంటర్ నుంచి వేదాయపాళెం సెంటర్ వరకూ ప్రదర్శన చేపట్టారు. ముఖ్య అతిథిగా హాజరైన రహీమ్ మాట్లాడుతూ.. దక్షిణ భారత కమ్యూనిస్టు యోధుడైన పుచ్చలపల్లి సుందరయ్య జన్మించిన, పోరాటాలకు పురిటిగడ్డ అయినటువంటి ప్రాంతానికి వచ్చి మాట్లాడడం తనకు ఎంతో గర్వంగా ఉందన్నారు.

అయ్యప్పగుడి సెంటర్ నుంచి ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

అటువంటి నాయకుడి స్ఫూర్తితో సామాజిక రుగ్మతలకు, దురలవాట్లు, దూరాచాలకు వ్యతిరేకంగా డివైఎఫ్ఐ పోరాటం చేస్తోందని తెలిపారు. యువజన సంఘానికి జిల్లాలో ఒక ఘనమైన చరిత్ర ఉందన్నారు. సంఘ విద్రోహ శక్తుల చేతుల్లో డివైఎఫ్ఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సభ్యుడైన మన్సూర్‌భాయ్, నాయకులు గోను చలపతి, మేకల చెంచయ్య మరణించారని గుర్తు చేశారు. ఈ అమరవీరుల స్ఫూర్తితో దురలవాట్లకు, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా చేస్తున్న పోరాటాన్ని ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. నెల్లూరు రూరల్ డివైఎఫ్ఐ గైడ్ కట్టా సతీష్‌కుమార్, సెక్రటేరియేట్ సభ్యులు రాజా అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న, జిల్లా కార్యదర్శి ఎం.వి.రమణ, అవెన్యూ పాఠశాల అధ్యాపకులు కృష్ణచైతన్య, విద్యార్థులు, మహిళలు, ప్రజా సంఘాలు, మేధావులు పాల్గొన్నారు.

కనీస, హయ్యర్ పెన్షన్ అమలుకు చలో ఢిల్లీ

- పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇపిఎస్-95 పెన్షనర్లకు కనీస పింఛన్‌ను డిఎతో కలిపి రూ.9 వేలు చెల్లించాలని, హయ్యర్ వేతనం పొందిన ఉద్యోగులకు హయ్యర్ పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్‌లో జరిగే చలో ఢిల్లీ పోరాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కోరింది. విజయవాడలోని యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పెన్షన్ ఉద్యోగుల హక్కు అని సుప్రీంకోర్టు తీర్పు చెప్పిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం తమ బాధ్యత కాదని చెబుతున్నాయని తెలిపారు. దీనిని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్ సంఘాలు వ్యతిరేకించి పోరాడాలని పిలుపునిచ్చారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు అజయ్‌కుమార్ మాట్లాడుతూ.. పెన్షనర్లు తమ సమస్యలతోపాటు సామాజికంగా ప్రజలు ఎదుర్కొనే సమస్యలపై మద్దతు తెలపాలని కోరారు. డిసెంబర్ 23, 24 తేదీల్లో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జరిగే పోరాట కార్యక్రమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సత్యరాజ్ కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టారు. పెన్షనర్ల సమస్యలపై ఈ నెల 25న రాష్ట్రంలో అన్ని జిల్లాల కలెక్టరేట్ల వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టాలని, 31వ తేదీలోపు అన్ని జిల్లా కేంద్రాల్లో జిల్లా సదస్సులు, సెప్టెంబర్ 13న విజయవాడలో రాష్ట్ర సదస్సు నిర్వహించాలని తీర్మానించారు. అసోసియేషన్ నాయకులు ఎన్ఎ శాస్త్రి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అఖిల భారత ఇపిఎస్ పెన్షనర్ల సంఘం కార్యవర్గ సభ్యులు జె సుధాకరరావు, కె కుమార మంగళం, రాష్ట్ర కమిటీ సభ్యులు యుఎస్ఎన్ రెడ్డి, కె బాబూరావు, శేషయ్య, బి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గుజ్జలిలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు, గిరిజనులు

హైడ్రో పవర్ ప్రాజెక్టుపై భగ్గుమన్న గిరిజనులు

- గుజ్జలిలో సర్వే రాళ్లు పాతిన నవయుగ కంపెనీపై ఆగ్రహం

ప్రజాశక్తి - అనంతగిరి (అల్లూరి జిల్లా)

అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం గుజ్జలిలో హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణం తలపెట్టిన నవయుగ కంపెనీ తక్షణమే వెనక్కి వెళ్లిపోవాలని, లేనిపక్షంలో తరిమితరిమి కొడతామని గిరిజనులు, అఖిలపక్ష రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల నాయకులు హెచ్చరించారు. స్థానికంగా నవయుగ కంపెనీ ఏర్పాటు చేసిన సర్వే రాళ్లను నేతలంతా శనివారం పరిశీలించారు. అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన గిరిజనులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం అల్లూరి జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స, జడ్‌పిటిసి సభ్యులు దీసరి గంగరాజు, ఎంపిపి శెట్టి నీలవేణి మాట్లాడుతూ... గుమ్మకోట పంచాయతీ పరిధి గుజ్జలిలో గిరిజనుల జిరాయితీ భూముల్లో అక్రమంగా ఏర్పాటు చేసిన సర్వే రాళ్లను తక్షణం తొలగించాలని డిమాండ్ చేశారు. ఓ పక్క హైడ్రోపవర్ ప్రాజెక్టును గిరిజనులు వ్యతిరేకిస్తుంటే మరోపక్క అడ్డదారిలో ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకోవడం దారుణం అన్నారు. అటవీ హక్కుల కమిటీని కూడా సంప్రదించకపోవడం అన్యాయమన్నారు. ఆదివాసీల అభిప్రాయాలకు టిడిపి కూటమి ప్రభుత్వం విలువ ఇవ్వడం లేదని విమర్శించారు. రాత్రి వేళల్లో డ్రోన్ కెమెరాలతో సర్వేలు చేసి, నిర్మాణానికి సంబంధించిన కేంద్రాలను గుర్తించి, సర్వే రాళ్లను పాతి ఆదివాసీలను భయభ్రాంతులకు గురిచేయడం తగదన్నారు. గుజ్జలిలో ఏర్పాటు చేసిన దిమ్మలను, పరికరాలను ముట్టడానికి వీల్లేదని అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఆదివాసీల భూముల్లో రాళ్లు, దిమ్మలు పాతిన నవయుగ కంపెనీపై పోలీసులు, రెవెన్యూ అధికారులు కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి, టోకూరు సర్పంచ్ కిల్లో మొస్య, నాయకులు ఎస్.నాగులు, జ్యేష్ట వెంకటరమణ, రాకోటి శ్రీను, టిడిపి నాయకులు మహేష్, సూర్యనారాయణ, స్థానిక సర్పంచ్ పి.అప్పారావు, వైసిపి మండల అధ్యక్షులు కె.సూర్యనారాయణ పాల్గొన్నారు.

బోధనేతర పనులు అప్పగించొద్దు

- సమస్యలు పరిష్కరించకపోతే యాప్‌డౌన్
- రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల నిరసన

ప్రజాశక్తి - యంత్రాంగం

ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు సంబంధించిన పెండింగ్ ఆర్థిక బకాయిలను చెల్లించాలని, ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాల నుంచి విముక్తి కల్పించాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, ఉద్యోగోన్నతులు కల్పించాలని తదితర 18 డిమాండ్లతో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) ఆధ్వర్యంలో శనివారం రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్లు, ఆర్‌డిఒ కార్యాలయాల వద్ద ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. కరోనా సమయంలో చనిపోయిన ఉద్యోగ, ఉపాధ్యాయుల వారసులకు కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. టీచర్లతో పి-4 కార్యక్రమాన్ని నిర్బంధంగా అమలు చేయొద్దని కోరారు. పశ్చిమగోదావరి జిల్లా కేంద్రం భీమవరం కలెక్టరేట్ వద్ద నిర్వహించిన ధర్నాలో ఎమ్మెల్సీ గోపీమూర్తి, ఫ్యాప్టో రాష్ట్ర చైర్మన్ ఎల్.సాయిశ్రీనివాస్ పాల్గొన్నారు. గోపీమూర్తి మాట్లాడుతూ.. బోధనేతర పనులు అప్పగించి ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తున్నారని అన్నారు. 11వ పిఆర్‌సి ముగిసి, 12వ పిఆర్‌సి ముందుకొచ్చినా ఏ ఒక్కటీ అమలు చేయలేదని, తక్షణం 12వ పిఆర్‌సి కమిషన్ వేసి ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. త్వరలో జరిగే శాసనమండలి సమావేశాల్లో ఉపాధ్యాయ సమస్యలు ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ విద్యారంగం, ఉపాధ్యాయుల పట్ల టిడిపి కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోన్న తీరు సరికాదన్నారు. పరిస్థితి ఇలానే కొనసాగితే రాబోయే రోజుల్లో గురువుల గుణపాఠం ప్రభుత్వం ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. ఎల్.సాయిశ్రీనివాస్ మాట్లాడుతూ... అన్ని రకాల ఆర్థిక అంశాలు వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో రాష్ట్ర ఫ్యాప్టో ఆధ్వర్యంలో యాప్ డౌన్ కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. అనంతరం డిఆర్‌ఒ ఎం.వెంకటేశ్వర్లకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఏలూరులోని కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలోని నల్ల వంతెన వద్ద ధర్నా చేశారు. ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి, సిపిఎం, సిపిఐ నాయకులు కారెం వెంకటేశ్వరావు, కె.సత్తిబాబు పాల్గొని మద్దతు పలికారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులు ఆందోళన చేపట్టారు. కర్నూలులో యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్, రాష్ట్ర నాయకులు కె.ప్రకాష్‌రావు, నంద్యాల కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాలో ఫ్యాప్టో రాష్ట్ర నాయకులు హృదయరాజు, యుటిఎఫ్, ఎస్‌టియు నాయకులు పాల్గొన్నారు. 12వ పిఆర్‌సి కమిషన్ ప్రకటించాలని, ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించరాదని డిమాండ్ చేశారు. విశాఖ, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రాల్లో ధర్నాలు చేశారు. తిరుపతి ఆర్‌డిఒ, చిత్తూరు కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. కృష్ణా జిల్లా మచిలీపట్నం, విజయనగరం, పార్వతీపురం కలెక్టరేట్ల వద్ద ఆందోళన చేశారు. అనంతపురంలో కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపి ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేశారు. సత్యసాయి జిల్లాలో పుట్టపర్తి ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టి ఆర్‌డిఒకు వినతిపత్రమిచ్చారు. గుంటూరు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని గాంధీ పార్కు వద్ద ధర్నాచౌక్‌లో నిరసన తెలిపారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ ఆపాలి

- ఒ అండ్ ఎం కాంట్రాక్టులను ఉపసంహరించుకోవాలి
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

విశాఖ ఉక్కు ప్రయివేటీకరణకు దారితీసే ఒ అండ్ ఎం కాంట్రాక్టులను ఉపసంహరించుకోవాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన విశాఖలోని అల్లూరి విజ్ఞాన కేంద్రంలో శనివారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. ప్లాంట్ ప్రయివేటీకరణను ఆపాలని కోరింది. రాజకీయ విశ్లేషకులు, మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్ కుమార్ మాట్లాడుతూ టిడిపి, జనసేన, వైసిపిలు స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకమని చెబుతూనే కేంద్రంలోని బిజెపి పెట్టుబడిదారీ విధానాలకు మద్దతు పలుకుతున్నాయన్నారు. చంద్రబాబు తలుచుకుంటే ఉక్కు ప్రయివేటీకరణ ఇప్పటికిప్పుడు ఆగుతుందని, ఆయన ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కన్వీనర్‌కు రాసిన లేఖను గుర్తు చేశారు. చంద్రబాబు స్పందించి ఉక్కు పరిరక్షణ కోసం ఇతర పార్టీలన్నిటినీ కలుపుకొని కేంద్రంలోని మోడీ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. మోడీ ప్రభుత్వం రాష్ట్రంలోని టిడిపి, జనసేనపై ఆధారపడి ఉందని, దీనిని ఆయుధంగా చేసుకొని పోరాడితే ఉక్కు ప్రయివేటీకరణ ఆగుతుందన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ.. పార్లమెంట్ సాక్షిగా ఉక్కు సహాయ మంత్రి శ్రీనివాస్‌వర్మ మాట్లాడుతూ సెయిల్‌లో స్టీల్‌ప్లాంట్ విలీనం అంశం పరిగణనలో లేదనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్లాంట్ పరిరక్షణకు సెయిల్‌లో విలీనం లేదా సొంత గనులు కల్పించడమే పరిష్కారమన్నారు. ప్లాంట్‌కు ఇచ్చిన రూ.11,440 కోట్ల ప్యాకేజీ చాలా చిన్నదని, ఇది శాశ్వత పరిష్కారం కాదన్నారు. ఇటీవల ఐదువేల మంది ఉక్కు కాంట్రాక్టు కార్మికులను తొలగించడం దారుణమన్నారు. ప్రయివేట్ సంస్థలకు కోట్ల రూపాయలు రుణమాఫీ చేస్తున్న కేంద్రం స్టీల్‌ప్లాంట్‌కు మొండిచేయి చూపడం ఘోరమన్నారు. ప్రయివేటీకరణపై వెనక్కు తగ్గకుంటే రానున్న రోజుల్లో ప్రజా ఉద్యమానికి వెళ్తామని స్పష్టం చేశారు. సమావేశంలో పోరాటకమిటీ చైర్మన్లు మంత్రి రాజశేఖర్, డి.ఆదినారా యణ, లీడర్ పత్రిక సంపాదకులు రమణమూర్తి, నాయకులు జె.అయోధ్యరాం, యు.రామస్వామి, ఎం.రామభద్రరావు, పరంధామయ్య, శ్రీనివాస్, జయ, శ్రీనివాసరాజు, రాజు, జ్యోతీశ్వరరావు పాల్గొన్నారు.

అభివాదం చేస్తున్న ఉండవల్లి అరుణ్ కుమార్, సిహెచ్.నర్సింగరావు, డి.ఆదినారాయణ, ఎం రాజశేఖర్, రమణమూర్తి తదితరులు

స్మార్ట్ మీటర్లు బిగించొద్దు

- సిబ్బందిని అడ్డుకున్న వినియోగదారులు

ప్రజాశక్తి - యంత్రాంగం

గుంటూరు జిల్లా మంగళగిరి పట్టణంలో విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించేందుకు వచ్చిన సిబ్బందిని వినియోగదారులు, సిపిఎం నేతలు శనివారం అడ్డుకున్నారు. ఆంజనేయ కాలనీలో ఓ ఇంటికి వచ్చిన సిబ్బంది వినియోగదారునికి తెలియకుండా స్మార్ట్ మీటర్ ఏర్పాటుకు పూనుకున్నారు. అలికిడిని గమనించిన వినియోగదారులు బయటకు వచ్చి చూడగా అప్పటికే పాత మీటర్‌ను తొలగించి కొత్త మీటర్‌ను బిగిస్తుండగా అడ్డుకున్నారు. తమను సంప్రదించకుండా ఎందుకు బిగిస్తున్నారని నిలదీశారు. విషయం తెలుసుకున్న సిపిఎం నాయకులు పిల్లలమర్రి బాలకృష్ణ, టి.వేమసుందర్రావు, కె.వెంకటేశ్వరరావు, డి.రామారావు అక్కడికి చేరుకుని స్థానికులతో మాట్లాడారు. వినియోగదారులకు సమాచారం, అనుమతి లేకుండా ఎలా బిగిస్తున్నారని నిలదీశారు. అడ్డదారిలో స్మార్ట్ మీటర్లు పెట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలను మానుకోవాలని హెచ్చరించారు. దీంతో స్మార్ట్ మీటర్లను బిగించేందుకు వచ్చిన సిబ్బంది వెనుదిరిగారు.

గుంటూరు జిల్లా మంగళగిరిలో స్మార్ట్ మీటరు బిగించేందుకు వచ్చిన సిబ్బందితో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ ఆందోళన

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ విశాఖ నగరంలోని శ్రీహరిపురం, మల్కాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ల వద్ద నిరసన ప్రదర్శనలు చేశారు. గాజువాక, మధురవాడ, పెందుర్తి, చిట్టివలస, ఆరిలోవ హెల్త్ సిటీ, గోపాలపట్నం, కంచరపాలెం ప్రాంతాల్లోని విద్యుత్ శాఖ కార్యాలయాల వద్ద సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యాన ఆందోళనలు చేపట్టారు. చలువతోట ప్రాంతంలో నిరసన తెలిపారు. నంద్యాల జిల్లాలో ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ఆత్మకూరు పట్టణంలో నాలుగో రోజు ఐక్య వేదిక నాయకులు ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. స్మార్ట్ మీటర్లతో కలిగే నష్టాల గురించి వివరిస్తూ ప్రచారం చేశారు. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా విజయనగరం జిల్లా కేంద్రంలోని గాజులరేగ సచివాలయం వద్ద, శృంగవరపుకోటలో ధర్నాలు చేశారు. మన్యం జిల్లా పార్వతీపురం, సాలూరు, కొమరాడలో ప్రచారం నిర్వహించారు. విజయనగరంలో ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు అంటించారు.

అశోక్‌బాబుకు ఫోన్‌లో జగన్ పరామర్శ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వేమూరు, రేపల్లె నియోజకవర్గాల్లో సాగునీటి కాలువలు గుర్రపు డెక్కతో నిండిపోయి పంటపొలాలకు నీరు రావడం లేదంటూ నిరసన తెలుపుతున్న వేమూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబుపై పోలీసులు దాడి చేయడం అన్యాయమని వైసిపి అధినేత జగన్ తెలిపారు. అశోక్‌బాబును శనివారం ఆయన ఫోన్లో పరామర్శించారు. పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. రైతుల తరపున పోరాడుతున్న అశోక్‌బాబును తీవ్రంగా కొట్టడం అన్యాయమని పేర్కొన్నారు.

యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి

- డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న

ప్రజాశక్తి-నెల్లూరు

యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న డిమాండ్ చేశారు. 'నిరుద్యోగం-యువతపై ప్రభావం' అన్న అంశంపై నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో శనివారం సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రామన్న మాట్లాడుతూ.. నేటి సమాజంలో నిరుద్యోగంతో పాటు డ్రగ్స్ వినియోగం రోజురోజుకూ పెరిగిపోతుందన్నారు. చదువులు పూర్తి చేసి ఉద్యోగాలు రాక అలసిపోయిన యువతను డ్రగ్స్ మాఫియా లోబరుచుకుని, మాదక ద్రవ్యాలకు బానిసలను చేస్తోందని చెప్పారు.

ప్రభుత్వ రంగ సంస్థల్లోని ఖాళీలను భర్తీ చేయకుండా టిడిపి కూటమి ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు. అభివృద్ధి, పరిశ్రమల పేరుతో జిల్లాల్లో మూడు పంటలు పండే సారవంతమైన భూములను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. గతంలో రైతుల నుంచి సేకరించిన భూముల్లో ఎన్ని పరిశ్రమలు స్థాపించారు? ఎంత మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలో చెప్పాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కును కారుచౌకగా కార్పొరేట్ శక్తులకు అప్పగించే ఆలోచనను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని, ఆ పరిశ్రమను లాభాల బాట పట్టించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు పి.సూర్యనారాయణ, తిరుపతి, జగదీష్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్ల పేరుతో దోపిడీ

- ప్రతి వ్యక్తిపైనా రూ.20 వేల విద్యుత్ భారం
- ప్రజా ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు సిహెచ్.బాబూరావు

సెమినార్‌లో మాట్లాడుతున్న ప్రజా ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు బాబూరావు

ప్రజాశక్తి - భీమవరం (పశ్చిమగోదావరి జిల్లా)

స్మార్ట్ మీటర్ల పేరుతో టిడిపి కూటమి ప్రభుత్వం ప్రజలను స్మార్ట్‌గా దోపిడీ చేస్తోందని ప్రజా ఐక్య వేదిక రాష్ట్ర నాయకులు సిహెచ్.బాబూరావు అన్నారు. ప్రతి వ్యక్తిపై రూ.20 వేలు విద్యుత్ భారం పడిందని, స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజలు ఇంటింటా పోరాడాలని పిలుపునిచ్చారు. అదానితో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయడంతోపాటు స్మార్ట్ మీటర్ల బిగింపును ఆపకపోతే బషీర్‌బాగ్ విద్యుత్ ఉద్యమ అమరుల స్ఫూర్తితో మరో విద్యుత్ ఉద్యమానికి నాంది పలుకుతామని హెచ్చరించారు. 'స్మార్ట్ మీటర్లు-విద్యుత్ అదనపు భారాలు-ప్రత్యామ్నాయం' అనే అంశంపై పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో ఐక్యవేదిక ఆధ్వర్యంలో సదస్సు శనివారం జరిగింది. ఐక్యవేదిక జిల్లా నాయకులు జెఎన్‌వి.గోపాలన్ అధ్యక్షతన జరిగిన సదస్సులో బాబూరావు ప్రధాన వక్తగా హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వంలో అదాని ఒప్పందాలను వ్యతిరేకించి స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని చెప్పిన టిడిపి నేతలు, నేడు అవే ఒప్పందాలను అమలు చేస్తూ ప్రజలను వంచిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో రూ.30 వేల కోట్లు ప్రజలపై భారాలు వేస్తే, టిడిపి కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే రూ.30 వేల కోట్లు భారం వేసిందన్నారు. స్మార్ట్ మీటర్లు ఇష్టం లేకుండా బిగించడం లేదని, ప్రజలను ఒప్పించే బిగిస్తున్నామని విద్యుత్ శాఖ మంత్రి చెప్పడం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలో రెండు కోట్ల స్మార్ట్ మీటర్లు బిగిస్తే రూ.25 వేల కోట్లు ప్రజలపై భారం పడుతుందన్నారు. సగటున ప్రతి వ్యక్తిపైనా రూ.20 వేలు విద్యుత్ భారం పడుతుందని వివరించారు. చివరకు సూర్యరశ్మిని కూడా దోపిడీ చేసేందుకు 25 ఏళ్ల ఒప్పందం చేసుకున్నారని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్ల బిగింపు, ఐదేళ్ల వినియోగానికి వసూలు చేస్తున్న ఛార్జీలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సెమినార్‌లో వివిధ సంఘాలు, సంస్థలకు చెందిన నేతలు, ప్రతినిధులు పాల్గొని మాట్లాడారు.

జి.మాడుగులలో సాగుతున్న ఆదివాసీల ర్యాలీ

ఏజెన్సీ టీచర్ పోస్టులను ఆదివాసీలకే కేటాయించాలి

- ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి సాధన కమిటీ

ప్రజాశక్తి - జి.మాడుగుల (అల్లూరి జిల్లా)

ఏజెన్సీ ప్రాంతంలోని టీచర్ పోస్టులను ఆదివాసీలకే కేటాయించాలని ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి సాధన కమిటీ అల్లూరి జిల్లా కన్వీనర్ సాగిన ధర్మన్న పడాల్, కో కన్వీనర్ కూడా రాధాకృష్ణ డిమాండ్ చేశారు. ఆదివాసీలకు షెడ్యూల్డ్ ప్రాంతంలో వంద శాతం రిజర్వేషన్ కల్పించాలని, మెగా డిఎస్‌సి నుంచి ఏజెన్సీ టీచర్ పోస్టులను మినహాయించాలని, ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన 'ఆదివాసీ యువగళం' జీపు జాతా శనివారానికి రెండో రోజుకు చేరుకుంది. చింతపల్లి మండలం నుంచి జి.మాడుగులకు చేరుకున్న ఈ జాతాకు అపూర్వ స్వాగతం లభించింది. జి.మాడుగుల మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. జీపు స్టాండ్ వద్ద నిర్వహించిన సభకు జిఒ నెంబర్ 3 సాధన కమిటీ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణ రాజు అధ్యక్షత వహించారు. ఆ సభలో ధర్మన్న పడాల్, రాధాకృష్ణ మాట్లాడుతూ మెగా డిఎస్‌సిలో అల్లూరి సీతారామరాజు జిల్లాలో 400 పోస్టులకుగాను 24 పోస్టులు మాత్రమే గిరిజనులకు దక్కాయన్నారు. 376 పోస్టులను ఆదివాసీలు కోల్పోయారని తెలిపారు. షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న 19 శాఖల్లో 35 రకాల ఉద్యోగాలు స్థానికులకు చెందకుండా గిరిజనేతరులకు దక్కుతున్నాయన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగాలను ఆదివాసీలకే ఇస్తామన్న సిఎం చంద్రబాబు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, మెగా డిఎస్‌సి నుంచి ఏజెన్సీ టీచర్ పోస్టులను మినహాయించి ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆదివాసీ నిరుద్యోగుల సంఘం, ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి సాధన కమిటీ నాయకులు సాగిన సత్యనారాయణ, భాను, సిహెచ్.రావు, కె.మాధవరావు, డి.రాజు, సాయి కల్యాణం ప్రసాద్, వంతల రాజం నాయుడు, లకే రామకృష్ణ, మురళి, లక్ష్మణ్, విద్యార్థులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అబ్దుల్ నజీర్

యువతే భారతదేశ నిర్మాణానికి ఆధార స్తంభాలు

- విజ్ఞాన్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో గవర్నర్ అబ్దుల్ నజీర్

ప్రజాశక్తి-గుంటూరు

యువతే భారతదేశ నిర్మాణానికి ఆధార స్తంభాలని రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అన్నారు. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శనివారం నిర్వహించిన 13వ స్నాతకోత్సవంలో ఆయన మాట్లాడారు. దేశ నిర్మాణంలో విశ్వవిద్యాలయాలకు కీలకపాత్ర ఉందని, ఇవి కేవలం విద్యా కేంద్రాలేకాదని.. పరిశోధన, ఆవిష్కరణ, స్టార్టప్‌లు, సమగ్ర అభివృద్ధికి కేంద్రాలని అన్నారు. ఇంజనీరింగ్ వల్ల వ్యవసాయ రంగానికి డ్రోన్లు, సెన్సార్లు, డేటా ఆధారిత ఫార్మింగ్ సాధ్యమైందని తెలిపారు. ఆరోగ్య రంగంలో డయగ్నొస్టిక్స్, డ్రగ్ డెలివరీలో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. పాలసీ, విద్య, మానసిక శాస్త్రంలో డేటా ఆధారిత నిర్ణయాల ద్వారా స్థిరమైన పరిష్కారాలు సాధ్యమవుతున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమరావతిని కేవలం పరిపాలనా రాజధానిగా కాకుండా, ఒక టెక్ నాలెడ్జ్ సిటీగా తీర్చిదిద్దే దిశగా కషి చేస్తోందన్నారు.

స్మార్ట్ శ్రేణి మౌలిక వసతులు, సుస్థిరత, డిజిటల్ పాలన, ప్రజా కేంద్ర సేవలతో ఆవిష్కరణ కేంద్రంగా మారుతోందని పేర్కొన్నారు. అదే సమయంలో 'క్వాంటం వ్యాలీ' అనే ప్రాజెక్టు ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రపంచ క్వాంటం టెక్నాలజీ కేంద్రంగా మారాలన్న దిశగా సాగుతోందని తెలిపారు. అనంతరం హైదరాబాద్‌లోని ఐల్యాబ్స్ గ్రూప్ ఫౌండర్ చింతలపాటి శ్రీనివాసరాజు, హైదరాబాద్‌లోని జెన్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ అట్లూరి, మ్యూజిక్ గురు, ఇండియన్ ప్లేబాక్ సింగర్ కంపోజర్, లిటిల్ మ్యూజిసియన్స్ అకాడమీ ఫౌండర్ డాక్టర్ కొమండూరి రామాచారిలకు గౌరవ డాక్టరేట్‌లు అందజేశారు. 2122 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్స్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకష్ణదేవరాయలు, విసి ప్రొఫెసర్ పి.నాగభూషణ్ పాల్గొన్నారు.

పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న గడ్కరీ

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

తిరుచానూరు పద్మావతి అమ్మవారిని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ శనివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ... దేశం సుసంపన్నంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. తొలుత ఆలయం వద్దకు చేరుకున్న కేంద్ర మంత్రికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ఎం. రాంప్రసాద్ రెడ్డి, టిటిడి ఇఒ జె. శ్యామల రావు, జెఇఒ వి. వీరబ్రహ్మం స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని గడ్కరీ దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబర్ జి. భాను ప్రకాష్ రెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్, అర్చకులు బాబు స్వామి, ఎఇఒ దేవరాజులు ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. శుక్రవారం తిరుమలకు వచ్చిన కేంద్ర మంత్రి శనివారం తెల్లవారుజామున శ్రీవారిని దర్శించుకున్నారు.

శ్రీశైలానికి తగ్గిన వరద ప్రవాహం

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

కృష్ణా ఎగువ పరివాహక ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద నీటి ప్రవాహం తగ్గుముఖం పట్టింది. దీంతో ఎనిమిది గేట్లలో ఒక గేటును మూసివేసి ఏడు గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. శనివారం సాయంత్రం ఆరు గంటల సమయానికి ఎగువ జూరాల నుంచి 1,64,975 క్యూసెక్కులు, సుంకేసుల ద్వారా 23,046 క్యూసెక్కులతో కలిపి మొత్తం 1,88,021 క్యూసెక్కుల నీరు శ్రీశైలం జలాశయానికి వచ్చి చేరుతున్నాయి. అదే సమయానికి ఏడు గేట్లను పది అడుగుల మేర ఎత్తి నాగార్జునసాగర్‌కు 1,87,530 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి పోతిరెడ్డిపాడుకు 35 వేల క్యూసెక్కులు, హంద్రీనీవా సుజల స్రవంతికి 3,062, మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌కు 1,600 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. తెలంగాణ పరిధిలోని ఎడమ గట్టు భూగర్భ జలవిద్యుత్తు కేంద్రంలో గడిచిన 24 గంటలలో 39,047 క్యూసెక్కుల నీటితో 16.953 మిలియన్ యూనిట్ల విద్యుదుత్పత్తి, కుడిగట్టు జల విద్యుత్తు కేంద్రంలో 30,385 క్యూసెక్కుల నీటితో 15.305 మిలియన్ యూనిట్ల విద్యుదుత్పత్తిని చేస్తూ నాగార్జున సాగర్‌కు 66,102 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. అదే సమయానికి జలాశయ నీటిమట్టం 882.20 అడుగులకు చేరగా, నీటి నిలువ సామర్థ్యం 200.1971 టిఎంసిలుగా నమోదయింది.

ఆర్‌టిసిలో ఆన్ కాల్ డ్రైవర్లు!

- నియామకాలు లేకుండా దినసరి కార్మికులతో నెట్టుకొస్తున్న అధికారులు
- ప్రయాణికుల భద్రత గాలిలో దీపం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఆర్‌టిసిలో గత కొన్నేళ్లుగా నియామకాలు నిలిచిపోయాయి. ఆర్‌టిసిని పబ్లిక్ రంగ సంస్థ నుంచి ప్రభుత్వం పరిధిలోకి తీసుకున్న తరువాత అభివృద్ధి గురించి పాలకులు పట్టించుకోవడం మానేశారు. దాదాపు ఎనిమిదేళ్లుగా కొత్త బస్సులు లేవు. డ్రైవర్లు, కండక్టర్ల నియామకాల ఊసేలేదు. దీంతో ఆర్‌టిసి బస్సుల స్థానంలో అద్దె బస్సుల ఆధిపత్యం సంస్థలో పెరిగిపోతోంది. పరిమితికి మించి అద్దె బస్సులు తీసుకుంటున్నారు. ప్రస్తుతం ఉన్న సర్వీసుల్లో 30 శాతం అద్దె బస్సులు ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్‌టిసికి డ్రైవర్ల కొరత వెంటాడుతోంది. దీంతో రోజువారి వేతనంతో అప్పటికప్పుడు కాల్ డ్రైవర్లను నియమిస్తున్నారు. పనిచేస్తున్న డ్రైవర్లతో డబుల్ డ్యూటీలు చేయిస్తున్నారు. వారి ఆరోగ్యం దెబ్బతింటుందని తెలిసినా శాశ్వత డ్రైవర్లు డబుల్ డ్యూటీలు చేయకతప్పడం లేదు. అయినా డ్రైవర్ల కొరత అధికంగా ఉండడంతో ఆర్‌టిసిలో కాల్ డ్రైవర్ల నియామకం గత కొంతకాలంగా కొనసాగుతోంది. లారీలు, టిప్పర్లు, ట్రాక్టర్లు నడుపుకునే వారిని ఆహ్వానిస్తున్నారు. వారికి ఆర్‌టిసి బస్సులు అప్పగిస్తున్నారు. 50 నుంచి 70 మంది వరకు ప్రయాణించే ప్రయాణికుల భద్రతను ఫణంగా పెట్టి తాత్కాలిక ప్రాతిపదికన ఆన్ కాల్ డ్రైవర్లుగా పనిచేసేందుకు మీడియాకు ప్రకటనలు ఇస్తున్నారు. గత కొన్ని రోజులుగా గుంటూరు, పల్నాడు జిల్లాలోని వివిధ డిపోల నుంచి ఈ తరహా ప్రకటనలు ఎక్కువగా వస్తున్నాయి. వీటిపై పేపర్లకు, టివిలకు అధికారిక ప్రకటనలు ఇవ్వడం లేదు. కేవలం ప్రెస్‌నోట్ తరహా ప్రకటనలు మాత్రమే ఇస్తున్నారు. తాజాగా నర్సరావుపేట డిపో మేనేజరు ప్రకటనలో 'ఆర్‌టిసిలో ఆన్ కాల్ డ్రైవర్లుగా చేసేందుకు అప్లికేషన్లు తీసుకొంటున్నాం. డ్రైవర్‌గా చేరేందుకు 8వ తరగతి చదవి ఉండాలి. హెవీ వెహికల్ లైసెన్సు వచ్చి ఒకటిన్నర సంవత్సరం పూర్తయి ఉండాలి. ఎపిఎస్‌ఆర్‌టిసి నిబంధనల ప్రకారం డ్రైవింగ్ చేసిన వారికి ప్రతి రోజు రూ.800 జీతం. 12 గంటలు పని చేయాల్సి ఉంటుంది. అర్హతలు ఉన్నవారు ఫోన్ నెంబర్ చేసి వివరాలు తెలియజేయాలి'. అని ఉంది. వీరిని ఎప్పుడు అవసరమైతే అప్పుడు వినియోగించుకోవడం, ఆ తరువాత వారిని తొలగించడం పరిపాటిగా మారింది. తాత్కాలిక ప్రాతిపదికన దినసరి వేతనంతో గత కొన్ని నెలలుగా ఈ నియామకాలు కొనసాగుతున్నాయి. కండక్టర్లు లేకుండా డ్రైవర్లకు టిమ్‌లు ఇచ్చి బస్సులను నడపడం, అలాగే నాన్ స్టాప్ బస్సులను పెంచి రూ.7 వేల నుంచి రూ.8 వేల వేతనంతో యువతీ యువకులతో రోజు కనీసం పది సర్వీసులకు టిక్కెట్లు కొట్టించడం గత కొంత కాలంగా ఆర్‌టిసిలో కొనసాగుతోంది. గ్యారేజిల్లో కూడా తాత్కాలిక ప్రాతిపదికన ఉద్యోగులతోనే మరమ్మతులు చేయిస్తున్నారు. నియామకాలు లేకుండా తాత్కాలిక వేతనాలతో ప్రగతి రథ చక్రాన్ని నడుపుతున్నారు.

ధర్నాలో మాట్లాడుతున్న జిటిపి.ప్రకాష్

హయ్యర్ పెన్షన్ సమస్యలపై ధర్నా

ప్రజాశక్తి - గాజువాక (విశాఖపట్నం)

ఇపిఎస్ 95 హయ్యర్ పెన్షన్‌కి సంబంధించి డేటాఫ్ జాయినింగ్‌ను సరిచేయాలని కోరుతూ బెల్ ప్రోగ్రెసివ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో బెల్ అంబేద్కర్ విగ్రహం వద్ద కార్మికులు శనివారం ధర్నా నిర్వహించారు. ధర్నాలో బిహెచ్‌పివి ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి జిటిపి.ప్రకాష్ మాట్లాడుతూ.. యాజమాన్యాలు, ప్రభుత్వాలు హయ్యర్ పెన్షన్‌పై నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నాయన్నారు. ఉద్యోగులు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకుంటే పిఎఫ్ ట్రస్టు వారు వాటిని పలు కారణాలతో తిరస్కరిస్తున్నారని తెలిపారు. అక్కడి అధికారులు బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారన్నారు. స్థానిక బెల్ యాజమాన్యం లోపం వల్లనే ఉద్యోగులు పెన్షన్ విషయంలో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఐఎన్‌టియుసి నాయకులు సీతన్న నాయుడు మాట్లాడుతూ యాజమాన్యాలు, ప్రభుత్వాలు కార్మికులపై చిన్నచూపు చూడటం తగదన్నారు. స్టీల్‌ప్లాంట్ సిఐటియు నాయకులు ఎన్.రామారావు మాట్లాడుతూ ఉక్కు కర్మాగారంలో అందరినీ కలుపుకొని పోరాడి హయ్యర్ పెన్షన్ విషయంలో విజయం సాధించామని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం నడుచుకోకుండా హయ్యర్ పెన్షన్ విషయంలో ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. ధర్నాలో షిఫ్ట్ యార్డ్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు ఎస్.ప్రసాద్, దీనబంధు, ఎస్.జగన్నాథరావు, రిటైర్డ్ ఉద్యోగి, కార్మిక నాయకులు అల్లం వెంకటేశ్వరరావు, ఎస్.అప్పలరాజు, యుఎంకె.ఆచారి, ఎస్.సహబుద్దీన్, పలువురు విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

కార్పొరేట్లకు రుణమాఫీ పెద్ద స్కామ్

- కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

కార్పొరేట్లకు బ్యాంకులు చేస్తున్న రుణమాఫీ ఈ శతాబ్దంలోనే ఓ పెద్ద స్కామ్ అని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ ఆరోపించారు. శ్రీకాకుళంలోని ఓ హోటల్‌లో ఆయన శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం చేసిన రూ.14.5 లక్షల కోట్ల రుణమాఫీలో గుజరాత్ రాష్ట్రానికి చెందిన పారిశ్రామికవేత్తలకు ఎక్కువ లబ్ధిచేకూరిందన్నారు. ఏ రాష్ట్రానికి ఎంత రుణమాఫీ చేశారో ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారుల వద్ద నుంచి పది శాతం కమీషన్ తీసుకున్నారని, మొత్తం లక్ష కోట్ల రూపాయల మేర అవినీతి జరిగిందని ఆరోపించారు. బీహార్ ఓటర్ల జాబితా సమీక్ష సందర్భంగా పార్లమెంట్‌లోకి సిఐఎస్ఎఫ్ పోలీసులు ప్రవేశించడం దుర్మార్గమని, అమానుషమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేటీకరణ చేయొద్దని మోడీకి చంద్రబాబు ఎందుకు చెప్పలేకపోతున్నారని ప్రశ్నించారు. లిక్కర్ స్కామ్‌పై సిట్ విచారణ నివేదికను వారం రోజుల్లోగా బయట పెట్టాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు బృందం సింగపూర్ వెళ్లినా ఒక్క రూపాయీ పెట్టుబడి రాలేదన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి వెయ్యి ఎకరాలు సరిపోతాయని, 70 వేల ఎకరాలను తీసుకోవాల్సిన అవసరమేమొచ్చిందని ప్రశ్నించారు. అమరావతిపై ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రజలు సంతోషంగా లేరని చెప్పారు. టిడిపి కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న 35 వేల ప్రాథమిక పాఠశాలలను పది వేలకు కుదించాలని చూస్తోందని, దీనివల్ల పేద పిల్లలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

మరోసారి వడ్డీ రేట్ల తగ్గింపు..!

- ఆర్‌బిఐ పావు శాతం తగ్గించొచ్చు
- ఎస్‌బిఐ అంచనా

ముంబయి : అధిక వడ్డీ రేట్లను క్రమంగా ఉపశమనం లభించే సంకేతాలు కనబడుతున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ఆగస్టు 4 నుండి 6 వరకు నిర్వహించనున్న మానిటరీ పాలసీ కమిటీ (ఎంపిసి) సమావేశంలో రెపోరేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గొంచొచ్చని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) అంచనా వేసింది. మరో పావు శాతం తగ్గింపు ద్వారా దీపావళి ముందు రుణ వృద్ధికి మద్దతును ఇచ్చే అవకాశాలున్నాయని పేర్కొంది.

ఇంతక్రితం జూన్‌లో జరిగిన ఎంపిసి సమీక్షలో కీలక రెపోరేటును 50 బేసిస్ పాయింట్లు తగ్గించడం ద్వారా రెపోరేటును 5.50 శాతానికి చేర్చింది. ఫిబ్రవరిలోనూ 25 బేసిస్ పాయింట్లు, ఏప్రిల్‌లో 25 బేసిస్ పాయింట్లు చొప్పున వడ్డీ రేట్లను తగ్గించింది. మొత్తంగా రుణాలపై వడ్డీ ఒక్క శాతం మేర కోత విధించడంతో పాత, కొత్త గృహ, వాహన, వ్యక్తిగత తదితర రుణగ్రహీతలకు కొంత వడ్డీ భారం తగ్గింది. కాగా పలు ప్రయివేటు బ్యాంక్‌లు ఈ ప్రతిఫలాలను ఖాతాదారులకు బదిలీ చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయనే రిపోర్టులు వచ్చాయి.

"ఆర్థిక సంవత్సరం 2025-26లో పండుగ సీజన్ కూడా ముందస్తుగా ఉండటం వల్ల ఈ నిర్ణయం మరింత ప్రభావవంతంగా ఉండొచ్చు. ఇది వరకు దీపావళి ముందు రేటు తగ్గింపు జరిగినప్పుడు పండుగ సీజన్‌లో రుణ వృద్ధి భారీగా పెరిగింది. 2017 ఆగస్టులో 25 బేసిస్ పాయింట్ల తగ్గింపు తర్వాత దీపావళి నాటికి రూ.1,95,600 కోట్ల అదనపు రుణాల జారీ నమోదయ్యింది. ఇందులో 30 శాతం వ్యక్తిగత రుణాలు చోటు చేసుకున్నాయి." అని ఎస్‌బిఐ నివేదిక తెలిపింది. ద్రవ్యోల్బణం మరింత తగ్గే వరకు లేదా ఆర్థిక వృద్ధి స్పష్టంగా మందగించే వరకు రేటు తగ్గింపును వాయిదా వేయడం వ్యవస్థకు దీర్ఘకాలిక నష్టాన్ని కలిగిస్తుందని ఎస్‌బిఐ పేర్కొంది. వేచి ఉండడం వల్ల ప్రయోజనం తక్కువని.. చర్య తీసుకోకపోవడం వల్ల ఉత్పత్తి, పెట్టుబడి విశ్వాసానికి నష్టమని తెలిపింది.

షాప్సీలోకి కొత్తగా 1.15 కోట్ల వినియోగదారులు

బెంగళూరు : ఫ్లిప్‌కార్ట్‌కు చెందిన షాప్సీ ఈ ఏడాది కొత్తగా 1.15 కోట్ల మంది కొత్త వినియోగదారులను ఆకర్షించినట్లు తెలిపింది. వీరిలో చాలామంది మొదటిసారి ఇ-కామర్స్‌ను ఉపయోగిస్తున్నవారేనని పేర్కొంది. సంస్థ నాలుగవ వార్షికోత్సవం నాటికి 4.5 కోట్ల డౌన్‌లోడ్‌లకు చేరినట్లు పేర్కొంది. మరోవైపు నాలుగో శ్రేణీ నగరాలకు విస్తరించినట్లు వెల్లడించింది. "షాప్సీ విలువ ఆధారిత ఉత్పత్తులతో భారతదేశంలోని వివిధ ప్రాంతాల కొనుగోలుదారులకు సమగ్ర, స్థానిక అనుభవాన్ని అందిస్తుంది," అని ఆ సంస్థ ప్రతినిధి కపిల్ థిరానీ తెలిపారు.

బిఎస్‌ఎ నుంచి రెండు కొత్త బైకులు

న్యూఢిల్లీ : బ్రిటన్ బ్రాండ్ బిఎస్‌ఎ మోటార్ సైకిల్స్ కొత్తగా భారత మార్కెట్లోకి స్క్రాంబ్లర్ 650, బాంటమ్ 350 మోడళ్లను విడుదల చేసింది. వీటిని ఆధునిక ఇంజనీరింగ్‌తో మేళవించి అందుబాటులోకి తెచ్చినట్లు ఆ కంపెనీ తెలిపింది. స్క్రాంబ్లర్ 650 బలమైన 652 సిసి ఇంజినర్ సామర్థ్యంతో వస్తుందని తెలిపింది. ఇది రైడర్ల సాహస భావాన్ని ప్రతిబింబిస్తుందని క్లాసిక్ లెజెండ్స్ సహ వ్యవస్థాపకుడు అనుపమ్ తరేజా పేర్కొన్నారు. కాగా.. వీటి ధరలను ఆ కంపెనీ అధికారికంగా ప్రకటించనప్పటికీ స్క్రాంబ్లర్ 650 ధర రూ.6.99 లక్షలుగా, బాంటమ్ 350 ధర రూ.4 లక్షలుగా ఉండొచ్చని తెలుస్తోంది.

సరోగసీ పేరుతో డబ్బు వసూలు

- రాజమహేంద్రవరంలో సృష్టి సెంటర్‌పై కేసు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని యుఎస్ ఉమెన్ కేర్ అండ్ ఫెర్టిలిటీ కేంద్రంలో సరోగసీ పేరుతో అక్రమంగా డబ్బు వసూలు చేసి, రోగిని విశాఖపట్నంలోని యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ రీసెర్చ్ సెంటర్‌కు రిఫర్ చేసినట్టు వైద్యారోగ్యశాఖ, పోలీసులకు శనివారం ఫిర్యాదు అందింది. దీనిపై కలెక్టర్ సమగ్ర విచారణకు ప్రత్యేక కమిటీని నియమించారు. ఆ కేంద్రానికి నోటీసు జారీ చేసినట్టు డిఎంహెచ్ఒ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. దీంతో విచారణకు వెళ్లిన అధికారులకు కేంద్రానికి తాళం వేసి కనిపించింది. అనధికార వైద్య సేవలపై, కమర్షియల్ సరోగసీ ప్రక్రియలపై సమాచారం తెలిసినవారు వెంటనే వైద్యారోగ్య శాఖకు సమాచారం ఇవ్వాలని డిఎం అండ్ హెచ్ఒ కోరారు. పలువురు వైద్య నిపుణులతో విచారణ కమిటీని ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

తాళం వేసి ఉన్న ఫెర్టిలిటీ సెంటర్

ADVANCE PESTICIDES
D.No. 75-11, MMR Complex, Besides Lorry Stand, Bhavanipuram, Vijayawada-12 Mob: 8686324243

In Pursuance to the order No.2900(E) dated 24th October 2015, Issued by Department of Agriculture, Co-operation and Farmers Welfare, ministry of Agriculture, Govt of India, ADVANCE PESTICIDES here by notify that it intends to introduce our Manufacturer ADASCA INDIA PRIVATE LIMITED and sell commercially its new 100 percent water soluble mixtures of fertilizers as

LIST OF PRODUCTS

S.No	NAME OF THE FERTILIZERS	BRAND NAME
1	Ammonium Poly-phosphate (10-34-0) (Liquid)	Fertistar 2050
2	Calcium Nitrate	Advance Vita
3	Potassium Magnesium Sulphate	Fertistar KMS
4	Potassium Metaphosphate dimer (0-40-40)	Fertstar Nexon
5	NPK 28-28-00 With Micronutrients	Fertistar Nexa
6	NPK 14-48-00 With Micronutrients	Fertistar Nexa
7	NPK 10-60-10 With Micronutrients	Nexa Hydra
8	NPK 10-30-30 With Micronutrients	Nexa Hydra
9	NPK 00-42-47 With Micronutrients	Fertistar Nexa
10	NPK 00-48-47 With Micronutrients	Nexa Hydra
11	NPK 00-09-46 With Micronutrients	Fertistar Nexa
12	NPK 00-60-20 With Micronutrients	Nexa Hydra
13	NPK 05-00-55 With Micronutrients	Nexa Hydra
14	NPK 05-10-43 With Micronutrients	Nexa Hydra
15	NPK 08-00-48 + 2% CaO + 0.3% B	Nexa Hydra
16	NPK 00-9-16 With Micronutrients	Nexa Hydra
17	NPK 12-11-18 + 15% Sulphur + 2% MgO	Nexa Mila COMPLEX
18	NPK 05-55-15 With Micronutrients	Feristar Nexa
19	NPK 08-18-48 With Micronutrients	Nexa Hydra
20	NPK 09-08-28 with Micronutrients	Nexa Hydra
21	NPK 10-05-40 with Micronutrients	Nexa Hydra
22	NPK 06-12-36 with Micronutrients	Nexa Hydra
23	NPK 17-14-09 with Micronutrients	Nexa Hydra
24	NPK 05-40-30 with Micronutrients	Nexa Hydra
25	NPK 22-08-16 with Micronutrients	Nexa Hydra
26	NPK 23-00-23 With Micronutrients	Nexa Hydra
27	NPK 13-05-26 With Micronutrients	Nexa Hydra
28	NPK 13-65-00 With Micronutrients	Nexa Hydra
29	NPK 16-16-12 With Micronutrients	Nexa Hydra
30	NPK 08-00-25 With Micronutrients	Nexa Hydra
31	NPK 13-40-13 With Micronutrients	Nexa Hydra
32	NPK 05-00-46.5 With Micronutrients	Nexa Hydra
33	NPK 05-00-50 With Micronutrients	Nexa Hydra
34	NPK 06-00-28 With Micronutrients	Nexa Hydra
35	NPK 00-40-40 plus 6% Zn With Micronutrients	Nexa Hydra
36	NPK 00-60-40 With Micronutrients	Nexa Hydra
37	NPK 00-12-18 With Micronutrients	Nexa Hydra
38	NPK 30-10-10 With Micronutrients	Nexa Hydra
39	NPK 21-21-21 With Micronutrients	Nexa Hydra
40	NPK 27-27-00 With Micronutrients	Nexa Hydra
41	NPK 15-45-15 With Micronutrients	Nexa Hydra
42	NPK 20-50-00 With Micronutrients	Nexa Hydra
43	NPK 10-26-26 With Micronutrients	Nexa Hydra
44	NPK 12-61-00 With Micronutrients	Nexa Hydra
45	NPK 13-00-45 With Micronutrients	Nexa Hydra
46	NPK 05-45-05 plus 8% Zn With Micronutrients	Nexa Hydra
47	NPK 14-07-14 With Micronutrients	Nexa Hydra
48	NPK 00-36-24 With Micronutrients	Nexa Hydra
49	NPK 00-08-39 With Micronutrients	Nexa Hydra
50	NPK 05-40-28 With Micronutrients	Nexa Hydra
51	NPK 12-05-27 With Micronutrients	Nexa Hydra
52	NPK 07-14-35 With Micronutrients	Nexa Hydra
53	NPK 11-00-42 With Micronutrients	Nexa Hydra
54	NPK 10-20-30 With Micronutrients	Nexa Hydra
55	NPK 06-05-30 + 3 MgO + 10 Sulphur + 1 Zn + 0.7 B	Nexa Hydra
56	NPK 10.6-9.3-16.3 With Micronutrients	Fertistar Albert
57	NPK 13-11-20 plus 10% Sulphur plus 3 MgO	Nexa Hydra

In all the grades mentioned above (a) Moisture maximum 0.55 percent (By weight);(b) Total Chloride is less than 0.5 percent(by weight); (c) Matter insoluble in water is less than 0.5 percent(by weight);(d) Lead is less than 0.003 percent(by weight); (e) Cadmium is less than 0.0025 percent(by weight); (f) Arsenic is less than 0.01 percent(by weight)

Regd & Corporate Office: **ADASCA INDIA PRIVATE LIMITED**
6th Floor, Viraj Vertex, College Road, Yeolekar Mala, Nashik, Maharashtra-422005
Factory:- 501/3, Shinde-Naygaon Road, Shinde, Tal. & Dist. Nashik 422102, (MH) INDIA

సంపాదకీయం

నేతన్న!

భారతదేశ వస్త్ర సంప్రదాయం ప్రపంచానికే పేరెన్నికగన్నది. ఇది మన ప్రాచీన సాంస్కృతిక వారసత్వంలో అంతర్భాగం. నేతన్నల జీవితాల్లోని వ్యధలను కథలు, నవలలు, సినిమాలు వెలుగులోకి తెచ్చిన దృష్టాంతాలు చాలానే వున్నాయి. సమాజంలోని చేనేత వృత్తి జీవితాలను స్థితిగతులను, మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాలుగా బలపడుతున్న స్థితిని 'ముత్యాల పందిరి' నవలలో పోరంకి దక్షిణామూర్తి మన కళ్లకు కడతారు. అలాగే 'మల్లేశం' సినిమాలో చేనేత జీవితాలకు అద్దం పడుతుంది. 'సచ్చేదాక సగం గుంత... సచ్చినంక నిండు గుంత' వంటి సామెతలు చేనేత జీవిత అనుభవాల నుంచి వచ్చినవే. చిన్న చేపను పెద్ద చేప మింగినట్లుగా.. చేనేత మగ్గాలను మరమగ్గాలు మింగేశాయి. ఈ మర మగ్గాలను ఇప్పుడు ఆధునిక మగ్గాలు మింగేస్తున్నాయి. చేనేత కార్మికుల బతుకు దుర్భరంగా మారింది. 'కుమ్మరి వామిలో తుమ్మలు మొలిసెను/ కమ్మరి కొలిమిలో దుమ్ము పేరెను/ పెద్ద బాడిస మొద్దు బారినది/ సాలెల మగ్గం సడుగులిరిగినది/ చేతివృత్తుల చేతులిరిగిపాయే నా పల్లెల్లోన/ అయ్యొ గ్రామ స్వరాజ్యం గంగలోన పాయే ఈ దేశంలోన' అంటాడు కవి గోరటి వెంకన్న. అనేక చేతివృత్తులు కాలగర్భంలో కలిసిపోతుంటే చేనేత రంగం కాలానికి ఎదురునిలిచి పోరాడుతోంది. అగ్గిపెట్టెలో ఇమిడే చీరను నేసి, ప్రపంచానికి చేనేత కళావైభవాన్ని చాటిచెప్పిన దేశంలో నేతన్నల జీవితం.. కష్టాలు, కన్నీళ్ల కలబోతగా మారింది.

దేశంలో వ్యవసాయం తర్వాత రెండవ అతి పెద్ద ఉపాధి ప్రదాత చేనేత. భారత ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన సహకారాన్ని అందించే ఈ రంగంలో 70 శాతం పైగా చేనేత కార్మికులు, అనుబంధ కార్మికులు మహిళలే. కాబట్టి, మహిళా సాధికారతలో చేనేత రంగం కీలక పాత్ర పోషిస్తున్నది. ప్రభుత్వాలు చేనేత రంగాన్ని కాలం చెల్లిన రంగంగా భావిస్తూ...వాటి పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తుండటంతో ఈ రంగం నానాటికీ క్షీణదశకు చేరుకుంటోంది. ఈ క్రమంలోనే చేనేత కార్మికుల ఆత్మహత్యలు చోటుచేసుకున్నాయి. అధికశాతం చేనేత కార్మికులు తమ నివాసాల్లోనో, చేనేత సహకార సంఘాల్లోనో పనిచేస్తున్నారు. చేనేత రంగ విశిష్టతను తెలియజేస్తూ...ప్రతి యేడాది ఆగస్టు 7న 'జాతీయ చేనేత దినోత్సవం' జరుపుతున్నారు. 1905లో కలకత్తాలో ప్రారంభించిన స్వదేశీ ఉద్యమానికి గుర్తుగా ఈ రోజును ఎంచుకున్నారు. 'చేనేతకు మద్దతు ఇవ్వండి, మన సంప్రదాయాన్ని కాపాడండి' అనే థీమ్‌తో గతేడాది ఈ దినోత్సవాన్ని జరుపుకున్నారు. చేనేత రంగం విశిష్టతను తెలియజేస్తూ కార్మికుల గౌరవాన్ని ప్రతిబింబించేలా జాతీయస్థాయిలో ఏటా చేనేత కార్మికులకు 'సంత్‌కబీర్' అవార్డులను అందిస్తున్నారు. ఒకవైపు సింథటిక్ బట్టలు ఆధునిక వస్త్ర పరిశ్రమను ఆక్రమించుకుంటున్నాయి. ఈ పోటీ ప్రపంచంలో మన చేనేత వారసత్వాన్ని, కళా నైపుణ్యాన్ని ప్రభుత్వాలు ఎంతవరకు పరిరక్షిస్తున్నాయన్నది ప్రశ్నగా మిగిలింది.

వాస్తవానికి, చేనేత రంగం బలపడాలంటే... అరకొర ప్రోత్సాహకాల వల్లనో, జాతీయస్థాయిలో ఇచ్చే అవార్డుల వల్లనో అయ్యేపని కాదు. సగటు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి. ఈ రంగం నూలు కొనుగోలు నుంచి బట్ట అమ్మకం వరకు కొందరు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో బందీగా వుంది. ఈ గుత్తాధిపత్యమే నేతన్నల జీవితాలను బలి తీసుకుంటోంది. ఈ గుత్తాధిపత్యాన్ని బద్దలు కొట్టాలి. చేనేత కార్మికుల పొట్ట నింపేలా ప్రభుత్వ విధానాలు ఉండాలి. చేనేతకు ప్రత్యేక రక్షణ కల్పించాలి. కానీ, 'పుండు ఒక చోట అయితే... మందు మరోచోట రాస్తున్నారు' ఈ వైఖరి సరైంది కాదు. బనారసి పట్టు చీరల నుంచి పష్మినా శాలువాల వరకూ గొప్ప వైవిధ్యం వుంది మన చేనేత ఉత్పత్తుల్లో. ఈ వైవిధ్యాన్ని కాపాడుకోవాలి. చేనేత రంగాన్ని పరిరక్షించుకోవాలి. ప్రభుత్వాల దృష్టి మారాలి. ప్రభుత్వ కార్పొరేషన్ల ద్వారా బట్టల తయారీకి అవసరమైన నూలు రాయితీతో అందించడంతో పాటు మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలి. తద్వారా కార్మికుల సంక్షేమానికి బాటలు వేయాలి. అప్పుడే చేనేత దినోత్సవానికి సార్థకత.

మహనీయుల మాట

అందమైన బాహ్య రూపం ఎప్పుడైనా మోసం చెయ్యవచ్చు. కానీ విప్లవం పట్ల నిబద్ధతగల ఆత్మ సౌందర్యం ఏనాటికీ మోసం చెయ్యదు.

- మావో జెడాంగ్, చైనా కమ్యూనిస్టు యోధుడు.

ప్రస్తుతం

దబాయింపులు, దాడుల 'ఆపరేషన్'



తెలకపల్లి రవి

> ఈ చర్చలో బిజెపి మతతత్వ ధోరణి మరింత ప్రమాదకరమైంది. ఉగ్రవాదులు కుట్రదారులు కనుక పథకం ప్రకారం మత ప్రాతిపదికన హత్యకాండకు పాల్పడ్డారు కానీ కేంద్రం, రాజకీయ వ్యవస్థ ప్రజాస్వామికంగా వెళ్లడం వాటి బాధ్యత. కానీ ఆపరేషన్ సిందూర్ పేరు దగ్గర నుంచి ఇప్పుడు మహదేవ వరకూ మొత్తం ఒక మత చిహ్నాల చుట్టూ తిరుగుతున్నాయి. కాంగ్రెస్ నాయకత్వాన్ని ముఖ్యంగా గాంధీ కుటుంబాన్ని పరదేశీయులుగా, పరమతాన్ని బలపరిచేవారుగా చూపించటం. లౌకికవాద పక్షాలను అపహాస్యం చేయటం సంఘ పరివార్ పోకడలకు ప్రతిబింబమే. సోషల్ మీడియాలో విమర్శలను తట్టుకోలేని పరివార్యులు అవతలి వారిని పాకిస్తాన్, చైనా ఏజెంట్లుగా, హిందూ వ్యతిరేకులుగా చిత్రిస్తూ ఉంటారు. రాజకీయాలు ఎలా వున్నా దేశ హోం మంత్రి కూడా ఆ స్థితికే చేరడం క్షేమదాయకం కాదు. ఉగ్రవాదాన్ని ఒక మతానికే పరిమితం చేస్తూ అమిత్‌షా "హిందువులలో ఎవరూ ఉగ్రవాదులు కాబోరని, కారని నేను గర్వంగా చెప్పగలను" అంటూ చెలరేగిపోయారు. అదేదో ఆవేశంలో అన్నారనుకుంటే ఆ మాట్లాడిన వార్తల క్లిప్పింగును అధికార ఖాతాలో పెట్టుకున్నారు.

ప్రతిపక్షాల తీవ్ర పోరాటం తర్వాత అనివార్యంగా పార్లమెంట్‌లో ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు ఒప్పుకున్న కేంద్ర ప్రభుత్వం అడ్డగోలు ఆరోపణలతో అడుగడుగునా చర్చను దారి తప్పించేందుకు తంటాలు పడింది. ఆ రాజకీయ రసాభాసతో సామాన్య ప్రజలకు నిజంగా జరిగిందేమిటో ఒక పట్టాన బోధపడని పరిస్థితి. దేశం కోసం గొప్పగా పోరాడినా ఇదివరకు ఎన్నడూ లేనంత మోడీపై దాడి చేయడం ఏమిటి? మరో దేశంతో యుద్ధం లేదా ఘర్షణ అన్నప్పుడు, అందరూ అధికార పార్టీకి మద్దతివ్వాలి కానీ ప్రశ్నలు ఏమిటి? ఇలాంటి వాటి వల్ల దేశం ప్రపంచంలో పల్చనైపోదా? విచారకరమైన విషయం ఏమంటే మేధావులు, వ్యాఖ్యాతలు అనుకునే వాళ్ళు కూడా అటు ఇటు తిప్పి ఈ భాషనే మాట్లాడటం. వీటిపై చర్చించడానికి మోడీ ప్రభుత్వం బలవంతంగా, చాలా ఆలస్యంగా వొప్పుకుంది. నిజంగా ఘన విజయం సాధించి ఉంటే ప్రతిపక్షాలు అడగ్గానే సభను జరిపి గొప్పలు చెప్పుకునేదే కదా? అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తన జోక్యంతో, ఒత్తిడితో యుద్ధం ఆగిపోయిందన్న వార్త పాకిస్తాన్ ప్రపంచ మీడియాకే చెప్తూ ఉంటే కచ్చితంగా ఖండించిన దాఖలాలు లేవెందుకు? తర్వాత జరిగిన బ్రిక్స్, షాంఘై వేదికలలో కూడా ప్రధాని మోడీ దీనిపై ఎందుకు వ్యాఖ్యానించలేదు? మన గురించి ట్రంప్‌తో ఏ దశలోను చర్చించలేదని డొంక తిరుగుడుగా చెబుతూ వచ్చిన విదేశాంగ మంత్రి జయశంకర్ ముఖాముఖిగా వ్యాఖ్యానాలకు సమాధానమిచ్చేందుకు ఎందుకు వెనుకాడారు? పార్లమెంట్‌లో చర్చను ప్రారంభించిన రక్షణ మంత్రి రాజనాథ్ సింగ్ తనకు తానుగా ట్రంప్ ప్రకటనను ఖండించారా? ట్రంప్ చెప్పింది అబద్ధమని ఖండించే ధైర్యం చేయగలరా అని రాహుల్ గాంధీ సవాల్ చేసినా మోడీ దాన్ని స్వీకరించలేదే? ఏ చర్చ అయినా ముందు అసత్యాలను, అపోహలను తోసిపుచ్చడంతో మొదలవుతుంది కదా? వెనక్కు తిరిగి చూసుకుంటే అసలు ఈ చర్చకు ఒప్పుకోవడంలో కూడా వ్యూహం ఉందని సందేహం కలుగుతుంది. ఎన్నికల సంఘం బీహార్‌లో 65 లక్షల ఓటర్లను తొలగించటం లక్ష్యం అని అధికారికంగా ప్రకటించిన సమయంలోనే ఇది ప్రారంభమైంది. పట్టుబట్టి మరీ ఈ చర్చకు అనుమతి సాధించిన ప్రతిపక్షాలు ఇ.సి అధికార ప్రకటన తర్వాత దాని గురించి ముందు మాట్లాడదామని వెంటపడాల్సి వచ్చింది. పెద్ద గీత పక్కన చిన్న గీత లాగా బీహార్‌లో 65 లక్షల ఓట్ల గల్లంతుకు స్కెచ్ బహిర్గతమవుతున్న తరుణంలోనే ఈ చర్చను ముందుకు తెచ్చారన్నమాట.

కీలకాంశాల దాటవేత

ఎప్పటిలాగే మతపరమైన ఊకదంపుడుతో కేంద్ర మంత్రులు చెలరేగిపోయారు. విస్తారమైన చర్చలకు కారణమైన కీలక మలుపులను స్పృశించేందుకు కూడా వెనుకాడారు. రాఫెల్ జెట్ల కూల్చివేత, భద్రత వైఫల్యాలు, ట్రంప్ తో మంతనాలు, ఆయన ఆదేశాలు, కాల్పుల విరమణ కాగానే పాకిస్తాన్ సైనికాధిపతి జనరల్ మునీర్‌తో విందు భోజనం, పాకిస్తాన్ కు ఐ లవ్ యు చెప్పడం, మోడీని మాత్రమే మిత్రుడని ముక్తాయించడం ఊసే ఎత్తుకోలేదు. ఈ సమయంలోనే కాశ్మీర్‌లో పెహల్గాం దాడికి కారకులైన ముగ్గురు ఉగ్రవాదులను కాల్చివేసినట్లు వార్తలు రావడం కూడా బాల్కోట్, పూరి సర్జికల్ స్ట్రైక్స్ వంటి వాటిని గుర్తు చేస్తుంది. మేము ఉగ్రవాదులను హతమారిస్తే మీరు సంతోషిస్తారనుకున్నాను కానీ ప్రశ్నలు వేస్తున్నారని మోడీ, షాలు దెప్పి పొడిచారు. ఉగ్రవాదులు బయటి నుంచి వచ్చారనడానికి ఆధారాలేమిటని మాజీ కేంద్రమంత్రి చిదంబరం చేసిన వ్యాఖ్యపై విషపూరితంగా దాడి చేశారు. తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ కాశ్మీర్‌ను కాపాడిన సంగతి వదిలేసి పి.ఒ.కె ను అప్పగించారని నింద వేశారు. నెహ్రూ సింధు జలాలు వదిలిపెడితే తాము అడ్డుకున్నామని అవాస్తవాలు గుప్పించారు. ఒక ఉగ్రవాద దాడిపై దర్యాప్తు అంటే వారు దేశంలో దాక్కున్నారా కేవలం బయటి నుంచి వచ్చారా అన్నది తప్పక విచారించాల్సిందే. సోనియా గాంధీ అత్త ఇందిరా గాంధీ, భర్త రాజీవ్ గాంధీలు కూడా ఉగ్రవాదానికి, జాతి ద్వేషానికి బలైపోయారు. అలాంటి వ్యక్తి ఉగ్రవాదుల కోసం కన్నీరు కార్చారని అభాండం వేయటం అమానవీయం. దాడులు ఎందుకు విరమించారో సమగ్రంగా చెప్పాలని అడగడమే పాకిస్తాన్ కు అనుకూలత అంటే దారుణం కాదా? కాల్పుల విరమణలో బయటి దేశాల పాత్ర లేదని మీరు అంటున్నప్పుడు తాను ఆ పాత్ర నిర్వహించానని చెబుతున్న ట్రంప్ మాట అబద్ధమని ప్రకటించడానికి ఆటంకం ఏమిటి? ఈ దాగుడుమూతలు వెనుక దగాకోరు వ్యూహం ఏంటి?

ఈ చర్చనే తప్పా?

తెలిసో తెలియకో కొంతమంది పదే పదే చెబుతున్నట్లు దేశాల మధ్య యుద్ధాలు, ఘర్షణలు అత్యున్నత సభల్లో చర్చకు రావడం తప్పు కాదు. తప్పనిసరి. యుద్ధాల మధ్యలోనే అధినేతలను, ప్రభుత్వాలను మార్చివేసిన ఉదంతాలు కూడా ఉన్నాయి. దేశ భద్రత ఎప్పుడూ రహస్య చర్చ కాదు. విదేశాంగ విధానం రాజకీయ పార్టీల, ప్రజల విశాల ఏకాభిప్రాయంతో రూపొందాలి తప్ప పీఠంపై కూర్చున్న వారి చిత్తవృత్తిని బట్టి కాదు. విదేశాంగ విధానం ప్రజల చర్చలో లేకపోవడం ఒక పెద్ద లోపం. పాతికేళ్ల క్రితం వరకు అనుసరించిన అలీన విధానం వంటివి మొత్తం మీద సరిగానే వున్నా వాటిపై ప్రజారాశుల్లో చర్చ లేకపోవడం సరికాదని సిపిఎం ప్రతి మహాసభలో చెప్తుండేది. ప్రజల ప్రత్యక్ష పాత్ర లేకపోవడం వల్లనే పాలక పార్టీలు తమ ప్రయోజనాలకు అనుగుణంగా విదేశాంగ విధానంతో చెలగాటమాడటం సాధ్యమవుతుంది. సోవియట్ విచ్ఛిన్నం తర్వాత అక్షరాలా అదే జరుగుతున్నది. అమెరికా అధ్యక్షుడుతో, వారి అనుబంధ కూటములతో అంటకాగుతున్న మోడీ దాన్ని పరాకాష్టకు చేర్చారు. బడి పిల్లల్లా భారత, పాకిస్తాన్ నేతలను దారికి తెచ్చానని ట్రంప్ చెప్పుకుంటే కాదనడానికి కేంద్రం వెనుకాడుతున్నదంటే నిజం అదేనని అర్థం కాదా? ఇంతగా వారికి లోబడిపోయిన తర్వాత కూడా ట్రంప్ భారతదేశంపై 26 శాతం టారిఫ్‌లు ప్రకటించడం, రష్యా దగ్గర చమురు కొంటున్నందుకు తిట్టిపోయడం చూస్తే మోడీ సర్కార్ ఎంతగా లోబడిపోయిందో అర్థమవుతుంది. ఇక్కడ గమనించవలసినవి రెండు. మోడీ ఇష్టానుసారం విదేశాంగ విధానంలో విన్యాసాలు. దానిపై అవతల పెత్తనం చేసే వారు ఏం చెప్పినా వివరాలు దేశంతో పంచుకోకపోవడం. ఒక ప్రజాస్వామ్య దేశానికి ఇది ప్రమాదకర సంకేతమే.

మతాలవారీ రాజకీయమేంటి?

ఇక ఈ చర్చలో బిజెపి మతతత్వ ధోరణి మరింత ప్రమాదకరమైంది. ఉగ్రవాదులు కుట్రదారులు కనుక పథకం ప్రకారం మత ప్రాతిపదికన హత్యకాండకు పాల్పడ్డారు కానీ కేంద్రం, రాజకీయ వ్యవస్థ ప్రజాస్వామికంగా వెళ్లడం వాటి బాధ్యత. కానీ ఆపరేషన్ సిందూర్ పేరు దగ్గర నుంచి ఇప్పుడు మహదేవ వరకూ మొత్తం ఒక మత చిహ్నాల చుట్టూ తిరుగుతున్నాయి. కాంగ్రెస్ నాయకత్వాన్ని ముఖ్యంగా గాంధీ కుటుంబాన్ని పరదేశీయులుగా, పరమతాన్ని బలపరిచేవారుగా చూపించటం. లౌకికవాద పక్షాలను అపహస్యం చేయటం సంఘ పరివార్ పోకడలకు ప్రతిబింబమే. సోషల్ మీడియాలో విమర్శలను తట్టుకోలేని పరివార్యులు అవతలి వారిని పాకిస్తాన్, చైనా ఏజెంట్లుగా, హిందూ వ్యతిరేకులుగా చిత్రిస్తూ ఉంటారు. రాజకీయాలు ఎలా వున్నా దేశ హోం మంత్రి కూడా ఆ స్థితికే చేరడం క్షేమదాయకం కాదు. ఉగ్రవాదాన్ని ఒక మతానికే పరిమితం చేస్తూ అమిత్‌షా "హిందువులలో ఎవరూ ఉగ్రవాదులు కాబోరని, కారని నేను గర్వంగా చెప్పగలను" అంటూ చెలరేగిపోయారు. అదేదో ఆవేశంలో అన్నారనుకుంటే ఆ మాట్లాడిన వార్తల క్లిప్పింగును అధికార ఖాతాలో పెట్టుకున్నారు. కాని అంతర్జాతీయంగా ఇస్లామిక్ తీవ్రవాదం అన్నది ఉన్న మాట నిజం మొదట దాన్ని సృష్టించింది, పోషిస్తున్నది అమెరికా కూటమి అన్నది అందరికీ తెలిసిందే. దేశంలో వున్నది అదొక్కటేనా? సిక్కు ఉగ్రవాదం ఇందిరా గాంధీ హత్య వెనక ఉండటమే కాక చాలా పరిణామాలకు కారణమైంది (వారిపైనా హత్యాకాండ సాగింది). శ్రీలంక సమస్య ఎల్.టి.టి.ఇ టైగర్ల ఉగ్రవాదానికి దారితీసి రాజీవ్‌గాంధీ హత్యకు కారణమైంది. అహింస ప్రచార కేంద్రంగా వుండే బౌద్ధం కూడా శ్రీలంకలో సింహళ ఉగ్రవాదానికి కొంతవరకూ దోహదం చేసింది. అస్సాంలోనూ ఒక దశలో అనేక విధాలైన మత, జాతి టెర్రరిజం చూశాం. ఇంకా సమస్య పోలేదు కూడా ఈశాన్య భారతంలోనూ వివిధ రకాల బృందాలు ఉన్నాయి. వీటికి సామాజిక, రాజకీయ కారణాలూ వున్నాయి. పశ్చిమ యూరప్‌లో, అమెరికాలో కూడా భయానకమైన జాత్యహంకార మాఫియా ముఠాలున్నాయి. సరిగ్గా ఈ సమయంలో గాజాలో 60,000 మంది ప్రాణాలు తీసిన యూదు జాత్యహంకారం రాజ్య ప్రేరిత ఉగ్రవాదంగా కొనసాగుతున్నది. కనుక ఉగ్రవాదం ఏదో ఒక మతానికి పరిమితమైనట్లు చెప్పడం-అది కూడా దేశ భద్రతకు బాధ్యత వహించవలసిన హోం మంత్రి నోట ఆ మాటలు రావడం మరీ ఆందోళనకరం. రైళ్ల పేలుళ్ల కేసులో స్వామి అసిమానందను, మాలేగావ్ పేలుళ్లలో సాధ్వి ప్రజ్ఞా ఠాగూర్‌ను ఈ సమయంలోనే కోర్టులు నిర్దోషులుగా ప్రకటించటం యాదృచ్ఛికమైనా వాటిపై ఉన్నత న్యాయస్థానాల్లో విచారణ కొనసాగించవచ్చు. రాజ్యసభలో ఈ చర్చకు సమాధానం ఇచ్చే బాధ్యతను దాటవేసిన ప్రధాని మోడీ వారణాసి వెళ్లి దేవదేవుని ఆశీస్సులతో ఉగ్రవాదాన్ని ఎదుర్కొన్నానని ప్రకటించడం వెనక వున్నదీ మత రాజకీయాలే. భిన్న మతాలతో కూడిన ఈ దేశంలో ఈ విధంగా కేంద్ర ప్రభుత్వం ఒక మతానికి అందులోనూ 70 80 శాతం జనాభా ఉన్నవారికి ఉగ్రవాద రహితమైందిగా కితాబు నిస్తే శాంతిభద్రతల వ్యవస్థ, దేశ భద్రత ఎటు పోవాలి? రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం స్వీయ రాజకీయాల లంపటంలో మునిగి తేలుతున్న బిజెపి నాయకత్వానికి ఇవన్నీ పట్టవు.

ఏమైనా ఆపరేషన్ సిందూర్‌పై ప్రజాస్వామికంగా చర్చించి అందర్నీ కలుపుకొని పోయే విధంగా సమాధానం ఇచ్చే బదులు ఎదురు దాడితో రాజకీయ, మతపరమైన విభజనకు ప్రయత్నించటం ఎంతమాత్రం సరైంది కాదు. జాతీయ పత్రికల సంపాదకీయాలతోపాటు విదేశాంగ శాఖ కార్యదర్శిగా పని చేసిన నిరుపమా రావు లాంటి వాళ్లు కూడా ఇదే చెప్పడం గమనించదగింది. ఈ చర్చ సమయంలో కాంగ్రెస్ నాయకత్వం చైనాతో సంబంధాలపై చేసిన వ్యాఖ్యలన్నీ సరైన దిశలో ఉన్నాయని చెప్పలేము. చైనా, పాకిస్తాన్ లను ఒకే గాట కట్టే కమ్యూనిస్టు వ్యతిరేక జాడ్యం కూడా సమంజసం కాదని తదుపరి పరిణామాలు చెబుతున్నాయి. దేశ భద్రత కోణంలో మత సామరస్యం, లౌకికతత్వ విధానాలు కీలకమైతే విదేశాంగ విధానంలో సార్వభౌమత్వ పరిరక్షణ, ఆధిపత్యాలను నిరాకరించటం, ప్రపంచ శాంతి కోసం చేతులు కలపడం కీలకమవుతాయి.

★

> ఆపరేషన్ సిందూర్‌పై ప్రజాస్వామికంగా చర్చించి అందర్నీ కలుపుకొని పోయే విధంగా సమాధానం ఇచ్చే బదులు ఎదురు దాడితో రాజకీయ, మతపరమైన విభజనకు ప్రయత్నించటం ఎంతమాత్రం సరైంది కాదు. జాతీయ పత్రికల సంపాదకీయాలతోపాటు విదేశాంగ శాఖ కార్యదర్శిగా పని చేసిన నిరుపమా రావు లాంటి వాళ్లు కూడా ఇదే చెప్పడం గమనించదగింది. ఈ చర్చ సమయంలో కాంగ్రెస్ నాయకత్వం చైనాతో సంబంధాలపై చేసిన వ్యాఖ్యలన్నీ సరైన దిశలో ఉన్నాయని చెప్పలేము. కానీ చైనా, పాకిస్తాన్ లను ఒకే గాట కట్టే కమ్యూనిస్టు వ్యతిరేక జాడ్యం కూడా సమంజసం కాదని తదుపరి పరిణామాలు చెబుతున్నాయి. దేశ భద్రత కోణంలో మత సామరస్యం, లౌకికతత్వ విధానాలు కీలకమైతే విదేశాంగ విధానంలో సార్వభౌమత్వ పరిరక్షణ, ఆధిపత్యాలను నిరాకరించటం, ప్రపంచ శాంతి కోసం చేతులు కలపడం కీలకమవుతాయి.

విశ్లేషణ

చరిత్రను విద్వేష ప్రచార సాధనంగా మారుస్తున్న ఎన్.సి.ఇ.ఆర్.టి



రామ్ పునియాని

> మొఘల్ రాజుల సైన్యంలో రాజపుత్రులు, హిందూ రాజుల సైన్యంలో ముస్లిం సేనాధిపతులు ఉండేవారనే కీలకమైన వాస్తవాన్ని పాఠ్యాంశాల రూపకల్పనలో ఎన్.సి.ఇ.ఆర్.టి కావాలనే విస్మరించింది. అక్బర్ కొలువులో మాన్ సింగ్, ఔరంగజేబు సైన్యంలో జై సింగ్, జస్వంత్ సింగ్ లు సైన్యాధిపతిగా పనిచేశారు. రాణా ప్రతాప్ సైన్యంలో హకీమ్ ఖాన్ సుర్, శివాజీ మహారాజు కొలువులో దౌలత్ ఖాన్, ఇబ్రహీం గర్ది వంటి ముస్లిం సేనా నాయకులతో పాటు అనేక మంది సిద్ధీలు కూడా పని చేశారు. అయితే ఎన్.సి.ఇ.ఆర్.టి రూపొందించిన సాంఘిక శాస్త్ర పాఠాలలో ఈ చారిత్రక వాస్తవాలను దాచిపెట్టి ముస్లిం/మొఘల్ రాజుల గురించి మాత్రమే ప్రస్తావించడంలో రాజకీయ దురుద్దేశాలు ఉన్నాయి.

ఎన్.సి.ఇ.ఆర్.టి (నేషనల్ సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్, రీసెర్చ్ అండ్ ట్రైనింగ్) మన పాఠ్య పుస్తకాల్లోని పాఠ్యాంశాలపై తుది నిర్ణయం తీసుకునే అత్యున్నత సంస్థ. అయితే ఈ సంస్థ గత కొద్ది సంవత్సరాలుగా చరిత్రను వస్తుగతంగా, శాస్త్రీయమైన దృక్పథంతో యువ మనస్సులకు అందించాల్సింది పోయి మత దృక్కోణంతో నేర్పించే సాధనంగా మారిపోయింది. పాఠ్యాంశాలలో ఈ రకమైన మత కోణం జోడించడం మూలంగా యువతరం ఆలోచనలు కలుషితం అయిపోతాయి. ఇప్పటికే అనేక కారణాల రీత్యా ముస్లిం మతస్తులను పరాయివారిగా చిత్రీకరిస్తున్న నేపథ్యంలో ఎన్.సి.ఇ.ఆర్.టి చేపట్టిన ఈ చర్య మరింత మత విద్వేష పరిస్థితులు నెలకొనేందుకు దారితీస్తాయి.

బ్రిటిష్ పాలకులు రాజుల చరిత్రను మత కోణంలో పరిచయం చేశారు. అధికారం, సంపదల కోసం పరిపాలించే రాజులు ఎవరికి వారు తమకు నచ్చిన మతాన్ని ప్రచారం చేసి పెంపొందించారు. చరిత్రను సమ రీతిన పరిశీలిస్తే ఒకే మతానికి చెందిన రాజులు తమలో తాము యుద్ధాలకు పాల్పడిన సంఘటనలు, సందర్భాలు మనకు అనేకం ఎదురవుతాయి. అలాగే ప్రతి రాజ్యం లోనూ సైన్యం రెండు మతాల వారికి ప్రాతినిధ్యం వహించిన విషయమూ తేటతెల్లం అవుతుంది. ఆయా రాజులు పాల్పడిన అనేక దురాగతాలను వర్తమాన సమాజ విలువలతో చూస్తే క్షమార్హం కానివే. రాజ్య విస్తరణ కాంక్షతో ఇరుగు పొరుగు రాజ్యాల మీద యుద్ధాలకు తెగబడడం పరిపాటిగా ఉండేది. యుద్ధం అనేదే అత్యంత అమానవీయమైనది. యుద్ధంలో గానీ, యుద్ధానంతరం గానీ విజయం సాధించిన రాజులు పాల్పడిన అకృత్యాలూ అత్యంత అమానవీయమైనవే. ఈ అకృత్యాలూ, అమానవీయ చర్యలూ ఏదో ఒక మతానికే చెందిన రాజులు పాల్పడ్డారని చిత్రించబూనడం చరిత్రను వక్రీకరించడమే.

ఛత్రపతి శివాజీ మొదటగా యుద్ధం చేసింది చంద్రారావ్ మోరే మీద. బాబర్ ఇబ్రహీం లోడీ ని ఓడించి భారతదేశంలో మొఘలు సామ్రాజ్యాన్ని స్థాపించాడు. చోళ వంశస్థ రాజులు, చాళుక్య వంశస్థ రాజుల మధ్య అనేక యుద్ధాలు జరిగాయి. ఇవన్నీ ఒకే మతానికి చెందిన రాజులు కూడా పరస్పర యుద్ధాలకు పాల్పడ్డారనేందుకు తగిన ఉదాహరణలు. రాజులను ఆనాటి ఫ్యూడల్ కాలం నుండి విడదీసి చూడలేం. అయితే ఇవాళ కేవలం మొఘలుల కాలంలో మాత్రమే అనేక ఘోరాలు జరిగాయని విడిగా చిత్రించబూనడం వర్తమాన సమాజంలో ఒక మతస్తులను దుర్మార్గులని ముద్ర వెయ్యడానికి ఉద్దేశించినదే. ఇంకొక ముఖ్య విషయం ఏంటంటే ఆనాటి రాజుల పరిపాలనా యంత్రాంగంలో ఇరు మతస్తుల వారూ ఉండేవారు. ఇరు మతాల వారూ రాజుకు విధేయంగా ఉండేవారు. అయితే నాటి మొఘలులను, ముస్లిం పాలకులను నేటి ముస్లిం మతస్తులుగా, నాటి హిందూ రాజులను నేటి హిందువులుగా చలామణి చెయ్యాలని చూస్తున్నారు. ఇది అశాస్త్రీయమైన ధోరణి. నాటి ముస్లిం రాజులను రాక్షసులుగా చిత్రీకరించడం ద్వారా ఆధునిక ప్రజాస్వామిక భారతదేశం లోని ముస్లిం పౌరులను వారి అంతేవాసులుగా ప్రచారం చేసి వారిని మరింత వివక్షకు గురిచెయ్యాలని ప్రయత్నిస్తున్నారు.

మనం ఈ విషయాలన్నీ మననం చేసుకునే సమయానికి ఎన్.సి.ఇ.ఆర్.టి 8వ తరగతి సాంఘిక శాస్త్రం పాఠ్య పుస్తకం విడుదల చేసింది. ఇందులో 13 నుండి 17వ శతాబ్దానికి చెందిన భారతదేశ చరిత్రను తిరగరాశారు. "ఎక్స్‌ప్లోరింగ్ సొసైటీ – ఇండియా అండ్ బియాండ్" పేరిట గొలుసుకట్టు పాఠ్యాంశాలలో భాగంగా దీనిని విడుదల చేశారు. ఇందులో ఢిల్లీ సుల్తానుల నుండి మొఘలుల పరిపాలన వరకు పొందుపరిచారు.

ఈ తిరగ రాసిన పాఠ్యాంశాలలో ముస్లిం రాజులను అత్యంత క్రూరులుగా, రాక్షసులుగా చిత్రించారు. ఆలయాల మీద జరిగిన దాడులను హిందూ దేవీదేవతల విగ్రహ విధ్వంసంగా ప్రచారంలో పెట్టారు. కానీ ఆలయాల విధ్వంసం వెనుక ఉన్న కారణాలు భిన్నమైనవి. ఆలయాలలో విగ్రహాల విధ్వంసం, ఎత్తుకుపోవడం గురించి ప్రాచీన కవి కల్హనుడు రాసిన 'రాజతరంగిణి'లో దత్తోపాంత నాయకుడిగా నియమించబడిన రాజా హర్షదేవ్ ఇందుకు కారకుడు అని పేర్కొన్నాడు. ప్రాచీన భారత దేశంలో అత్యధిక ఆలయాలపై దాడులు జరిపి అక్కడి విగ్రహాలను తస్కరించి సొమ్ము చేసుకున్నవాడిగా రాజా హర్షదేవ్ పేరుమోశాడు.

ఎటువంటి శాస్త్రీయ ప్రాతిపదిక లేకుండా ఔరంగజేబు ధ్వంసం చేసిన ఆలయాల సంఖ్యను విపరీతంగా పెంచి చెబుతున్నారు. 'ఔరంగజేబు ప్రభువు ఫర్మానాల' పేరిట విశ్వంభరనాథ్ పాండే విరచించిన గ్రంథంలో ఈ ముస్లిం రాజు ఎన్ని హిందూ ఆలయాల నిర్మాణానికి గ్రాంట్లు ఇచ్చాడో వివరంగా పేర్కొన్నాడు. బాబరు రామాలయాన్ని ధ్వంసం చేశాడనేది మరో విద్వేష విభాజక అంశం. బాబ్రీ మసీదులో రామాలయం నిర్మించుకోవడానికి స్థలం కేటాయిస్తూ అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పు చట్టబద్ధంగా ఇచ్చినది కాదు, కేవలం హిందువుల విశ్వాసం ఆధారంగా ఇచ్చినది అని స్వయాన కోర్టే తీర్పులో చెప్పింది. బాబ్రీ మసీదు కింద రామాలయం ఉందనే వాదనను సుప్రీంకోర్టు కూడా నిగ్గు తేల్చలేదు. ఢిల్లీలోని నేషనల్ మ్యూజియంలో 'బాబర్ వీలునామా' పరిశీలిస్తే – 'ఇక్కడ నివసించేది మెజారిటీ హిందూ ప్రజానీకం కాబట్టి వాళ్ళ మనోభావాలు గౌరవించడానికి గానూ ఆలయాల విధ్వంసానికి గానీ, గోహత్యలకు గానీ పాల్పడవద్దని' హుమాయూన్‌ను ఆదేశించడం మనకు తెలియవస్తుంది. ఈ వీలునామా మన దేశ పురావస్తు మ్యూజియంలో భద్రంగా ఉంది కానీ ఎన్.సి.ఇ.ఆర్.టి వారికి కనిపించినట్లు లేదు.

చిత్తోర్‌గఢ్‌ను జయించాక అక్బర్ అక్కడి 30,000 వేల మంది జనాభాను ఊచకోత కొయ్యమని, ఆలయాలను ధ్వంసం చెయ్యమని ఫర్మానా జారీ చేశాడని ఎన్.సి.ఇ.ఆర్.టి 8వ తరగతి సాంఘిక శాస్త్రం పాఠంలో పొందుపరిచింది. కానీ చిత్తోర్‌గఢ్ ను ఓడించడంలో అక్బర్‌కు రాజపుత్ర రాజు భగవంత్ దాస్ కుడి భుజంగా నిలిచాడని మాత్రం చెప్పలేదు. ఇది ప్రత్యారోపణలు చెయ్యడం కాదు కానీ, చరిత్రలో అనేక మంది హిందూ రాజులు కూడా ఇలాంటి, ఇంతకన్నా దుర్మార్గమైన ఘోరాలకు పాల్పడ్డారు. చోళ, చాళుక్యుల మధ్య జరిగిన యుద్ధంలో గెలిచిన చోళ రాజులు చాళుక్యుల రాజధానిని అందులోని జైన దేవాలయాల సహా మొత్తంగా ధ్వంసం గావించారు. హిందూ రాజైన పుష్యమిత్ర శృంగుడు బౌద్ధ భిక్షువులను ఊచకోత కోసి కనపడిన ప్రతి బౌద్ధ ఆరామాన్ని, స్థూపాలను ధ్వంసం చేసి పారేశాడు. బాల సామంత రాసిన శివకళ్యాణ రాజాలో శివాజీ సైన్యం సూరత్ ప్రజానీకాన్ని సజీవ దహనం చేస్తూ అక్కడి ఆస్థులు ఎలా దోచుకున్నదీ వివరంగా పేర్కొన్నాడు.

మొఘల్ రాజుల సైన్యంలో రాజపుత్రులు, హిందూ రాజుల సైన్యంలో ముస్లిం సేనాధిపతులు ఉండేవారనే కీలకమైన వాస్తవాన్ని పాఠ్యాంశాల రూపకల్పనలో ఎన్.సి.ఇ.ఆర్.టి కావాలనే విస్మరించింది. అక్బర్ కొలువులో మాన్ సింగ్, ఔరంగజేబు సైన్యంలో జై సింగ్, జస్వంత్ సింగ్ లు సైన్యాధిపతిగా పనిచేశారు. రాణా ప్రతాప్ సైన్యంలో హకీమ్ ఖాన్ సుర్, శివాజీ మహారాజు కొలువులో దౌలత్ ఖాన్, ఇబ్రహీం గర్దీ వంటి ముస్లిం సేనా నాయకులతో పాటు అనేక మంది సిద్ధీలు కూడా పని చేశారు. అయితే ఎన్.సి.ఇ.ఆర్.టి రూపొందించిన సాంఘిక శాస్త్ర పాఠాలలో ఈ చారిత్రక వాస్తవాలను దాచిపెట్టి ముస్లిం/మొఘల్ రాజుల గురించి మాత్రమే ప్రస్తావించడంలో రాజకీయ దురుద్దేశాలు ఉన్నాయి.

బాబర్, అక్బర్, ఔరంగజేబు చక్రవర్తుల పాలనలో దుర్మార్గాలను తప్పితే పరమత సహనం కోసం వాళ్ళు చేపట్టిన చర్యల గురించిన ప్రస్తావనలు లేనే లేవు. హిందువులపై జిజియా పన్ను మొఘలుల పరిపాలనా కాలం అంతా ఉన్నట్లు పేర్కొన్నారు. కానీ అక్బర్ 1560లో అధికారం చేపట్టిన రెండు మూడేళ్లలో ఈ పన్ను రద్దు చేశాడు. అలాగే ముస్లింల మీద జకాత్‌ను విధించారనే వాస్తవాన్ని ఎక్కడా ప్రస్తావించలేదు. పాఠ్యాంశాలలో ప్రస్తావించినట్లు జిజియా పన్ను మతాంతీకరణకు ఉద్దేశించినది కాదు. ఈ పన్ను నుండి బ్రాహ్మణులకు, మహిళలకు మినహాయింపు ఉండింది. ముస్లిం మతం పుచ్చుకున్నా వాళ్ళు జకాత్ చెల్లించాల్సిన అవసరం ఉంది కాబట్టి జిజియా పన్ను మతాంతీకరణకు ఉద్దేశించినది కాదనేది స్పష్టం. భారత దేశ చరిత్రలో దీనిని చీకటి అధ్యాయంగా పేర్కొంటున్నారు. కానీ చరిత్రలో అత్యంత విషాద ఘట్టాలు ఉన్నట్లే, అత్యంత ఘనమైన ఘట్టాలూ ఉన్నాయి. ఈ కాలంలోనే అత్యంత మానవీయమైన భక్తి ఉద్యమం, సూఫీ సంప్రదాయాలు ఆవిర్భవించాయి. ఈ కాలంలోనే సిక్కు మతం అభివృద్ధి చెందింది. ఈ చారిత్రక కాలం లోనే రెండు మతాల సామాజిక, సాంస్కృతిక మేళవింపుతో గంగా జమునా తేహజీబ్ వంటి సమ్మిశ్ర సంస్కృతి విలసిల్లింది. ఈ రెండు మతాల ఆచారాల మేలు కలయికతో మన దేశపు సంప్రదాయాలు వర్ధిల్లుతున్నాయి.

(వ్యాసకర్త బయోమెడికల్ ఇంజినీరింగ్ విశ్రాంత ఆచార్యుడు)

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్: editpageps@gmail.com

అనధికార హోర్డింగ్స్‌పై తీసుకున్న చర్యలేంటి?

- రాష్ట్రానికి హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి

రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో హోర్డింగ్స్ ఏర్పాటుకు ఏమైనా విధానం ఉందో లేదో చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. అలాంటి విధానం ఉంటే గాలివానల వల్ల ఏమైనా ప్రమాదాలు జరిగితే తీసుకునే జాగ్రత్తలు ఉన్నాయా లేదో తెలియజేయాలంది. హోర్డింగ్స్ వల్ల వాహన, పాదచారుల దృష్టి పడి ప్రమాదాలు జరగకుండా తీసుకునే జాగ్రత్తలు ఏమున్నాయో వివరించాలంది. అధికార/అనధికార ప్రచార బోర్డులు, హోర్డింగ్స్, ఫ్లెక్సీల వివరాలు, తీసుకున్న చర్యల వివరాలు అందజేయాలంది. అనధికారికమైన వాటిని తొలగింపునకు తీసుకున్న చర్యలు తెలియజేయాలని ఆదేశించింది. సమగ్ర వివరాలు అందజేయాలని మున్సిపల్‌శాఖ ముఖ్యకార్యదర్శికి నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన డివిజన్ బెంచ్ ఆదేశించింది. అనధికారిక హోర్డింగ్స్‌పై డాక్టర్ ఆగారాల ఈశ్వర్ రెడ్డి 2018లో దాఖలు చేసిన పిల్‌పై విచారణను వాయిదా వేసింది. నగర, పట్టణ ప్రాంతాల్లో హోర్డింగ్స్ కోసం లేదని వాపోయింది. రోడ్ల పై ఇష్టం వచ్చినట్లుగా ఏర్పాటు చేయడం, వీధి స్తంభాలకు ఫ్లెక్సీలు పెట్టడం, ఆకర్షణీయమైన హోర్డింగ్స్ వల్ల ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేసింది. రాజకీయ పార్టీ నాయకులే కాకుండా ప్రైవేటు వ్యక్తులు కూడా అనుమతులు లేకుండా హోర్డింగ్స్ ఏర్పాటు చేస్తున్నారని అభిప్రాయపడింది. ఈ విషయంపై కోర్టుకు సహాయకారిగా (అమికస్ క్యూరీ) అడ్వకేట్ వివేక్ చంద్రశేఖర్‌ను నియమించింది.

అప్పటి గౌరవం లేదు

- అమరావతిలో 'మొదటి దశ' రైతుల్లో ఆవేదన
- మంత్రి నారాయణ దృష్టికి తీసుకుపోవాలని నిర్ణయం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజధాని ప్రాంత గ్రామాల్లో రైతులకు పూలింగు సమయంలో ఇచ్చిన గౌరవం లేదని, ఎవరూ పట్టించుకోవడం లేదనే ఆవేదన వారిలో వ్యక్తమవుతోంది. రైతుల సమావేశం తుళ్లూరులో శనివారం జరిగింది. ఈ సమావేశంలో అనేక అంశాలపై వారు చర్చించారు. భూములిచ్చి 11 సంవత్సరాలైనా అభివృద్ధికి నోచలేదని, 2028 నాటికి అభివృద్ధి చేసి ఇస్తామని ఇవ్వాలని కోరారు. వీటితోపాటు మరికొన్ని సమస్యలపై తొలుత మంత్రి నారాయణను కలవాలని, అక్కడ పరిష్కారం కాకపోతే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని కలవాలని ఈ సమావేశంలో రైతులు నిర్ణయించినట్లు తెలిసింది. ముఖ్యంగా రాజధాని పరిధిలో ఏ సమస్య పరిష్కరించాలన్నా సిఆర్‌డిఎ, కాంపిటెంట్ అథారిటీ, ఎమ్మార్వో కార్యాలయాల్లో డబ్బులు ఇవ్వనిదే పనికావడం లేదని, ఈ విషయాన్ని కూడా మంత్రి దృష్టికి తీసుకెళ్లాలనుకున్నారు. అలాగే గ్రామ కంఠాల భూములు, వీధిపోటు ప్లాట్ల మార్పు అంశాలపైనా చర్చించినట్లు తెలిసింది. జరీబు ప్రాంతంలో భూములు తీసుకున్నారని, కొంతకాలంపాటు జరీబు ప్యాకేజీ ఇచ్చి అనంతరం మెట్ట కౌలు తగ్గించారు. వాటిని కూడా పూర్తిగా జరీబు ప్యాకేజీగా ఇవ్వాలని మంత్రికి విన్నవించాలని నిర్ణయించారు. గతంలో తొలుత ఉన్న ఇళ్లకు సంబంధించి అంతే మొత్తం విస్తీర్ణంలో ప్లాట్లు ఇస్తామని సిఆర్‌డిఎఅధికారులు తెలిపారు. దీంతో ఇళ్లను అప్పగించారు. వాటిని అధికారులు కూల్చివేసినా అటువంటి వారికి ప్లాట్లు ఇవ్వలేదు. నిలిపేసిన కౌలును ఐదోతేదీకల్లా రైతుల ఖాతాల్లో జమచేసేలా చూడాలని మంత్రిని కోరాలని నిర్ణయించారు. 9.14 అగ్రిమెంటులో మూడు సంవత్సరాల కాలపరిమితిలో డెవలప్‌చేసిన ప్లాట్లు హ్యాండోవర్ చేస్తామన్నారని, ఇప్పటికీ ఇవ్వలేదని, వాటిని వెంటనే అభివృద్ధి చేసి ఇచ్చేలా చూడాలని కోరనున్నట్లు తెలిసింది. గ్రామ కంఠం భూములకు సంబంధించి 9.2 అభ్యంతరాలు తెలిపిన రైతులకు ఇప్పటికీ సమస్య పరిష్కారం కాలేదనే అంశంపైనా చర్చించినట్లు సమాచారం. వీటిల్లో అభివృద్ధి మినహా మిగిలిన సమస్యలన్నీ ఈ నెలాఖరులోపు పరిష్కరించేలా చూడాలని కోరనున్నారు.

4న జర్నలిస్టుల డిమాండ్స్ డే

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఈ నెల 4న జర్నలిస్టుల డిమాండ్స్ డేను విజయవంతం చేయాలని ఎపి వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ పిలుపునిచ్చింది. వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలకు పరిష్కారం కోరుతూ 4న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో డిమాండ్స్ డే కార్యక్రమం నిర్వహించాలని ఫెడరేషన్ పేర్కొంది. ఈ మేరకు ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్ వెంకట్రావు, జి ఆంజనేయులు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టులకు ఇంటి స్థలాల కేటాయింపు, పెన్షన్ చెల్లింపు, అక్రిడిటేషన్ల జారీకి వీలుగా కొత్త జిఓ తీసుకురావడం, మీడియాలోని ప్రస్తుత పరిస్థితిని అధ్యయనం చేసేందుకు వీలుగా మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఫెడరేషన్ అన్ని జిల్లా శాఖల ఆధ్వర్యాన అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టర్లకు ఆయా సమస్యలపై వినతిపత్రాలు అందించాలని కోరారు.

రష్యా నుంచి చమురు కొనుగోళ్లు కొనసాగిస్తాం

- ట్రంప్ తాజా ప్రకటనపై భారత్

న్యూ ఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ ఇకపై రష్యా నుంచి చమురు కొనుగోలు చేయదని సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. దేశంలోని చమురు శుద్ధి కర్మాగారాలు రష్యా నుంచి క్రూడ్ ఆయిల్‌ను కొనుగోలు చేస్తూనే ఉన్నాయని భారత ప్రభుత్వ వర్గాలు ఎఎన్ఐ ద్వారా స్పష్టం చేశాయి. శుక్రవారం ట్రంప్ మాట్లాడుతూ "భారత్ రష్యా నుంచి చమురు కొనడం లేదని విన్నాను. ఇది మంచి చర్య. ఏం జరుగుతుందో చూద్దాం " అని సోషల్ మీడియా ట్రూత్‌లో పోస్ట్ చేశారు. వైట్ హౌస్ 70 దేశాలపై కొత్త సుంకాలను శుక్రవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. భారత్‌పై 25% సుంకం విధించింది. అయితే భారత్ రష్యా నుంచి సైనిక సామాగ్రి కొనుగోలు చేస్తున్నందున ట్రంప్ గతంలో పేర్కొన్న అదనపు జరిమానా గురించి ప్రస్తావించ లేదు. విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో గత వారం భారత చమురు కంపెనీలు రష్యా చమురు కొనుగోళ్లను ఆపివేశాయా అని అడిగినప్పుడు " భారత్ ఇంధన అవసరాల సేకరణ విషయంలో, అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధర, ఆ సమయంలో ప్రపంచ పరిస్థితుల ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటాం " అని తెలిపారు.

రష్యా నుండి చమురు కొనుగోళ్ల వెనుక కారణాలు

రష్యా ప్రపంచంలో రెండవ అతిపెద్ద క్రూడ్ ఆయిల్ ఉత్పత్తిదారు. రోజుకు సుమారు 95 లక్షల బ్యారెల్ చమురును ఉత్పత్తి చేస్తుంది, ఇది ప్రపంచ డిమాండ్‌లో దాదాపు 10% ఉంటుంది. రష్యా రోజుకు 45 లక్షల బ్యారెళ్ల క్రూడ్ ఆయిల్‌ను, 23 లక్షల బ్యారెల్ శుద్ధి చేసిన ఉత్పత్తులను ఎగుమతి చేస్తుంది. 2022 మార్చిలో రష్యా చమురు ప్రపంచ మార్కెట్ నుంచి బయటకు వెళ్లిపోతుందన్న ఆందోళనలతో క్రూడ్ ధర బ్యారెల్‌కు 137 డాలర్లకు చేరింది. ఈ సవాళ్ల నేపథ్యంలో ప్రపంచంలో మూడవ అతిపెద్ద వినియోగదారుగా 85% క్రూడ్ ఆయిల్ దిగుమతులపై ఆధారపడే భారత్ తమ దేశ ప్రయోజనాలకు అనుగుణంగా, అంతర్జాతీయ నిబంధనలను పూర్తిగా పాటిస్తూ ఈ నిర్ణయం తీసుకుంది" అని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

అమరావతిలో కేన్సర్ ఆస్పత్రికి 13న శంకుస్థాపన

- హాజరుకానున్న సిఎం చంద్రబాబు
- స్థలాన్ని పరిశీలించిన బాలకృష్ణ

ప్రజాశక్తి - తుళ్లూరు (గుంటూరు జిల్లా)

ఆస్పత్రి నిర్మాణ స్థలాన్ని పరిశీలిస్తున్న నందమూరి బాలకృష్ణ

రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరులో బసవ తారకం కేన్సర్ ఆస్పత్రి నిర్మాణానికి ఆగస్టు 13న సిఎం చంద్రబాబునాయుడు భూమి పూజ చేస్తారని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తెలిపారు. ఆస్పత్రి నిర్మాణ స్థలాన్ని సిఆర్‌డిఎ అదనపు కమిషనర్ ఎం.ప్రవీణ్‌తో కలిసి ఆయన శనివారం పరిశీలించారు. అనంతరం భవన నిర్మాణ సంస్థలు, సిఆర్‌డిఎ ప్రతినిధులతో చర్చించారు. ఆస్పత్రి నిర్మాణం మొత్తం మూడు దశల్లో పూర్తి చేయనున్నట్టు సిఆర్‌డిఎ అదనపు కమిషనర్ ప్రవీణ్‌కు ఎమ్మెల్యే వివరించారు. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలపై కీలక సూచనలు చేశారు. రోగులకు అధునాతన వైద్యం అందించే దిశగా నిర్మాణాన్ని తీర్చి దిద్దుతామని తెలిపారు. 2014-19లో అప్పటి టిడిపి ప్రభుత్వ కేన్సర్ ఆస్పత్రి నిర్మాణానికి 15 ఎకరాలను కేటాయించింది. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో నిర్మాణ పనుల ఊసే లేకుండా పోయింది. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆస్పత్రి నిర్మాణానికి మరో ఆరు ఎకరాలు కేటాయించారు. దీంతో బాలకృష్ణ ఇటీవల ఆస్పత్రి స్థలాన్ని పరిశీలించారు. ఆ ప్రాంతంలో హెచ్‌టి విద్యుత్ లైన్‌లు అడ్డుగా ఉన్నాయని, వాటిని తొలగిస్తే ఆస్పత్రి నిర్మాణ పనులు ప్రారంభించేందుకు వీలుగా ఉంటుందన్న బాలకృష్ణ విజ్ఞప్తి మేరకు సిఆర్‌డిఎ అధికారులు ట్రాన్స్‌కోకు లేఖ రాశారు. దీంతో హెచ్‌టి విద్యుత్ లైన్‌లను తొలగించారు.

వచ్చే ఏడాది మార్చికల్లా రష్యాలో హై స్పీడ్ రైల్ నెట్‌వర్క్

- ప్రణాళికలు సిద్ధం చేయాలన్న పుతిన్

మాస్కో : రష్యాలో వచ్చే ఏడాది మార్చికల్లా హై స్పీడ్ రైల్ నెట్‌వర్క్‌ను నిర్మించేందుకు రోడ్‌మ్యాప్‌ను అభివృద్ధి పరచాల్సిందిగా ఆ దేశ అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రష్యా ప్రభుత్వం, రష్యా రైల్వేస్‌తో కలిసి ఈ నెట్‌వర్క్ రూపకల్పనకు ఒక అభివృద్ధి నమూనాను రూపొందిస్తుందని అధ్యక్ష భవనం క్రెమ్లిన్ తెలిపింది.

హై స్పీడ్ రైలు మార్గాలు వేసేందుకు గానూ ప్రతి ప్రాజెక్టును అమలు చేసేందుకు నిర్దిష్ట కాలపరిమితులు, ప్రామాణికాలు వుంటాయని పేర్కొంది. మాస్కో-సెయింట్ పీటర్స్‌బర్గ్ హై స్పీడ్ రైల్వే లైన్ కోసం తొలి దశ నిధులుగా జాతీయ సంపద నిధి నుండి కేటాయించిన 300 బిలియన్ల రూబుల్స్ (దాదాపు 370కోట్ల అమెరికన్ డాలర్లు)ను వినియోగించేందుకు గల ప్రణాళికల గురించి చెప్పాల్సిందిగా ప్రభుత్వాన్ని, ఎస్‌బర్ బ్యాంక్‌ను పుతిన్ ఆదేశించారు. దీనిపై నివేదిక అక్టోబరు ఒకటో తేదీ కల్లా రావాల్సివుంది. రష్యాలోనే తొలి హైస్పీడ్ రైల్‌రోడ్ మార్గం మాస్కో-సెయింట్ పీటర్స్‌బర్గ్ రూట్ కానుంది. ప్రత్యేకంగా విద్యుద్దీకరించిన డబుల్ ట్రాక్ లైన్ ఇది. దీనిపై గంటకు 200 నుండి 400 కిలోమీటర్ల వేగంతో రైళ్ళు ప్రయాణించగలవు.

ప్రజలను వణికిస్తున్న జ్వరాలు

- ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల కిటకిట
- క్షేత్రస్థాయిలో నామమాత్రపు చర్యలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

తూర్పుగోదావరి జిల్లా ప్రజలను జ్వరం వణికిస్తోంది. గ్రామాలు, పట్టణాల్లో జ్వరపీడితులు రోజు రోజుకీ పెరుగుతున్నారు. జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రితో పాటు పల్లెలు, పట్టణాలు తేడా లేకుండా ప్రైవేట్ ఆస్పత్రులన్నీ బాధితులతో కిటకిటలాడుతున్నాయి. రోజుల తరబడి జ్వరం తగ్గకపోవటంతో బాధితులు భయపడుతున్నారు. గడచిన 6 నెలల్లో అధికారుల గణాంకాల ప్రకారం జిల్లాలో 18 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. క్షేత్రస్థాయిలో ఈ సంఖ్యకు ఐదింతలు ఉంటాయనడంతో అతిశయోక్తి లేదు. గతేడాది ఉమ్మడి జిల్లాలో సుమారు 176 డెంగ్యూ, మలేరియా కేసులు 4 నమోదయ్యాయి. అక్టోబరులో 34, నవంబరులో 30 చొప్పున నమోదైనట్లు అధికారులు చెబుతున్నారు. ఈ గణాంకాలను సేకరించి నిర్దిష్టమైన సంఖ్యను తెలిపేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎపిడమిక్, మలేరియా నివారణ విభాగంలోని సూపర్‌వైజర్లు తరుచూ ప్రైవేటు ఆసుపత్రులను పరిశీలించాలి. అక్కడ నమోదవుతున్న డెంగ్యూ, మలేరియా, మెదడువాపు వంటి కేసుల వివరాలను సేకరించాలి. ఆ దిశగా చర్యలు లేకపోవటంతో నామమాత్రము గణాంకాలు చెబుతున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

పల్లెల్లో డేంజర్ బెల్స్

జిల్లాలోని పల్లెల్లో డేంజర్ బెల్స్ మోగుతున్నాయి. ఇప్పటికే పలు చోట్ల జ్వరం కారణంగా మృతి చెందిన ఘటనలు ఒకొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. వైద్యాధికారులు అంగీకరించకున్నా.. దీని బారిన పడి చనిపోతున్న వారి సంఖ్య కూడా తక్కువేమీ లేదు. వర్షాకాలనికి ముందే సీజనల్ వ్యాధులపై వైద్య ఆరోగ్య శాఖ అన్ని కేటగిరీల సిబ్బందికి శిక్షణ ఇచ్చింది. కానీ సమావేశాల్లో సూచించిన విషయాలేవీ క్షేత్రస్థాయిలో అమలు చేయలేదు. దీనివల్లే జ్వరాల తీవ్రత ఎక్కువైందన్న విమర్శలు ఉన్నాయి. మరోవైపు పారిశుధ్య లోపం.. దీనికి తోడు వర్షాలు కూడా కురుస్తుండడంతో వ్యాధులు ప్రబలుతున్నాయి. పంచాయతీలకు నిధుల సమస్యతో పారిశుధ్యం మెరుగుకు చర్యలు చేపట్టడం లేదు. సమస్యాత్మక ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య శాఖ ఉచితంగా దోమ తెరలను పంపిణీ చేయాలి. కానీ, ఆ ఊసే లేదు. దోమల వల్లే.. ఎడిస్ ఈజిప్టై లేదా టైగర్ దోమ జనాలను అతలాకుతలం చేస్తోంది. సాధారణంగా వర్షాలు పడగానే డెంగ్యూ దోమ బెడద మొదలవుతుంది. చిత్తడి వాతావరణం, అపరిశుభ్ర వాతావరణమే దీని ఉద్ధతికి కారణమవుతోంది.

ప్రైవేట్ ఆస్పత్రులలో ఫీజులం

ప్రైవేటు ఆసుపత్రుల్లో రక్తపరీక్షలు, బెడ్ ఛార్జీలు, మందులు అంతా కలిపి రూ.20 వేల నుంచి 30 వేలు ఖర్చవుతోంది. ల్యాబ్‌లు, ప్రైవేట్ ఆస్పత్రులలో ర్యాపిడ్ పరీక్షలకు రూ.600 నుంచి రూ.800 వరకు వసూలు చేస్తూ రోగులను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఆపై వివిధ రకాల పరీక్షలు, ఆస్పత్రులలో సౌకర్యాల పేరుతో రూ.వేలల్లో వసూలు చేస్తున్నారు. రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రితో పాటు, పిహెచ్‌సిలు, సిహెచ్‌సిలు, ప్రైవేటు ఆసుపత్రులు రోగులతో కిటకిటలాడుతున్నాయి. గతంలో ప్రభుత్వాస్పత్రిలో 600 ఒపి వస్తుంటే ప్రస్తుతం ఆ సంఖ్య 1400కి చేరుతోంది. వీరిలోనూ జ్వరంతో వచ్చే వారి సంఖ్య సగానికి కంటే అధికంగానే నమోదవుతున్నాయి. ఉదయం నుంచే ఒపి విభాగం కిక్కిరిసిపోతోంది. ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో మాత్రమే ఎలిసా పరీక్షలు చేస్తున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతం నుంచి ఇక్కడికి తరలి వస్తున్నారు. కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులలో ర్యాపిడ్ టెస్ట్‌లు నిర్వహించి పాజిటివ్ అని రోగులకు భయాందలోళనకు గురి చేస్తున్నారు. ఆ పరీక్షలు కచ్చితత్వం ఉండటం లేదన్న కారణంతో మూడేళ్ల క్రితం ఆ పరీక్ష చేయవద్దని రాష్ట్ర వైద్యశాఖ ఆదేశాలిచ్చాయి. ఆ ఆదేశాలు అమలుకు నోచుకోవడంలేదు.

ఆందోళనలో జ్వర పీడితులు

జిల్లాలో సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రజలకు జ్వరాలు రాకుండా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించాలి. అదీ అంతంత మాత్రంగానే జరిగింది. డెంగ్యూ జ్వరం తగ్గినప్పటికీ చాలా మందిలో ప్లేట్‌లెట్స్ పడిపోతున్నాయి. దీంతో జ్వరపీడితులు, వారి కుటుంబికులలో ఆందోళన వ్యక్తమవుతోంది. డెంగ్యూ జ్వరానికి సకాలంలో వైద్యం చేయించుకుంటే ప్రమాదం ఉండదు. ఇది సోకితే రోగి శరీరంలో ప్లేట్‌లెట్స్ కౌంట్ హెచ్చుతగ్గులు కావడం సహజం. పూర్తిగా కౌంట్ తగ్గిపోతే ప్లేట్ లెట్స్ ఎక్కించాల్సిన అవసరం వస్తుంది. ప్రైవేట్ ఆస్పత్రులు ప్లేట్‌లెట్స్ ఎక్కించాలని ఒత్తిడి తేవటంతో రోగుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

సెప్టెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్

ఏలూరు అర్బన్ : జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం ఈ ఏడాదిలో మూడో జాతీయ లోక్ అదాలత్ సెప్టెంబర్ 13వ తేదీ (రెండో శనివారం) ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల పరిధిలో నిర్వహిస్తున్నామని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ తెలిపారు. శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌తో రాజీయోగ్యమైన అన్ని క్రిమినల్ కేసులతో పాటు సివిల్, వాహన ప్రమాద బీమా, బ్యాంకు లావాదేవీలు, కుటుంబ వివాదాలు, టెలిఫోన్ బకా యిలు, చిట్ ఫండ్ కేసులు రాజీ చేయనున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ అన్ని పనివేళల్లో ఇరుపక్షాలకు మధ్యవర్తిత్వం నిర్వహించి కేసుల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. కక్షిదారులు తమ న్యాయవాది ద్వారా లేదా నేరుగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థను, అన్ని కోర్టుల పరిధిలోని మండల న్యాయ సేవాధికార కమిటీలను సంప్రదించి కేసుల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

గెస్ట్ లెక్చరర్ నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-గుమ్మలక్ష్మీపురం (పార్వతీపురం మన్యం జిల్లా)

పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురంలోనిప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పొలిటికల్ సైన్స్, కంప్యూటర్ సైన్స్ సబ్జెక్టులను గెస్ట్ లెక్చర్ పద్ధతిలో బోధించేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ టి.శ్రీవరం కోరారు. ఈనెల 5న సాయంత్రం 5గంటల్లోపు కళాశాలలో జిరాక్స్ కాపీలు సమర్పించాలన్నారు. 6న ఉదయం 10 గంటలకు జరగబోయే డెమో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY(APCRDA)
Lenin Center, Governerpet, Vijayawada – 520002 (A.P.)

E Procurement Short Tender Notice

NIT No. 70/MAU61-USI0HB(OTH)/354/2025-IFR1, Dt:02/08/2025

Name of Work: APCRDA -" Fabrication of tableaux for Independence Day Celebrations 2025, at Vijayawada.

The bid can be downloaded on AP e-procurement portal from **04.08.2025 to 07.08.2025 up to 14.00 Hrs.** Due date for submission of Bid is **07.08.2025 up to 15.00 Hrs,** Technical bid opening **07.08.2025 @16.00 Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in**

Sd/- Commissioner, APCRDA,Vijayawada.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అజిత్‌సింగ్‌నగర్ బ్రాంచి (02231)
డోర్ నెం.77-11-3ఏ, ప్రకాష్ నగర్, విజయవాడ, ఎన్.టి.ఆర్ జిల్లా.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

(Rule 8(1)) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **అజిత్‌సింగ్‌నగర్ బ్రాంచి (02231)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీతలు: **మెస్సర్స్ కోన ఫుడ్ ప్రొడక్ట్స్, ప్రొప్రయిటర్ శ్రీమతి కోన సంపద లక్ష్మి మరియు హామీదారు శ్రీ కోన ఇమ్మానుయేల్** వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **ది. 17.05.2025 నాటికి రూ. 1,25,70,856.26** (అక్షరాలా ఒక కోటి ఇరవై ఐదు లక్షల డెబ్బై వేల ఎనిమిది వందల యాభై ఆరు రూపాయల ఇరవై ఆరు పైసలు మాత్రమే) + వడ్డీ, ఇతర ఖర్చులు, నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేదీ. 17-05-2025న** డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారము **తేదీ. 30-07-2025న** దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **ది. 17.05.2025 నాటికి రూ. 1,25,70,856.26** (అక్షరాలా ఒక కోటి ఇరవై ఐదు లక్షల డెబ్బై వేల ఎనిమిది వందల యాభై ఆరు రూపాయల ఇరవై ఆరు పైసలు మాత్రమే) వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్(8) ప్రకారం కలిగియుందురని తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, సూరంపల్లి గ్రామం, ఎ.ఎల్.ఈ.ఏ.పి ఇండస్ట్రియల్ ఏరియా, ఆర్.ఎస్.నెం. 368, 369/1, 369/2, 371 & 372, ప్లాట్ నెం.36లో 600 చ.గ.ల వాణిజ్య స్థలం మరియు గ్రౌండ్, మొదటి అంతస్తు గల ఆర్.సి.సి భవనం శ్రీమతి కోన సంపద లక్ష్మి గారికి చెందినది. **ఆస్తికి హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 39, **దక్షిణం:** ప్లాట్ నెం. 37, **పడమర:** 12 మీటర్ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 35.

తేది: 30-07-2025
ప్రదేశము: విజయవాడ

అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కెనరా బ్యాంక్ Canara Bank

ప్రాంతీయ కార్యాలయం : విజయవాడ
డోర్ నెం. 54-15-18/6, యలమంచిలి కాంప్లెక్స్ (స్పెన్సర్స్) ఎదురుగా, విజయవాడ-520008. ఫోన్: 0866-2468600

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:

1. M/s లైట్ ట్రావెల్స్, ప్రొప్రయిటర్: శ్రీమతి జ్యోతి కొల్లూరి, భర్త: రమేష్‌బాబు కొల్లూరి, 6-1-605, రెవెన్యూ వార్డు 6, బాలాజీనగర్, వైయస్ఆర్ తాడిగడప, పెనమలూరు, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా-521137.
2. శ్రీమతి జ్యోతి కొల్లూరి, భర్త: రమేష్‌బాబు కొల్లూరి, 6-1-605, రెవెన్యూ వార్డు 6, బాలాజీనగర్, వైయస్ఆర్ తాడిగడప, పెనమలూరు, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా-521137. (ప్రొప్రయిటర్ & ఋణగ్రహీత).
3. శ్రీ కొల్లూరి రమేష్‌బాబు, తండ్రి: సోమేశ్వరరావు, డి.నెం. 53-4-73, క్రీస్తురాజ్‌పురం, సింహాచలం అపార్ట్‌మెంట్ ఎదురుగా, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా-520008 (హామీదారు & తనఖాదారు).
4. శ్రీ కొల్లూరి రమేష్‌బాబు, తండ్రి: సోమేశ్వరరావు, డి.నెం. 54-14/3-26, అర్జున్‌మనోర్, మొదటి అంతస్తు, ఫ్లాట్ నెం.201, శ్రీనివాసబ్యాంక్ కాలనీ, గుణదల, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా-520004 (హామీదారు& తనఖాదారు).
5. శ్రీమతి జ్యోతి కొల్లూరి, భర్త: రమేష్‌బాబు కొల్లూరి, డి.నెం. 54-14/3-26, అర్జున్‌మనోర్, మొదటి అంతస్తు, ఫ్లాట్ నెం. 201, శ్రీనివాసబ్యాంక్ కాలనీ, గుణదల, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా-520004 (ప్రొప్రయిటర్ & ఋణగ్రహీత).

డియర్ సర్ / మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

మా కెనరా బ్యాంక్, గవర్నర్‌పేట బ్రాంచ్ నుండి M/s లైట్ ట్రావెల్స్, ప్రొప్రయిటర్: శ్రీమతి జ్యోతి కొల్లూరి, భర్త: రమేష్ బాబు కొల్లూరి పొందిన లోన్/ఋణ సౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	పంపిణీ లోన్ మొత్తం	ఈ తేది నాటికి వడ్డీతో కలిపి బకాయి మొత్తం	వడ్డీ రేటు
MSME-TL అకౌంట్ నెం. 170011713038	రూ. 1,29,00,000/- తేది. 08.12.2023	రూ. 1,24,56,229/-	రూ. 1,04,07,535.64/-	10.50 %

మాకు తనఖా పెట్టిన వ్యక్తి/వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు/ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది 25.07.2025న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ)గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా **రూ. 1,04,07,535.64 (అక్షరాల ఒక కోటి నాలుగు లక్షల ఏడు వేల ఐదు వందల ముప్పై ఐదు రూపాయలు మరియు అరవై నాలుగు పైసలు మాత్రమే)** + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది. SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి

1వ ఐటమ్: ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, గుణదల సబ్ రిజిస్ట్రార్ అధికారి పరిధి, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, విజయవాడ టౌన్, గుణదల, శ్రీనివాసబ్యాంక్ కాలనీ, డోర్ నెం. 54-14/3-26, లేఅవుట్ నెం. 87/1982, ఆర్.యస్.నెం. 383/3 లో 386.75 చ॥గ॥ల స్థలం మరియు **మొత్తం స్థలం హద్దులు: తూర్పు:** 30'-0" వెడల్పు మున్సిపల్ రోడ్డు 51.0 అ॥లు, **దక్షిణం:** పిన్నిబోయిన వెంకాయమ్మ ఇతరులకు అమ్మబడింది 68.6 అ॥లు, **పడమర:** జి. లక్ష్మీ బిల్డింగ్ యొక్క ఆస్తి 51.0 అ॥లు, **ఉత్తరం:** బి. మాధవరెడ్డి & ఇతరుల యొక్క ఆస్తి 68.0 అ॥లు.

పై నాలుగు హద్దుల మధ్య 386.75 చ॥గ॥ లేదా 323.36 చ॥మీ॥ల స్థిరాస్తి రెసిడెన్షియల్ స్థలం, దీనిలో అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు ఉమ్మడి వాటా 126.7 చ॥గ॥ లేదా 105.93 చ॥మీ॥ స్థిరాస్తి రెసిడెన్షియల్ స్థలం. మరియు

2వ ఐటమ్: (కన్‌స్ట్రక్షన్ వివరాలు): పై 1వ ఐటెమ్ స్థలం నందు నిర్మించబడిన "అర్జున్ మనోర్" పేరున గల అపార్ట్‌మెంట్ లో మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం. 201. **హద్దులు: తూర్పు:** వరండా, **దక్షిణం:** శూన్యాకాశం, **పడమర:** శూన్యాకాశం, **ఉత్తరం:** శూన్యాకాశం.

పై నాలుగు హద్దుల మధ్య ఫ్లాట్ ప్లింత్ ఏరియా 1895 చ॥అ॥ల, 400 చ॥అ॥ ఉమ్మడి ఏరియా, 200 చ॥అ॥ల పార్కింగ్ ఏరియా. **టైటిల్ హోల్డర్: శ్రీ కొల్లూరి రమేష్‌బాబు, తండ్రి: సోమేశ్వర రావు.**

తేది: 28.07.2025, ప్రదేశం: విజయవాడ

సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

బహిరంగ ప్రకటన

ICICI Bank | శాఖ కార్యాలయం : ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హొసూర్ మెయిన్ రోడ్డు బెంగళూరు-560068

క్రింది రుణగ్రహీతలు బ్యాంక్ నుండి పొందిన రుణాల సదుపాయం యొక్క అసలైన మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో డీఫాల్ట్ అయ్యారు మరియు రుణాలు పని చేయని ఆస్తులు (ఎన్‌పిఎ) గా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్-2002 సెక్షన్ 13(2) కింద వారికి నోటీసు జారీ చేయబడింది, వారి చివరిగా తెలిసిన చిరునామాలపై అది అందించబడలేదు అందువల్ల ఈ పబ్లిక్ నోటీసు ద్వారా వారికి తెలియజేయడమైంది.

క్ర. సం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు/ (రుణ ఖాతా నెంబరు) & చిరునామా	సెక్యూర్డ్ అసెట్/ స్వాధీనం చేసుకొను ఆస్తి చిరునామా	నోటీసు పంపిన తేదీ/ నోటీసు తేది నాటికి బకాయి మొత్తాలు	ఎన్‌పిఎ తేది
1.	కొండూరు రాజశేఖర్/ కొండూరు మాధవి/ LBVJW00001194275/ డో.నం.23-22-61, శివాలయం వీధి, సత్యనారాయణ పురం, లేబర్ కార్యాలయం వద్ద, విజయవాడ-520011.	షెడ్యూల్ ఆస్తి వివరాలు (లోన్ డాక్యుమెంట్/ ఆస్తి డాక్యుమెంట్‌లో వివరించిన ప్రకారం కృష్ణాజిలాల, పటమట ఉపజిల్లా, విజయవాడ పార్టీషన్‌లో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా నర్రావారి వీధి కర్నర్‌లో సత్యనారాయణపురం మరియు శివాలయం వీధి, ఆర్.ఎస్.నం. 125/7 ఆస్తి లోని పాత డో.నం. 171/1 లో వార్డు నం. 21/1 తో పాత మూల్యాంకనం నం. 17605, కొత్త మూల్యాంకనం నం. 125015 తో డో.నం. 23-22-61 దక్షిణం -పడమర కర్నర్ ఆస్తి హద్దులు : సైట్ పరిధి 90.78 చ.గ.లు.లేదా 75.907 చ.మీ.లు. సరిహద్దులతో పాటు ఆర్‌సిసి డాబా ఇంటి సౌకర్యాలు. (కొలిచే ఏరియా హద్దులు : ఉత్తరం : ఈ ఆస్తి మరియు కోడూరు సత్య రంజన్ ఆస్తి మధ్య ఉమ్మడి గోడ- 31'-3", దక్షిణం : శివాలయం వీధిగా పిలువబడే మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు 31 అ.లు., తూర్పు : దాత మిగిలిన ఆస్తి 29-6", పడమర : నర్రావారి వీధిగా పిలువబడే మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు- 23 అ.లు.	05.06.2025 Rs. 4,96,029.28/-	09/12/2024

నోటీసు యొక్క ప్రత్యామ్నాయ సేవ కోసం చర్యలు తీసుకోబడుతున్నాయి. పై రుణగ్రహీతలు/మరియు/లేదా వారి హామీదారులు (వర్ణించే విధంగా) ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయి ఉన్న చెల్లించాలని సూచించారు. లేకపోతే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్-2002 నిబంధన ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేది : 02 అగస్టు, 2025
ప్రదేశం : విజయవాడ

అధీకృత సెక్రెటరీ
సెక్యూర్డ్ క్రెడిటార్

Chola
Enter a better life

చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

కార్పొరేట్ కార్యాలయం : చోలా క్రెస్ట్, సూపర్ బి, సి54 మరియు సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600 032.

స్వాధీనత నోటీసు
((అనుబంధం IV) (రూల్ 8(1) క్రింద)

ఏదైతే దిగువసంతకందారు అయిన మెస్సర్స్. చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద అతనికి అందించబడిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు నోటీసు రసీదు తేది నుండి 60 రోజులలోపల తదుపరి వడ్డీ మరియు పేర్కొన్న నోటీసులో వివరించబడిన మొత్తం తిరిగిచెల్లించుటకు రుణగ్రహీత (పేరులు మరియు చిరునామా దిగువ పేర్కొనబడినాయి) లను పిలుస్తూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద దిగువ పేర్కొన్న తేదిన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగిచెల్లించుటలో విఫలమైనందున, ప్రత్యేకంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువుతూ చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి అందించిన అధికారాలు అధ్యాయనం చేస్తూ ఇక్కడ క్రింద వివరించబడిన ఆస్తిని దిగువసంతకందారుడు స్వాధీనపరుచుకోవడమైంది. ప్రత్యేకంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారు ఇక్కడ క్రింద పేర్కొన్న మొత్తం మరియు దానిపిమ్మట వడ్డీ మెస్సర్స్. చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క చార్జ్‌కు లోబడి జరుపవచ్చును. రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

క్ర సం	రుణగ్రహీతల పేరు మరియు చిరునామా మరియు లోన్ అకౌంట్ నంబరు	డిమాండ్ నోటీసు తేది	బకాయి మొత్తం	స్వాధీనతా ఆస్తి వివరణ	స్వాధీనతా తేది
1.	**లోన్ అకౌంట్ నం. : HL21VJI000088323** **శ్రీ/శ్రీమతి.సింగనపుడి పద్మావతి** (అలియాస్) సింగనపుడి నాగ పద్మావతి, **శ్రీ/శ్రీమతి. సింగనపుడి గంగాధర్‌రావు** (అలియాస్) సింగనపుడి రావు, **శ్రీ/శ్రీమతి.సత్య సాయి కిరణ్ మానేపల్లి, అందరి నివాసం :** 3-128, ఫ్లాట్ ఇక్కడ కూడా : డో.నం.74-6/7-1/4, పద్మబిందు రోడ్డు వద్ద ఉన్న వీర శంకర్ రోడ్డు, అయ్యప నగర్, విజయవాడ మున్సిపాలిటీ , ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-520007. మరియు ఇక్కడ కూడా : 74-27/1-14, ఫ్లాట్ నం.708, అయ్యప్పనగర్, ఆర్చ్, పోలీస్ వీధి, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-520007.	15-05-2025	**09.05.2025** నాటికి రూ. **25,52,090/- (ఇరవై ఐదు లక్షల యాభై రెండు వేల తొంభై రూపాయలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ.	స్థలం సరిహద్దులు : ఎ-షెడ్యూలు : ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, పటమట సబ్ రిజిస్ట్రార్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, పటమట, అయ్యప్ప నగర్, వీర సవార్కర్ రోడ్డు వద్ద ఉన్న ఆర్.ఎస్.నం.214/3 లో సైట్ పరిధి 200.0 చ.గ.లు. లేదా 167.22 చ.మీ.లు. ఉన్న హద్దులు : తూర్పు : వీరంకి కోటేశ్వరరావు ఆస్తి 46.2 అ.లు., దక్షిణం : మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు 39.6 అ.లు., పడమర : ఎర్రంశెట్టి శివమణి ఆస్తి 46.2 అ.లు., ఉత్తరం : బోయిన సుబ్బలక్ష్మి ఆస్తి 38.3 అ.లు., ఈ సరిహద్దుల సైట్ పరిధి 200.0 చ.గ.లు. లేదా 167.22 చ.మీ.లు. సైట్ అవిభక్త ఉమ్మడి వాటా 25.0 చ.గ.లు. లేదా 20.90 చ.మీ.లు. మాత్రమే. ఫ్లాట్ సరిహద్దులు : పై ఎ షెడ్యూల్ సైట్ మొత్తం పరిధిలో బి-షెడ్యూల్, అయ్యప్ప టవర్స్ పేరు మరియు శైలి క్రింద నిర్మించబడిన అపార్టుమెంట్ రెండువ అంతస్తు, ఫ్లాట్ నం.ఎస్.ఎఫ్.1 సెమీ ఫినిష్డ్ ఫ్లాట్ హద్దులు : తూర్పు : కామన్ కారిడార్, దక్షిణం : ఈ ఫ్లాట్ మరియు ఫ్లాట్ నం.ఎస్.ఎఫ్-2 మధ్య ఉమ్మడి గోడ, పడమర : ఓపెన్ టుస్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై. పై నాలుగు సరిహద్దుల మధ్యలోని రెండవ అంతస్తులో ఫ్లాట్ నం.ఎస్.ఎఫ్.1 కొలత 700 చ.అ.లు. ఫ్లింత్ ఏరియా, 150 చ.అ.లు. సాధారణ ఏరియా, 100 చ.అ.లు. పార్కింగ్ ఏరియా తో పాటు అన్నీ సౌలభ్య హక్కులు.	స్వాధీనతా తేది: 30-07-2025
2.	**లోన్ అకౌంట్ నం. : X0HLVJI00002691266** **శ్రీ/శ్రీమతి.వెంకటేశ్వరరావు కొలుసు, శ్రీ/శ్రీమతి. విజయ కొలుసు, ఇరువురి నివాసం :** 14-1951/2, లెనిన్ నగర్ రెవెన్యూ వార్డు నం.14, తాడేపల్లి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522501. **ఇక్కడ కూడా :** శ్రీసాయిరామ్ రెసిడెన్సీ, గ్రౌండ్ ఫ్లోర్ ఫ్లోర్ నం.101, ఎన్.డి.నం.77-149-20, పాయకాపురం కృష్ణ-520015.	15-05-2025	**09.05.2025** నాటికి రూ. **25,63,419/-** (ఇరవై ఐదు లక్షల అరవై మూడు వేల నాలుగు వందల పంతొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు దానిపై వడ్డీ.	ఎ-షెడ్యూల్ : ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ రిజిస్ట్రార్ జిల్లా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ, పాయకాపురం, ఎ-కాలనీ, విద్యాసాగర ఉద్యోగి నగర్ వద్ద ఉన్న ప్లాట్ నం.310, ఆర్.ఎస్.నం.17-4, 17-1బి, 11-2సి, 11-2బి, 11-2ఎ, 11-1, 10-1, 17-3, 18-2, 13-2, 13-1 మరియు 13-2 లో "శ్రీ సాయిరామ్ రెసిడెన్సీ" లోని గ్రౌండ్ అంతస్తులో ఫ్లాట్ నం.101 ఆస్తి తో బిల్ట్ అప్ ఏరియా 768 చ.అ.లు., సాధారణ ఏరియా 192 చ.అ.లు., పార్కింగ్ ఏరియా 80 చ.అ.లు. తో కలిపి అవిభక్త ఉమ్మడి పరిధి 37.50 చ.గ.లు. బయట మొత్తం పరిధి 300 చ.గ.లు. డో.నం.77-149-20 వద్ద ఉన్న హద్దులు : తూర్పు : ప్లాట్ నం.317 ఆస్తి 45-0 అ.లు., దక్షిణం : ప్లాట్ నం.309 ఆస్తి 60-9 అ.లు., పడమర : 33-0 అ.లు. వెడల్పు రోడ్డు 45-0 అ.లు., ఉత్తరం : ప్లాట్ నం.311, 60-0 అ.లు. పై సరిహద్దుల సైట్ పరిధిలో 300 చ.గ.లు. లేదా 250.9 చ.మీ.లు. సైట్ పేర్కొనబడని మరియు అవిభక్త ఉమ్మడి వాటా పరిధి 37.50 చ.గ.లు. లేదా 31.35 చ.మీ.లు. బి-షెడ్యూల : పై ఎ-షెడ్యూల్ సైట్, "శ్రీ సాయి రామ్ రెసిడెన్సీ" యొక్క పేరు మరియు శైలిలో నిర్మించబడిన అపార్టుమెంట్ గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నం.101 తో 768 చ.అ.లు. ఫ్లింత్ ఏరియా, 192 చ.అ.లు. సాధారణ ఏరియా తో పాటు 80 చ.అ.లు. కార్ పార్కింగ్ (డ్రైవ్ మార్గం) ఉన్న హద్దులు : తూర్పు : కామన్ కారిడార్, లిఫ్ట్ మరియు మెట్లకేస్, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై.	స్వాధీనతా తేది: 30-07-2025

తేది:30-07-2025
ప్రదేశం:విజయవాడ

అధీకృత అధికారి
చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున

విద్యాశాఖ ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలి

- ఎస్ఎఫ్ఐ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పాఠశాలల్లో మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు మినహా ఎవరినీ అనుమ తించొద్దని ఇచ్చిన ఉత్తర్వులను పాఠశాల విద్యాశాఖ ఉపసంహరించుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. స్వేచ్ఛను, ప్రజాస్వామిక హక్కులను హరించేలా ఈ ఉత్తర్వులు ఉన్నాయని ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పి రామ్మోహన్, కె ప్రసన్నకుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్తర్వులు వల్ల విద్యార్థులు తమ స్వేచ్ఛను కోల్పోతారని పేర్కొ న్నారు. విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలు తెలుసుకు నేందుకు వెళ్లిన వారికి ఈ ఉత్తర్వులు ద్వారా అనుమ తులు ఉండబోవని తెలిపారు. విద్యార్థుల సమస్యలు బయటకు రాకుండా వారి నోరు నొక్కే ప్రయత్నమేనని అర్థమవుతుందని పేర్కొన్నారు. ఇటువంటి వైఖరి సరైంది కాదన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యార్థి సంఘాలతో సంప్రదింపులు జరిపేవారని గుర్తు చేశారు. ఎటువంటి రాజకీయాలకు తావివ్వొద్దని చెబుతున్న విద్యాశాఖ పేరెంట్స్ టీచర్స్ పేరుతో చేసేందేమిటని నిలదీశారు. ఎమ్మెల్యేలు వారి అనుచరులు పాఠశాలల్లోకి వచ్చి సమస్యలు చెప్పినవారిని బెదిరించిన సంఘటనలు కూడా ఉన్నాయని, ఆ సమయంలో విద్యాశాఖ ఎటువంటి చర్యలు చేపట్టిందని ప్రశ్నించారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లోని విద్య వ్యాపారాన్ని, అక్కడ జరిగే అరాచకాలను ఎస్ఎఫ్ఐ, ఇతర విద్యార్థి సంఘాలు అడ్డుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చిన ఘటనలు అనేకం ఉన్నాయని వెల్లడించారు. ఈ ఉత్తర్వులతో ప్రైవేట్ విద్యాసంస్థల వ్యాపారం, అన్యాయాలను బయటకు తీసే అవకాశం లేకుండా పోతుందని, వారి దోపిడీ పెంచుకునేందుకు దోహద పడతాయని పేర్కొన్నారు. ఈ ఉత్తర్వుల కాపీలను రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం దగ్ధం చేస్తామని తెలిపారు. ప్రభుత్వం అప్పటికీ స్పందించకపోతే పెద్దయెత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఎస్‌హెచ్‌జిలకు సకాలంలో రుణాలు

- బ్యాంకర్లకు మంత్రి శ్రీనివాస్ ఆదేశం

ప్రజాశక్తి-విజయనగరంకోట

స్వయం సహాయక సంఘాలకు అవసరమైన రుణాలను అవసరమైన సమయంలో ఇవ్వాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్.. బ్యాంకర్లను ఆదేశించారు. శనివారం రుణ ప్రణాళిక, మహిళా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల రుణాల మంజూరుపై డిఆర్‌డిఎ సమావేశ మందిరంలో పీడీ పి.శ్రీనివాస్ అధ్యక్షతన విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో మంత్రి మాట్లాడుతూ మహిళా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల రుణ మొత్తం రూ.2 లక్షలు దాటితే వారికి అవసరమైన రుణాలు ముద్ర, పిఎంఇజిపి, పిఎంఎఫ్ఎంఇ లేదా ఇతర స్కీముల ద్వారా పొందేలా బ్యాంకు మేనేజర్లు సహకరించాలని కోరారు. మహిళల ఆధ్వర్యంలో వ్యాపారాల కోసం రుణాలు తీసుకొన్న వారికి రెండు శాతం ఇంటర్ సబ్ వెన్షన్ కూడా వర్తిస్తుందని చెప్పారు. సిజిటిఎంఎస్ఇ స్కీమ్ కింద గ్యారంటీ ఫీజు చెల్లిస్తే ఆ రుణ మొత్తానికి రక్షణ లభిస్తుందన్నారు. స్త్రీనిధి బ్యాంకు ఎమ్‌డి హరిప్రసాద్, జిల్లా స్థాయి బ్యాంకర్స్ కమిటీ కన్వీనర్ కె.శ్రీనివాస్, డిఆర్‌డిఎ మన్యం జిల్లా పీడీ సుధారాణి, ఉడిపిఎంలు, ఎపిఎంలు పాల్గొన్నారు.

లెజెండ్స్ క్రికెట్ విజేత దక్షిణాఫ్రికా

ఫైనల్లో పాకిస్తాన్‌పై ఘన విజయం

బర్మింగ్‌హామ్: లెజెండ్స్ క్రికెట్ టైటిల్‌ను దక్షిణాఫ్రికా జట్టు చేజిక్కించుకుంది. శనివారం జరిగిన ఫైనల్లో దక్షిణాఫ్రికా ఛాంపియన్స్ 9వికెట్ల తేడాతో పాకిస్తాన్ ఛాంపియన్స్‌ను చిత్తుచేసింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన పాకిస్తాన్ నిర్ణీత 20 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 195 పరుగుల భారీ స్కోర్ నమోదు చేయగా.. ఆ లక్ష్యాన్ని దక్షిణాఫ్రికా జట్టు 16.5ఓవర్లలో వికెట్ నష్టానికి 197 పరుగులు చేసి ఘన విజయం సాధించింది. దక్షిణాఫ్రికా ఓపెనర్ డివిలియర్స్(120నాటౌట్; 60బంతుల్లో 12 ఫోర్లు, 7సిక్సర్లు)కి తోడు డుమిని(50నాటౌట్; 28 బంతుల్లో 4ఫోర్లు, 2సిక్సర్లు) మ్యాచ్‌ను ముగించారు.

విజయవాడ-హైదరాబాద్‌కు

గ్రీన్ ఎక్స్‌ప్రెస్ హైవే

- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ
- జాతీయ రహదారుల పనులకు శంకుస్థాపనలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌తో కలిసి ఆన్‌లైన్‌లో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

విజయవాడ-హైదరాబాద్‌కు గ్రీన్ ఫీల్డ్ హైవేను మంజూరు చేస్తున్నట్లు కేంద్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు. మంగళగిరి సికె కన్వెన్షన్ హాల్‌లో శనివారం సాయంత్రం 29 ప్రాజెక్టులు రూ.5,223 కోట్ల విలువైన జాతీయ రహదారుల పనులకు సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్‌తో కలిసి ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆరు భారీ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపినట్లు పేర్కొ న్నారు. రూ.6,700 కోట్లతో హైదరాబాద్- విజయవాడ రోడ్డు 6 లైన్లు, రూ.2,600 కోట్లతో విజయవాడ-మచిలీపట్నం 6 లైన్ల రోడ్డు, రూ.2 వేలకోట్లతో వినుకొండ-గుంటూరు 4 లైన్ల రోడ్డు, రూ.4,200 కోట్లతో గుంటూరు-నిజాంపట్నం 6 లైన్ల రోడ్డు, బుగ్గకయిప-గిద్దలూరు మధ్య రూ.4,200 కోట్లతో 4 లైన్ల రోడ్డు, రూ.2,500 కోట్లతో ఆకివీడు-దిగుమర్రు 4 లైన్ల రోడ్డు, రూ.4,200 కోట్లతో పెడన-లక్ష్మీపురం 4 లైన్ల రోడ్డు, ముద్దనూరు-కడప 4 లైన్ల రోడ్లు కోసం రూ.1,182 కోట్ల ప్రాజెక్టులు మంజూరు చేస్తున్నట్లు నితిన్ గడ్కరీ సభా వేదికపై నుంచి ప్రకటించారు. దేశంలో నీటి లభ్యతకు కొరత లేదని, నీటి నిర్వహణే పెద్ద సమస్య అని అన్నారు. గోదావరి నుంచి పెద్దయెత్తున నీరు సముద్రంలో కలుస్తోందని, ఆ నీటిని కృష్ణా, పెన్నా మీదుగా కావేరి వరకు తీసుకెళ్లవచ్చన్నారు. చంద్రబాబు విజనరీ లీడర్ అని ఆయనను పొగడ్తలతో ముంచెత్తారు. రాష్ట్రానికి పోర్టులు, షిప్ యార్డులు పెద్ద సంపద అని పేర్కొన్నారు. గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఎనర్జీని అందుబాటులోకి తెస్తే తక్కువ ఖర్చుతో పాటు పొల్యూషన్ సమస్యలు లేకుండా ఉంటాయన్నారు.

సిఎం చంద్రబాబు మాట్లాడుతూ.. పోలవరా నికి గడ్కరీ ఇచ్చిన ప్రోత్సాహాన్ని తాను ఎన్నటికీ మరచిపోనన్నారు. దేశంలో నిత్యం 37 కిలోమీటర్లు హైవే పనులు జరుగుతున్నాయని, దానిని రూ.50 కిలోమీటర్లకు గడ్కరీ తీసుకెళ్తారనే నమ్మకం తనకు ఉందన్నారు. ప్రపంచ స్థాయి లాజిస్టిక్ హబ్‌లు తేవడమే తమ లక్ష్యమన్నారు. అమరావతిలో 189 కిలోమీటర్లు ఓఆర్ఆర్ నిర్మించాలని, విశాఖ, విజయవాడకు మెట్రో ఇవ్వాలని కేంద్రాన్ని అడిగి నట్లు చంద్రబాబు పేర్కొన్నారు. బయో ఇంధనం ఉత్పత్తిలోనూ వేగంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు.

డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ.. జాతీయ రహదారుల అభివృద్ధి స్ఫూర్తితో అడవి తల్లిబాటకు శ్రీకారం చుట్టామన్నారు. గిరిజన గ్రామాలకు వసతులు, ఉపాధి మార్గాలకు ప్రణాళి కలు రచించడంతోపాటు డోలీ మోతలు లేని ఏజె న్సీలే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. కూటమి ఐక్యతను దెబ్బతీసేందుకు కొందరు కాసుకుని కూర్చున్నారని, రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం మరో 15 ఏళ్లు కూటమి కలిసి ఉండటం ఎంతో అవసరమన్నారు. మూడు పార్టీల మధ్య చిన్న, చిన్న పొరపచ్చాలు రావడం సహజమని, వాటిని క్షేత్ర స్థాయిలో కూర్చొని పరిష్కరించుకుందామన్నారు.

కేంద్ర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి జనార్ధన్‌రెడ్డి, వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎంపిలు దగ్గుబాటి పురందేశ్వరి, సిఎం రమేష్, కేశినేని చిన్ని, లావు శ్రీకృష్ణదేవ రాయలు, ఎన్‌టిఆర్, గుంటూరు జిల్లాల ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీలు, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ జక్రియా ఖానం, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పాల్గొన్నారు.

అలిపిరి ఆర్చిపై ఉన్నవి 'గంధర్వుల శిల్పాలు' : టిటిడి

ప్రజాశక్తి - తిరుమల

అలిపిరిలోని ఆర్చ్‌పై అన్యమత బొమ్మలు ఉన్నట్లు అసత్య వార్తలు మీడియాలో రావడం బాధాకరమని, వాస్తవానికి ఆర్చ్‌పైన ఉన్నవి గంధర్వులు పుష్పమాలతో ఉన్న శిల్పాలు అని టిటిడి ఓ ప్రకటనలో తెలిపింది. తిరుపతి అలిపిరిలోని టోల్‌గేట్ ఆర్చ్‌పై "అన్యమత బొమ్మలు" ఉన్నాయని కొన్ని మీడియా సంస్థలు ప్రచారం చేయడం శోచనీయం. ఈ టోల్‌గేట్‌ను ఏళ్ల క్రితమే టిటిడి నిర్మించింది. ఈ ఆర్చ్‌ను, సనాతన హైందవ ధర్మాన్ని ప్రతిబింబించే శిల్పాల రూపంలో, ఎస్వీ శిల్పకళాశాల నిపుణుల సూచనలతో తీర్చిదిద్దారు. అసత్య కథనాలను ప్రచురించినా లేదా ప్రసారం చేసినా సదరు వ్యక్తులు, సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని టిటిడి హెచ్చరిస్తోంది.

గంజాయి చాక్లెట్లు పట్టివేత

ప్రజాశక్తి -అనంతపురం క్రైం

రైళ్లలో చాక్లెట్ల రూపంలో గంజాయిని తరలిస్తున్న ఓ వ్యక్తిని అనంత పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి 219 గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈగల్ సెల్, అనంతపురం మూడవ పట్టణ పోలీస్, జీఆర్పీ, రైల్వే పోలీస్ బందాలు సంయుక్తంగా శనివారం తనిఖీలు చేపట్టాయి. ఈ తనిఖీల్లో అనంతపురం నుంచి ధర్మవరం వెళ్లే 18463 నెంబర్ ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ రైలులో ఉదయం 6-20 గంటల సమయంలో చేపట్టారు. తనిఖీల సందర్భంగా ఒడిషాకు చెందిన సాల్మన్ అనే వ్యక్తి వద్ద గంజాయి పదార్థం కలిగిన 219 చాక్లెట్లు పట్టుకున్నారు. అతన్ని రైల్వే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

కొత్త ఇళ్లు లేవు.. పాత బకాయిలు ఇవ్వరు..!

- 2014-19లో నిర్మించిన ఇళ్ల బకాయిలపై మాటలకే పరిమితం
- రెండు జిల్లాల్లో రూ.81 కోట్ల వరకూ బకాయిలు
- ప్రజాప్రతినిధులు, అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్న జనం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

కూటమి ప్రభుత్వం చెబుతున్న మాటలకు.. ఆచరణకు పొంతన లేకుండాపోయింది. కొత్తగా ఇళ్ల నిర్మాణం, పాత బకాయిల చెల్లింపుపై ప్రభుత్వం సామాన్య ప్రజానీకంతో ఆటలాడుతున్న పరిస్థితి. ముఖ్యంగా సొంతింటి కల నెరవేర్చుకునేందుకు సిద్ధమైన లబ్ధిదారులకు ప్రభుత్వం సాయం అందించకపోవడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది గడిచిపోయింది. కొత్తగా ఇళ్ల నిర్మాణం చేపట్టాలనుకునేవారికి ప్రభుత్వం నుంచి ఎటువంటి సాయమూ అందడం లేదు. దీంతో ఇళ్ల నిర్మాణంపై అయోమయం నెలకొంది. ఇళ్లు నిర్మించుకుంటే తర్వాత ప్రభుత్వ సాయం అందదేమోననే భయం వెంటాడుతోంది. నిరీక్షిస్తే ధరలు పెరిగి మరింత భారం పడుతుందనే ఆందోళన మరోపక్క వెంటాడుతోంది. గతంలో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.2.50 లక్షల సాయం అందించేది. దీంతో ఇళ్ల నిర్మాణం చేసుకున్న లబ్ధిదారులకు ఆర్థికంగా కొంత ఊరట దక్కేది. పెరిగిన ధరలతో ప్రభుత్వం అందించే సాయం సరిపోవడం లేదని రూ.ఐదు లక్షలకు పెంచాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటి వరకూ దీనిపై ప్రభుత్వం ఏ నిర్ణయమూ తీసుకోలేదు. కొత్తగా ఇళ్ల నిర్మాణం కోసం ఏలూరు జిల్లాలో 27 వేల దరఖాస్తులు వచ్చాయి. పశ్చిమగోదావరి జిల్లాలో అదేస్థాయిలో దరఖాస్తులు వచ్చినట్లు తెలుస్తోంది. వీళ్లంతా ఇళ్ల నిర్మాణం ప్రారంభించారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి సాయమూ అందని పరిస్థితి. ఇళ్ల నిర్మాణం పూర్తయిన తర్వాత ప్రభుత్వం సాయం ఇవ్వకపోతే తీవ్రంగా నష్టపోతామన్న దిగులు అందరినీ వెంటాడుతోంది. కొత్త ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం వెంటనే సాయం అందించాలని జనం కోరుతున్నారు. గతంలో ఇచ్చిన సాయం ఏమాత్రం సరిపోదని పెంచాలనే డిమాండ్ గట్టిగా వినిపిస్తోంది.

పాత బకాయిల చెల్లింపు మాటలకే పరిమితం

2014-19 మధ్యకాలంలో ఎన్‌టిఆర్ గృహనిర్మాణ పథకం ద్వారా వేలాది మంది ఇళ్లు నిర్మించుకున్నారు. ప్రభుత్వం రూ.2.50 లక్షల సాయం (లోను) అందించేది. ఈ సొమ్ములో రూ.లక్షన్నర కేంద్రం నుంచి, రూ.లక్ష రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేది. అప్పట్లో ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారుల్లో కొంతమందికి తొలివిడత, మరికొంతమందికి రెండో విడత కింద సాయం కొంతమేర జమైంది. చాలామందికి చిల్లిగవ్వకూడా ఇవ్వని పరిస్థితి నెలకొంది. 2019 ఎన్నికల ముందు ఇళ్ల నిర్మాణాల రుణ బకాయిలు విడుదల చేస్తామని అప్పుడు అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం చెప్పినా ఇవ్వలేదు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం పూర్తిగా పక్కన పెట్టేసింది. దీంతో అప్పులు చేసి ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులు తీవ్రంగా నష్టపోయారు. 2024లో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 2014-19 మధ్య ఇళ్ల బకాయిలు చెల్లిస్తామని ప్రకటించింది. దీనిపై సర్వే చేసి ఎంతివ్వాలో తేల్చాలని గృహనిర్మాణ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. సర్వే చేసిన అధికారులు ఏలూరు జిల్లాలో 26,840 ఇళ్లు నిర్మించగా రూ.40.90 కోట్లు, పశ్చిమలో 25,855 ఇళ్లు నిర్మించగా రూ.40.75 కోట్లు బకాయి ఉన్నట్లు తేల్చారు. ఇదిగో.. అదిగో అనడం తప్ప ఇప్పటి వరకూ లబ్ధిదారుల ఖాతాల్లో చిల్లిగవ్వ కూడా జమ కాలేదు. దీంతో లబ్ధిదారులు బకాయిల సొమ్ము కోసం కళు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన పాతబకాయిలు వెంటనే విడుదల చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు. ప్రభుత్వం నుంచి మాత్రం సరైన స్పందన లేకుండాపోయింది.

దేశంలోనే విశిష్ట నమూనాగా ఐఐఐటీ-శ్రీసిటీ

- స్నాతకోత్సవంలో డాక్టర్ జి.సతీష్‌రెడ్డి
- 318 మంది విద్యార్థులకు పట్టాలు ప్రదానం

ప్రజాశక్తి - వరదయ్యపాలెం (తిరుపతి)

పారిశ్రామిక కేంద్రం నడుమ ఐఐఐటీ-శ్రీసిటీ వంటి జాతీయ విద్యాసంస్థ ఏర్పాటు కావడం, దేశంలోనే ఓ విశిష్ట నమూనాగా డిఆర్‌డిఓ మాజీ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గౌరవ సలహాదారు డాక్టర్ జి.సతీష్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఐఐఐటీ-శ్రీసిటీ 2025 (9 వ బ్యాచ్) స్నాతకోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. మొత్తం 318 మంది విద్యార్థులకు ఐఐఐటీ-శ్రీసిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం.వి.కార్తికేయన్ పట్టాలను ప్రదానం చేశారు. డాక్టర్ సతీష్‌రెడ్డి మాట్లాడుతూ ఐఐఐటి-శ్రీసిటీ కోయంబత్తూరులో టెక్స్‌టైల్ క్లస్టర్ లాంటి పర్యావరణ వ్యవస్థను కలిగి ఉందని, ఇక్కడ విద్యాసంస్థ, పరిశ్రమ కలిపి అభివృద్ధి చెందుతున్నాయన్నారు. వికసిత్ భారత్‌ను నిర్మించడంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఐఐఐటి-శ్రీసిటీ ఛైర్‌పర్సన్, జోహో కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు, సిఇఓ శ్రీధర్ వెంబు వర్చువల్ ప్రసంగం చేశారు. ప్రొఫెసర్ కార్తికేయన్ వార్షిక నివేదికను సమర్పించారు. 18.9 లక్షల వార్షిక వేతనంతో 94 శాతం విద్యార్థులకు ఉద్యోగాల సాధన వంటి కీలక విజయాలను హైలెట్ చేశారు. 309 మందికి బీటెక్ పట్టాలు, 9 మందికి పిహెచ్‌డిలను ప్రదానం చేశారు. వీరిలో 18 మంది రీసెర్చి స్కాలర్లకు పట్టాలను ఇచ్చారు. ముగ్గురికి బంగారు పతకాలను అందించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, ఐఐటీ-తిరుపతి డైరెక్టర్ డాక్టర్ కెఎన్ సత్యనారాయణ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో 6 ఇళ్లు దగ్ధం

- రోడ్డునపడ్డ బాధిత కుటుంబాలు
- పలువురు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు (కాకినాడ జిల్లా)

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలంలో చిన్న శంకర్లపూడి గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో దళితపేటకు చెందిన 6 కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. అందరూ నిద్రిస్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. తొలుత మానూరి మణిమ్మ గృహంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటల వ్యాపించాయి. ఒక ఇంటి నుంచి మరో ఇంటికి మంటలు వ్యాపించి పిరాతి అచ్చారావు, పిరాతి అప్పన్న, మానూరి రజియ, మరో ఇద్దరి గృహాలు పూర్తిగా దగ్ధం అయ్యాయి. స్థానికులు అగ్నిమాపక అధికారులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటీన సంఘటనా ప్రాంతానికి చేరుకుని ఇతర గృహాలకు వ్యాపించకుండా మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.8 లక్షల ఆస్తి నష్టం జరిగిందని అగ్నిమాపక శాఖ అధికారులు అంచనా వేశారు.

బాధిత కుటుంబాలను ఆదుకుంటాం: ఎంఎల్ఎ

అగ్ని ప్రమాద బాధితులను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ అన్నారు. ప్రమాద సమాచారాన్ని తెలుసుకున్న ఎంఎల్ఎ శనివారం బాధితులను పరామర్శించారు. బాధిత కుటుంబాలకు తక్షణసాయంగా నగదు, నిత్యవసర వస్తువులను ఆమె అందజేశారు. బాధితుల కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో తహశీల్దార్ సూర్యప్రభ, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ముల కన్నబాబు, నాయకులు యాళ్ల జగదీష్, మిరియాల శ్రీను పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు చేయూత

అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయి రోడ్డున పడ్డ కుటుంబానికి ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం అండగా నిలిచింది. ప్రముఖ వైద్యులు, సంఘం అధ్యక్షులు డాక్టర్ ఎస్.విజయబాబు రూ.10 వేలు, సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ అనసూరి నాగేశ్వరరావు రూ.5 వేలను అందజేశారు. జీసస్ మినిస్ట్రీస్ సంస్థ ద్వారా బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి గోళ్ళ నాగేశ్వరరావు, రౌతు సహదేవుడు పాల్గొన్నారు

పిల్లర్లకే పరిమితం

- ముందుకు సాగని పాఠశాలల భవన నిర్మాణ పనులు
- సరైన తరగతి గదులు లేక ఇబ్బందుల్లో విద్యార్థులు
- 'మనబడి-మనభవిష్యత్తు'తోనైనా రూపురేఖలు మారేనా..?

ప్రజాశక్తి - చాగలమర్రి (నంద్యాల)

నంద్యాల జిల్లా చాగలమర్రి మండలంలో ప్రభుత్వ పాఠశాలల భవన నిర్మాణ పనులు పిల్లర్లకే పరిమితమయ్యాయి. గత వైసిపి ప్రభుత్వంలో రెండో విడత 'నాడు-నేడు' కింద దాదాపు రూ.9.49 కోట్లు 20 పాఠశాలలకు మంజూరయ్యాయి. ఆయా పాఠశాలల హెచ్ఎంలు, కమిటీ సభ్యులు కలిసి పనులు ప్రారంబించారు. పనులు పిల్లర్ల వరకు వచ్చాక ఆపేశారు. దీంతో పాఠశాలల్లో విద్యార్థులకు సరైన తరగతి గదులు లేక ఇబ్బందులు పడుతున్నారు.

నిధులు లేక...

చాగలమర్రి మండలంలోని ముత్యాలపాడు, గొడిగెనూరు, మద్దూరు, చిన్నవంగలి తదితర గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల భవన నిర్మాణ పనులు నిధులు లేక నిలిచిపోయాయి. ఇప్పటి వరకు ముత్యాలపాడులో మూడు అదనపు గదులకు రూ.11.61 లక్షలు, గొడిగనూరులో మూడు భవనాలకు రూ.14.74 లక్షలు, మద్దూరులో మూడు భవనాలకు రూ.53 లక్షలు, బాలుర ఉన్నత. పాఠశాలలో నాలుగు భవనాలకు రూ.36:45 లక్షలు. బాలికోన్నత పాఠ శాలకు నాలుగు భవనాలకు రూ.49.88 లక్షలు, చిన్నవంగలి ఉన్నత పాఠశాలలో నాలుగు భవనాలకు రూ.30.20 లక్షలు, కస్తూర్బా పాఠశాలకు రూ.3.49 లక్షలు ఖర్చు చేశారు. ఆ తర్వాత నిధులు లేకపోవడంతో నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిపివేశారు. గత ప్రభుత్వంలో విధులు మంజూరు కాకపోవడంతోనే పనులు చేయకుండా నిలిపివేశామని హెచ్ఎంలు, కమిటీలు చెబుతున్నాయి.

ఈ విద్యా సంవత్సరంలోనైనా... రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాడు-నేడును తొలగించి 'మనబడి-మనభవిష్యత్తు'గా మార్చింది. ఈ పథకంతోనైనా అసంపూర్తిగా ఉన్న భవన పనులను పూర్తి చేసి పాఠశాలల్లో విద్యార్థులు ఇబ్బందులను తొలగించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విద్యా సంవత్సరంలోనైనా అసంపూర్తిగా ఉన్న భవన పనులు పూర్తి చేయాలని కోరుతున్నారు.

మారాల్సింది వ్యక్తులు కాదు... విధానాలు



- సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంటే భారత ప్రధాని మోడీకి భయమెందుకని సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ విమర్శించారు. పాకిస్తాన్-భారత్ యుద్ధాన్ని ఆపానంటూ ట్రంప్ ప్రకటించినా మోడీ ఎందుకు ఖండించడం లేదని ప్రశ్నించారు. పార్లమెంటులో విపక్షాలు ప్రశ్నించినా వాస్తవాలు ఎందుకు చెప్పడం లేదన్నారు. అబద్ధాలను అందంగా, అవలీలగా చెప్పే వ్యక్తులు ఈ దేశంలో ఇద్దరే ఉన్నారనీ, వారు ప్రధాని మోడీ, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ అని అన్నారు. హైదరాబాద్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్‌లో శనివారం నారాయణ విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ట్రంప్‌నకు మోడీ బానిసత్వం చేయడం భారత ప్రజలందరికీ అవమానకరమన్నారు. ట్రంప్ నిరాశ నిస్పృహలతో ఇష్టానుసారంగా వ్యవరిస్తున్నారని విమర్శించారు. పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన వారిలో పార్లమెంట్ సమావేశాలకు ఒక్కరోజు ముందు ముగ్గురిని హతమార్చారని చెప్పారు. వారిని ఎప్పుడో అరెస్టు చేసి పార్లమెంటులో సమాధానం చెప్పేందుకే ఇలా చేశారని అన్నారు. జమ్మూకాశ్మీర్‌లో 7.50 లక్షల మందిని భద్రతా సిబ్బంది మోహరించిందనీ, ఉగ్రవాదులను పట్టుకోకుండా ఇంత కాలం ఏమి చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. మోడీ గ్రాఫ్ పడిపోవడంతో ఆర్ఎస్ఎస్ 75 ఏండ్ల వరకే పదవీ కాలం అనే అంశాన్ని తెరపైకి తెచ్చిందన్నారు. అయితే మారాల్సింది వ్యక్తులు కాదనీ, విధానాలు అని చెప్పారు. కర్ణాటకలోని ధర్మస్థల ఆలయాన్ని ట్రస్టీ అపవిత్రం చేసిందని విమర్శించారు. ఆ దేవాలయాన్ని తక్షణమే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆలయంలో జరిగిన అన్ని దారుణాలకూ ట్రస్ట్ బోర్డుదే బాధ్యతని, వెంటనే బోర్డు సభ్యులను అరెస్టు చేయాలని కోరారు. అక్కడ దాదాపు 400 మంది మహిళలపై లైంగికదాడులకు పాల్పడి హత్య చేశారని వివరించారు. అది పవిత్ర ధర్మశాలా, శ్మశానమా అర్థం కావడం లేదన్నారు. ధర్మస్థల ఘటనకు సంబంధించి వార్తల ప్రచురణలను నిలిపివేస్తూ స్థానిక కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు రద్దు చేస్తూ ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని చెప్పారు. ధర్మశాలకు కేరళ ప్రభుత్వానికి సంబంధమేంటని ప్రశ్నించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఫీజులు విడుదల కాకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. స్మార్ట్ మీటర్ల పేరుతో ఆంధ్రప్రదేశ్‌లో దోపిడీకి తెరలేపారని విమర్శించారు. వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పార్టీ ఫిరాయింపులకు సంబంధించి మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలంటూ స్పీకర్‌కు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినంత మాత్రాన జరిగేది ఏమి లేదని అన్నారు. ఎమ్మెల్యే, ఎంపీలు పార్టీ ఫిరాయింపులకు పాల్పడితే ఎన్నికల కమిషన్ (ఈసీ) ఏం చేస్తోందని ప్రశ్నించారు. ఫిరాయింపులకు పాల్పడిన వెంటనే సుమోటోగా స్వీకరించి అనర్హులుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. పార్టీ ఫిరాయింపులు అనైతికమని చెప్పారు. సెప్టెంబర్ 22 నుంచి చండీఘర్‌లో సిపిఐ జాతీయ మహాసభలు జరగనున్నాయని అన్నారు. ఈ మహాసభల్లో బిజెపి వ్యతిరేక ఫ్రంట్‌ను బలోపేతం చేసే దిశగా నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు.

కూల్చమంటే ఛార్జిషీట్ వేస్తారా..!

- కార్పొరేషన్ అధికారుల తీరుపై హైకోర్టు ఆగ్రహం
- కోర్టు ధిక్కరణతో అధికారుల్లో అలజడి

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జోరుగా భవన నిర్మాణాలు సాగుతున్నాయి. ఇదే సమయంలో అనధికార నిర్మాణాలపై కోర్టు ఆదేశాలను తుంగలో తొక్కి వ్యవహరిస్తున్న తీరుపై హైకోర్టు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. పలు సందర్భాల్లో హైకోర్టు మొట్టికాయలు వేస్తున్నా కార్పొరేషన్ అధికార యంత్రాంగం తీరులో మార్పులు రాలేదు. కొందరు అధికారులు, సిబ్బంది కాసులు దండుకుని అక్రమ నిర్మాణాలపై చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నగరంలోని కోర్టు రోడ్డులో ఓ కనస్ట్రక్షన్ కంపెనీ పక్కన 13 సెంట్లలో నిర్మాణంలో జరుగుతున్న భవనంపై వివాదం నడుస్తోంది. కోర్టు రోడ్డు డోర్ నెంబర్ 7-274లోని 629.41 చదరపు మీటర్లలో వాణిజ్య భవనం నిర్మించడానికి సర్వే నంబర్ 20 35 ఎల్పీ నంబర్ 100/39- 40లో ప్లాన్ దాఖలు చేశారు. ప్రధాన రోడ్డు పక్కన నిర్మాణం జరుగుతుండటంతో 53.4 చదరపు మీటర్లు, 576.01 చదరపు మీటర్లు భవన నిర్మాణానికి అనుమతులు ఇచ్చారు. కాగా ఈ భవనం నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతోందని అదే ప్రాంతంలో ఉన్న కుంటాల లలితమ్మ హైకోర్టును ఆశ్రయించారు. నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న భవన నిర్మాణం పనులు ఆపాలని ఆమె హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న భవన నిర్మాణాన్ని కూల్చివేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. హైకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా కార్పొరేషన్ ప్లానింగ్ విభాగం ఛార్జిషీట్ దాఖలు చేసి, బిల్డింగ్ కూల్చివేతలు చేపట్టకుండా ఉండిపోయింది. పిటీషనర్‌కు ఈ విధంగానే ఎండార్స్‌మెంట్ ఇచ్చారు. అధికారులు ఇచ్చిన ఎండార్స్‌మెంట్‌పై అసంతృప్తి వ్యక్తం చేస్తూ పిటిషనర్ జులై 25వ తేదీన ఈ విషయాన్ని మళ్లీ హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కార్పొరేషన్ అధికారులు తీసుకున్న ఛార్జిషీట్ నిర్ణయంపై హైకోర్టు బెంచ్ ఆగ్రహం వ్యక్తం చేసింది. బిల్డింగ్ కూల్చి వేయకుండా ఛార్జిషీట్ ఎందుకు ఫైల్ చేశారో చెప్పాలని ప్రశ్నించారు. హైకోర్టు ఆదేశాలను బేఖాతరు చేసిన కమిషనర్‌పై కోర్టు ధిక్కరణ చర్యలు ఎందుకు చేపట్టరాదో చెప్పాలంటూ ప్రశ్నించింది. హైకోర్టు ఆగ్రహంతో కార్పొరేషన్ సంబంధిత అధికారుల్లో అలజడి మొదలైంది. కోర్టు ఉత్తర్వులకు విరుద్ధంగా వ్యవహరించిన ఉద్యోగి ప్రస్తుతం సెలవులో ఉన్నట్లు తెలుస్తోంది. భవనాన్ని కూల్చకుండా ఛార్జిషీట్ ఎందుకు వేశారన్న విషయంపై సెలవులో ఉన్న ఉద్యోగితో కార్పొరేషన్ ఉన్నతాధికారులు మాట్లాడి వివరాలు సేకరించే ప్రయత్నం చేస్తున్నారు. ఇదే సమయంలో భవన నిర్మాణం చేపట్టిన వారికి కార్పొరేషన్ సిబ్బంది శనివారం నాడు ఎండార్స్‌మెంట్ ఇచ్చే చర్యలు చేపట్టారు. భవన నిర్మాణం విషయంలో హైకోర్టుకు వివరణ ఇచ్చేందుకు టౌన్ ప్లానింగ్ అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. హైకోర్టు తదుపరి చర్యలు ఎలా ఉంటాయో అన్న అంశం సంబంధిత అధికారులను కలవరపెడుతోంది.

కుల్గాంలో యాంటీ టెర్రర్ ఆపరేషన్‌లో నిమగ్నమైన సిఆర్‌పిఎఫ్ బలగాలు (ఫైల్)

కుల్గాంలో ఎన్‌కౌంటర్

- ఉగ్రవాది హతం

శ్రీనగర్ : జమ్మూకాశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో శనివారం నాడు భద్రతా బలగాలకు, ఉగ్రవాదులకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ కాల్పుల్లో ఒక ఉగ్రవాది చనిపోయినట్లు అధికారులు తెలిపారు. దక్షిణ కాశ్మీర్‌లో కుల్గాంలోని అఖల్ అటవీ ప్రాంతంలో ఉగ్రవాదులు సంచరిస్తున్నారన్న సమాచారంతో శుక్రవారం సాయంత్రం నుంచి భద్రతా బలగాలు ఉగ్రవాద నిరోధక ఆపరేషన్‌ను చేపట్టాయని, ఈ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని, ఇప్పటి వరకు ఒక ఉగ్రవాదిని బలగాలు మట్టుబెట్టాయని సైన్యానికి చెందిన చినార్ కార్ప్స్ విభాగం శనివారం సాయంత్రం సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసింది. ఈ ఆపరేషన్‌లో కేంద్ర రిజర్వు పోలీసు బలగాలు (సిఆర్‌పిఎఫ్), రాష్ట్రానికి చెందిన స్పెషల్ ఆపరేషన్స్ గ్రూపు (ఎస్‌ఒజి) బలగాలు పాల్గొన్నట్లు పోలీసు అధికారులు మరో ప్రకటనలో తెలిపాయి. వారం రోజుల్లో ఇది మూడో ఎన్‌కౌంటర్ కాగా ఇప్పటి వరకు పహల్గాం ఉగ్రవాద దాడిలో పాల్గొన్న ముష్కరులతో సహా ఆరుగురు ఉగ్రవాదులను బలగాలు హతమొందించాయి.

సెల్‌లో 53 మందితో నన్స్‌ను నిర్బంధించారు

- సిపిఎం ఎంపీ జాన్ బ్రిట్టాస్

బిలాస్‌పూర్ : ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్ సెంట్రల్ జైలు నుంచి కేరళ నన్స్ విడుదల కావడం పట్ల రాజ్యసభ సభ్యులు జాన్ బ్రిట్టాస్ (సిపిఎం), జోస్ కె మణి (కేరళ కాంగ్రెస్ – ఎం), పి సంతోష్ కుమార్ (సిపిఐ) హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జాన్ బ్రిట్టాస్ మాట్లాడుతూ కేరళకు చెందిన ఇద్దరు నన్స్ ఎంతో సహనంతో జైలు జీవితాన్ని అనుభవించారని తెలిపారు. కారాగారంలో 53 మంది ఖైదీలున్న గదిలో ఇద్దరు నన్స్‌ను నిర్బంధించారని ఆయన తెలిపారు. నన్స్ ఈ నిర్బంధాన్ని సహిస్తూ అసాధారణ ఓర్పును ప్రదర్శించారని తెలిపారు. ఇది మౌన నిరసనలో భాగమని చెప్పారు. ఇదే కేసుతో సంబంధమున్న ఒక గిరిజన యువకుడిని జైలు అధికారులు బెదిరించి నన్స్‌పై ఆరోపణలు చేయించారని ఎంపీ సంతోష్ కుమార్ చెప్పారు. నన్స్ తరపున కోర్టులో వాదనలు వినిపించిన న్యాయవాది గోపకుమార్ మీడియాతో మాట్లాడుతూ.. దాదాపు ఐదు షరతులతో కూడిన బెయిల్‌ను కోర్టు నన్స్‌కు మంజూరు చేసిందని తెలిపారు. దీనిని ఎన్ఐఏ తరపున వాదనలు వినిపించిన న్యాయవాది కూడా మీడియాకు వెల్లడించారు.

రైతును నిలబెడతా..

(మొదటి పేజీ తరువాయి)

మందికి లబ్ధి చేకూరనుందని అన్నారు. అన్న క్యాంటీన్‌ల ద్వారా పేదలకు రూ.5లకే అన్నం పెడుతుంటే గత ప్రభుత్వంలో ఎత్తేశారని తెలిపారు. పేదవాడికి అన్నంపెడితే తప్పేంటని ప్రశ్నించారు. ఓర్వకల్లులో డ్రోన్‌సిటీగా అభివృద్ధి చేసేందుకు ప్రయోగాలు జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆనందం కోసం, జీనవ ప్రమాణాలు పెంచేందుకు తాను కష్టపడుతున్నానన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే బిజెపితో పొత్తుపెట్టుకున్నామని సమర్థించుకున్నారు. ఆపరేషన్ సిందూర్ ఓగర్వ కారణమని పేర్కొన్నారు.

2027 డిసెంబరు నాటికి పోలవరం పూర్తి..

2027 డిసెంబరు నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామన్నారు. తాగునీరు, సాగునీరు, పరిశ్రమలకు నీటి కొరత లేకుండా చూసేందుకు నదుల అనుసంధానం చేపట్టామని తెలిపారు. ప్రకాశం జిల్లాలో వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను పూర్తి చేసి వచ్చే సీజన్‌కు కృష్ణా నది జలాలను అందిస్తామని ప్రకటించారు. జగన్ బెదిరింపులకు ఎవరూ భయపడరని, ఇక్కడ ఉండేది ఎన్‌సిబి అని అన్నారు. నేరస్తులను నేరస్తులుగానే చూస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, కె.అచ్చెన్నాయుడు, ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, టిడిపి దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి లలిత్‌సాగర్, టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ, పిడిసిసి బ్యాంకు చైర్మన్ డాక్టర్ సీతారామయ్య, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ రక్షణకు రాజ్యాంగమే ఆయుధం

- కాంగ్రెస్ 'న్యాయ సదస్సు'లో రాహుల్
- ఇసిపై మరోమారు ఫైర్

న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన వార్షిక న్యాయ సదస్సులో ప్రసంగిస్తున్న రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయాలని ప్రయత్నిస్తోందని, దీనిని పరిరక్షించుకోవడానికి మనమంతా కృషి చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసిసి) లీగల్ సెల్, మానవ హక్కులు, సమాచార చట్టం సెల్ ఆధ్వర్యంలో శనివారం ఇక్కడి విజ్ఞాన్ భవన్‌లో వార్షిక న్యాయ సదస్సు – 2025 నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జునఖర్గే, సీనియర్ నాయకులు అభిషేక్ సింఘ్వీ, ప్రియాంక గాంధీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షించే పోరాటంలో మనకున్న అతిపెద్ద ఆయుధం కూడా రాజ్యాంగమేనని అన్నారు. దేశానికి మూల చట్టమైన రాజ్యాంగాన్ని అర్థం చేసుకోవడం ద్వారానే ఈ పోరాటంలో విజయం సాధించగలమని ఆయన అన్నారు.

మరో 15 సీట్లు రాకపోయివుంటే..

ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం (సిఇసి)పైన రాహుల్ మరోమారు విరుచుకుపడ్డారు. మరో 15 సీట్లు రాకపోయివుంటే ప్రధానమంత్రి అయ్యేవారే కాదని తెలిపారు. 2014 నుంచి ఎన్నికల సంఘం తప్పుల మీద తప్పులు చేస్తూనేవుందని ఆయన ఆరోపించారు. దేశంలో ఎన్నికల వ్యవస్థ పూర్తిగా కూలిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. 2014 నుంచి ఏదో తప్పు జరుగుతూనేవుందన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోడీ చాలా తక్కువ మెజారిటీతో మూడోసారి ప్రధానిగా గెలుపొందారని పేర్కొన్నారు. మరో 15 సీట్లు రాకపోయుంటే మోడీ ప్రధాని కాకపోయేవారని తెలిపారు. బిజెపికి ప్రయోజనం చేకూర్చడానికి ఎన్నికల సంఘం ఓట్ల దొంగతనంలో పాలుపంచుకుందని తన ఆరోపణలను పునరుద్ఘాటించారు. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల పైనా తనకు అనుమానాలు ఉన్నాయని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో అవకతవకలపై తాము దర్యాప్తు చేస్తున్న సమయంలో ఓ నియోజకవర్గ ఓటరు జాబితాలో 6.5 లక్షల మంది ఓటర్లలో 1.5 లక్షల మంది నకిలీ ఓటర్లు ఉన్నట్లు తేలిందని రాహుల్ వెల్లడించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లోనూ రిగ్గింగ్ జరిగిందని పునరుద్ఘాటించారు. ఎన్నికల దుర్వినియోగానికి సంబంధించిన అన్ని ఆధారాలు తమవద్ద ఉన్నాయని.. లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ ఎలా జరిగిందనే విషయాన్ని త్వరలోనే తాము ప్రజల ముందు నిరూపిస్తామని పేర్కొన్నారు. తాము బయటపెట్టే నిజంతో ఇసి పునాదులు కదిలిపోతాయన్నారు. ఓట్ల కుంభకోణంలో పాల్గొన్న ఎన్నికల కమిషన్ అధికారులు పదవీవిరమణ చేసినా కూడా వారిని వదలమని హెచ్చరించారు. శుక్రవారం జరిగిన ఓ కార్యక్రమంలో రాహుల్ మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్‌పై విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. బిజెపి కోసం ఇసి ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపించిన ఆయన.. దాన్ని రుజువు చేసేందుకు తమవద్ద అణుబాంబు లాంటి ఆధారాలున్నాయని పేర్కొన్న సంగతి విదితమే. అయితే రాహుల్ ఆరోపణలు నిరాధారమైనవని ఎన్నికల సంఘం ప్రకటించింది. రాహుల్ లాంటి వారు చేస్తోన్న బాధ్యతారాహిత్య వ్యాఖ్యలను పట్టించుకోనక్కర్లేదని తెలిపింది.

పూణేలో చెలరేగిన మత ఉద్రిక్తతలు

- వాట్సాప్ స్టేటస్‌పై రేగిన హింస, ఘర్షణలు

పూణేలోని యావత్ గ్రామంలో అల్లరి మూకల దాడిలో ధ్వంసమైన నిర్మాణం

పూణే : మహారాష్ట్రలోని పూణే జిల్లాలోని యావత్ గ్రామంలో శుక్రవారం మతపరమైన ఉద్రిక్తతలు చెలరేగాయి. సోషల్ మీడియా పోస్టుపై చెలరేగిన హింస నేపథ్యంలో ఈ పరిస్థితులు నెలకొన్నాయి. మధ్యప్రదేశ్‌లోని అత్యాచార సంఘటనపై వాట్సాప్ స్టేటస్‌లో పెట్టిన పోస్టు బాగా వైరల్ అయింది. ఒక మతపరమైన గ్రూపును ఉద్దేశించి పెట్టినట్లుగా ఆ పోస్టు వుండడంతో వెంటనే రెండు కమ్యూనిటీల మధ్య ఘర్షణలు చెలరేగాయి. ఒకరిపై ఒకరు రాళ్లు విసురుకున్నారు. వాహనాలు ధ్వంసం చేశారు. ప్రార్థన స్థలంపై దాడి చేశారు. ఒక బేకరీని కూడా ధ్వంసం చేశారు. ఈ ఘటనకు సంబంధించి దాదాపు 500 మందిపై నాలుగు కేసులు నమోదు చేశారు. వీరిలో 17 మందిని పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు అయినవారిలో ఉద్రిక్తతలకు దారితీసిన సోషల్ మీడియా క్రియేటర్ కూడా ఉన్నారు. అకస్మాత్తుగా ఈ పరిస్థితి ఉత్పన్నమైందని, దాంతో అల్లరిమూకల హింస, దాడులను నివారించేందుకు చర్యలు తీసుకున్నామని ప్రత్యేక ఐజి సునీల్ ఫూలారి తెలిపారు. వెంటనే ఆ గ్రామంలో ఆంక్షలు విధించిన పోలీసులు, పరిస్థితులను అదుపులోకి తీసుకురావడానికి ఎస్‌ఆర్‌పిఎఫ్ బలగాలతో సహా అదనపు బలగాలను కూడా మోహరించారు.

కొద్ది రోజుల క్రితమే (జులై 26న) ఈ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజు విగ్రహాన్ని అవమానించారనే కారణంతో అశాంతి నెలకొంది. శివాజీని అవమానించడం వెనుక పెద్ద కుట్ర వుందని వెంటనే బంగ్లాదేశీయులను, రోహింగ్యాలు వంటి విదేశీయులెవరైనా వుంటే వారిని ఏరిపారేయడానికి గాలింపు చర్యలు చేపట్టాలంటూ బిజెపి ఎంపి గోపిచంద్ పదాల్కర్ ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ పిలుపునిచ్చారు. దాంతో ఉద్రిక్తతలు మరింత పెచ్చరిల్లాయి. ఆ సంఘటన తర్వాత గ్రామం ప్రశాంతంగానే వుంది. తాజా సంఘటనతో మళ్లీ ఉద్రిక్తతలు రేగినా ప్రస్తుతం పరిస్థితులు అదుపులోనే వున్నాయని పోలీసులు తెలిపారు.

బనకచర్లకు తెలంగాణ వ్యతిరేకం

- లోకేష్ వ్యాఖ్యలకు ఖండిస్తున్నాం : మంత్రి ఉత్తమ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని ఆ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. అన్ని రకాలుగా ఈ ప్రాజెక్టు సమర్థనీయం కాదన్నారు. శనివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మీడియాతో ఆయన చిట్‌చాట్ చేశారు. బనకచర్లపై ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యలను ఖండించారు. బనకచర్ల ప్రతిపాదిత ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ కేంద్ర మంత్రులు సిఆర్ పాటిల్, నిర్మలా సీతారామన్, జలసంఘం చైర్మన్‌కు లేఖలు రాసినట్టు వివరించారు. ఈ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వ విధానం స్పష్టంగా ఉందని అభిప్రాయపడ్డారు. బనకచర్లను అడ్డుకునేందుకు ఎలాంటి పోరాటానికైనా తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని వ్యాఖ్యానించారు. కేంద్రంలోని బిజెపి సర్కారుతో పొత్తు ఉందని లోకేష్ ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇది ప్రజాస్వామ దేశమని, పొత్తు ఉందని అడ్డగోలుగా మాట్లాడరాదని హితవు పలికారు. పోలవరం-బనకచర్ల న్యాయసమ్మతం కాదనీ, అక్రమ ప్రాజెక్టు అని అభిప్రాయపడ్డారు.

ఆర్థిక దిగ్బంధాన్ని అధిగమించి

ఆహార భద్రతలో వెనిజులా ప్రగతి

- తగ్గిన పోషకాహార లోపం

పేద ప్రజలకు పంపిణీ చేసేందుకు సిద్ధం చేసిన ప్రత్యేక ఆహార కిట్లు

కారకస్ : అమెరికా ఆర్థిక దిగ్బంధాన్ని కొనసాగిస్తూ వివిధ రూపాల్లో ఆటంకాలు సృష్టిస్తున్నా..ఆ ప్రతిబంధకాలన్నిటినీ అధిగమిస్తూ వెనిజులా ప్రగతి బాటలో పయణిస్తోంది. ఆహార భద్రత రంగంలో వెనిజులా గణనీయమైన ప్రగతిని నమోదు చేసిందని ఐక్యరాజ్య సమితి ఆహార, వ్యవసాయ సంస్థ (ఎఫ్ఎఒ) గురువారం విడుదల చేసిన నివేదికలో కొనియాడింది. ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక ఆహార భద్రత కార్యాక్రమాల ఫలితంగా పోషకాహార లోపంతో బాధపడేవారి శాతం గణనీయంగా 11.7 పర్సంటేజ్ పాయింట్లు తగ్గిందని ఎఫ్ఎఒ పేర్కొంది. అమెరికా ఆ దేశంపై ఆర్థిక దిగ్బంధాన్ని కొనసాగిస్తున్నప్పటికీ ఈ ప్రగతి సాధ్యమైంది. కేవలం మూడేళ్లలోనే పోషకాహార లోపం సూచీ వ్యాప్తి (పిఒయు) గణనీయంగా తగ్గించేలా చర్యలు చేపట్టింది. 17.6 శాతం నుండి 5.9 శాతానికి తగ్గింది. దేశ ప్రజల పోషకాహారం పరిస్థితి బాగా మెరుగుపడినట్లు దీంతో తెలుస్తోంది.

2016, 2024 మధ్య వెనిజులా ప్రభుత్వం అమలు చేసిన విధానం ఈ పరిస్థితికి ప్రధాన కారణంగా వుంది. ఆహార లభ్యతను 500 శాతానికి పైగా పెంచారు. రోజుకు ఒకో వ్యక్తికి 1378 గ్రాముల పోషకాహారం అందేలా చూశారు. ఇది అంతర్జాతీయ సగటుకు చాలా దగ్గరగా వుంది. ప్రభుత్వం సాధించిన ఈ ఘనతకు చారిత్రక పునాది హ్యూగో చావెజ్ హయాంలో పడింది. ఆకలిని రూపుమాపడం ప్రభుత్వ ప్రాధాన్యతగా మారింది. ఆ సమయంలో అనుసరించిన విధానాలు అంతర్జాతీయ ఆకలి మ్యాప్ నుండి వెనిజులాను తొలగించేలా చేశాయి. అయితే తొమ్మిదేళ్ల తర్వాత అమెరికా దాని మిత్రపక్షాలు ఏకపక్షంగా అమలు చేసిన ఆంక్షలు మళ్లీ ఆ సమస్యను తెరపైకి వచ్చేలా చేయడంతో ఇటీవలి కాలంలో ప్రభుత్వం దానిపై దృష్టి సారించి విజయాన్ని సాధించింది.

కొలంబియా మాజీ అధ్యక్షుడికి

12 ఏళ్ళ పాటు గృహ నిర్బంధం !

బొగొటా : కొలంబియా మాజీ అధ్యక్షుడు అల్వారొ యురిబ్‌కు 12 ఏళ్ళ గృహ నిర్బంధం శిక్ష విధించారు. విధానపరమైన మోసాలకు పాల్పడినందుకు, సాక్షులను తారుమారు చేసినందుకు కోర్టు ఆయనను దోషిగా నిర్ధారించింది. దేశ చరిత్రలో క్రిమినల్ కేసులో దోషిగా తేలిన మొదటి మాజీ దేశాధ్యక్షుడు యురిబ్. తన శిక్షా కాలాన్నంతా ఆయన రియోనెగ్రోలోని నివాసంలో అనుభవించాలని న్యాయమూర్తి శాండ్రా హెరెదియా ఆదేశాలు జారీ చేశారు. ఎనిమిదేళ్లపాటు ఆయన ప్రభుత్వ పదవులను చేపట్టకుండా నిషేధం కూడా విధించారు. దాదాపుగా 340 కోట్ల కొలంబియన్ పెసోలు (దాదాపు 8,25,000అమెరికన్ డాలర్లు) జరిమానా విధించారు.

2012 నాటి కేసులో యురిబ్ దోషిగా తేలారు. మాజీ పారా మిలటరీల సాక్ష్యాధారాలను సెనెటర్ ఇవాన్ సెపెడా తారుమారు చేశారంటూ యురిబ్ ఆరోపణలు చేసినా కొలంబియా సుప్రీం కోర్టు వాటిని కొట్టిపారేసింది. 2018లో దర్యాప్తు ప్రారంభించింది.

2002 నుండి 2010 వరకు కొలంబియాకు నేతృత్వం వహించిన యురిబ్ ఈతీర్పుపై అప్పీల్ చేయడానికి సిద్ధమవుతున్నారు. దశాబ్ద కాలం పాటు దర్యాప్తులు, నెలల తరబడి విచారణలు సాగిన అనంతరం కోర్టు రూలింగ్ వెలువడింది.

శభాష్ చైనా !

- ప్రపంచ అనిశ్చిత పరిస్థితుల్లోనూ సుస్థిరాభివృద్ధి
- గతేడాదితో పోలిస్తే 6.4 శాతం పెరిగిన పారిశ్రామిక వృద్ధి
- బ్రిటీష్ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రశంసలు

లండన్ : అమెరికాను తిరిగి 'గొప్ప దేశం'గా తీర్చిదిద్దేందుకు అంటూ ప్రపంచ దేశాలన్నింటిపై సుంకాల పెంపుతో అక్కసు వెళ్లగక్కుతున్న డొనాల్డ్ ట్రంప్ విధానాలను ఒకవైపు..వివిధ కారణాలను బూచిగా చూపి ఆర్థిక ఆంక్షలు మరోవైపు..నయా ఆర్థిక విధానాల ఫలితంగా వర్ధమాన దేశాల్లో ప్రజల కొనుగోలు శక్తి పడిపోయి మొత్తం ప్రపంచవ్యాప్తంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్న సంగతి విదితమే. అయితే ఈ ప్రతికూల పరిస్థితుల్లోనూ చైనా సుస్థిరాభివృద్ధి దిశగా ప్రగతి బాటలో పయణిస్తోందని బ్రిటీష్ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రశంసలు కురిపించింది. ఆ సంస్థకు చెందిన అంతర్జాతీయ వాణిజ్య విభాగ డైరెక్టర్ స్టీవెన్ లించ్ ఒక మీడియా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో చైనా వృద్ధిపై విశ్లేషించారు. అంతర్జాతీయంగా అనిశ్చితులు నెలకొన్నా చైనా ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా వుందని ఆయన వ్యాఖ్యానించారు. టారిఫ్ వివాదాలు, భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు, సరఫరా చెయిన్‌లో అంతరాయాలు వంటి అనేకానేక అనిశ్చితులు ప్రపంచవ్యాప్తంగా నెలకొన్నాయని, ఇటువంటి పరిస్థితుల్లో కూడా చైనా ఆర్థిక వ్యవస్థ ఎంత బలంగా, పటిష్టంగా వుందో నిరూపితమైందని స్టీవెన్ లించ్ పేర్కొన్నారు. ఈ ఏడాది మొదటి అర్ధభాగంలో చైనా ఆర్థిక వ్యవస్థ 5.3శాతం అభివృద్ధి చెందింది. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే ఈ ఏడాది పారిశ్రామిక ఉత్పత్తి 6.4శాతం మేరా పెరిగింది. పరికరాల తయారీ రంగం, హైటెక్ తయారీ రంగం కూడా సత్వర అభివృద్ధిని నమోదు చేశాయి. ఈ గణాంకాలు నిస్సందేహంగా ఆకట్టుకుంటున్నాయని లించ్ వ్యాఖ్యానించారు. వీటన్నింటిని చూస్తే చైనా ఆర్థిక వ్యవస్థ చాలా డైనమిక్‌గా వుందని, ఇది వ్యూహాత్మకంగా నడిచే ఆర్థిక వ్యవస్థ అని అర్థమవుతోందని అన్నారు.

అంతర్జాతీయంగా సరఫరా గొలుసులో అంతరాయాలు కలిగినా, అమెరికా టారిఫ్‌లతో ఇబ్బందులెదురైనా వీటన్నింటినీ తట్టుకుని, ఈ ఒత్తిళ్లను విజయవంతంగా ఎదుర్కొని చైనా ఈ ఘనతను సాధించిందన్నారు. అంతర్జాతీయంగా ఎన్ని ఒడిదుడుకులెదురైనా తట్టుకుని నిలబడే సామర్థ్యం చైనా ఆర్థిక వ్యవస్థ స్వంతమని దీంతో నిరూపితమైందన్నారు.

భౌగోళికంగా,రాజకీయంగా ఘర్షణలు పెరుగుతున్న నేపథ్యంలో కొన్ని దేశాలు కట్టుదిట్టమైన రీతిలో రక్షణ చర్యలు తీసుకుంటూ వస్తున్నాయి. కానీ చైనా మాత్రం ఇతర దేశాలతో సహకరించుకుంటూ ముందుకు సాగుతోందన్నారు. చైనా గురించి బ్రిటీష్ పారిశ్రామిక రంగం తన దృక్పథాన్ని మార్చుకోవాలని లించ్ అభిప్రాయపడ్డారు.

ఒకవైపు కరువు, మరోవైపు హింస

- మధ్యలో నలుగుతున్న గాజా ప్రజానీకం

గాజా : ఇజ్రాయిల్ యుద్ధోన్మాద ఫలితంగా పూర్తి స్థాయిలో క్షామం బారిన పడే ప్రమాదం అంచున గాజా వుంది. తీవ్రమైన పోషకాహార లోపంతో పాటూ పేలవమైన పారిశుధ్యం, ఆరోగ్య సంరక్షణా వ్యవస్థలు కుప్పకూలడం, మెరుగైన వైద్య సేవలు కరువవడం కారణంగా గాజాలో అత్యంత అధ్వాన్నమైన పరిస్థితులు నెలకొన్నాయని ఆరోగ్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. దీనికి తోడు ఇటీవల మానవతా సాయం కేంద్రాల వద్ద చోటు చేసుకుంటున్న హింస, దాడుల ఘటనలు ఉధృతమవుతున్న నేపథ్యంలో ఈ సహాయక చర్యలపై పరిశీలన కూడా పెరిగింది. ఒకవైపు ఘర్షణలకు విరామం ఇవ్వడానికి ఇజ్రాయిల్ ప్రయత్నించడం లేదు. మరోవైపు అందుతున్న సాయం ఏమాత్రమూ సరిపోవడం లేదు. ఈ పరిస్థితుల్లో యుద్ధంతో అతలాకుతలమవుతున్న గాజాలో అందాల్సిన స్థాయిలో సాయం అందడం లేదని సహాయ గ్రూపులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

శనివారం తాజాగా జరిగినదాడుల్లో 12మందికి పైగా మరణించారని గాజా ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. వీరిలో 8మంది ఆహారం కోసం వెళ్ళి మృత్యువాత పడినవారే. ఇటువంటి దృశ్యాలు గాజాలో ఈ మధ్య కాలంలో సర్వసాధారణంగా మారాయి. ఆహారం కోసం అత్యంత ప్రతికూలమైన, ప్రమాదకరమైన పరిస్థితులను ప్రజలు ఎదుర్కొంటున్నారని యాహియా యూసఫ్ అన్నారు. శనివారం గాజా హ్యూమానిటేరియన్ ఫౌండేషన్ (జిహెచ్‌ఎఫ్) ఆహార పంపిణీ కేంద్రం వద్ద ఆయన వున్నారు. గాయపడిన పలువురిని తరలించడంలో సహాయపడ్డారు. ఇంకా చాలామంది నెత్తురోడుతూ నేలపై పడివున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

కాగా ఇలాంటి ఘటనలేవీ తమ కేంద్రాల వద్ద కానీ సమీపంలోగానీ జరగలేదంటూ జిహెచ్‌ఎఫ్ వాటిని కొట్టిపారేసింది. తమ కేంద్రాల వద్ద ఏమీ జరగలేదని స్పష్టం చేసింది. ఇజ్రాయిల్‌లో అమెరికా రాయబారి మైక్ హకాబి జిహెచ్‌ఎఫ్ కేంద్రాలను సందర్శించి, ఆ ఆపరేషన్‌ను అద్భుతమైనది అంటూ ప్రశంసలు కురిపించారు. ఆ మరుసటి రోజే దాడులు జరిగాయి. ఆహార సాయం సురక్షితంగా, స్థిరంగా అందేలా నిర్దిష్టంగా చర్యలు తీసుకోని పక్షంలో గాజా ప్రజలు అటు కరువు కాటకాలు, ఇటు దాడులు, హింస మధ్య నలిగిపోవడం ఖాయమని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ప్రజల ప్రియతమ నేత విఎస్ అచ్యుతానందన్ సంతాప సభలో ప్రసంగిస్తున్న కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్

రెడ్ సెల్యూట్ విఎస్

- కేరళ రాష్ట్ర కమిటీ ఘన నివాళి

తిరువనంతపురం : కమ్యూనిస్టు యోధుడు, కేరళ మాజీ ముఖ్యమంత్రి విఎస్ అచ్యుతానందన్‌కు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ ఘన నివాళు లర్పించింది. తిరువనంతపురంలో శనివారం నాడు కామ్రేడ్ విఎస్ సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, ముఖ్యమంత్రి పినరయి విజయన్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎంవి గోవిందన్ మాస్టరుతో పాటు వివిధ పార్టీల నేతలు, పలువురు ప్రముఖులు హాజరయ్యారు. అచ్యుతానందన్‌తో తమకున్న ఉద్యమ నేపథ్యాన్ని ఈ సందర్భంగా స్మరించుకొని ఆయనకు ఘన నివాళులర్పించారు.

ప్రముఖ సాహితీ విమర్శకులు ప్రొఫెసర్ ఎంకె సాను ఇకలేరు

కొచ్చి : ప్రముఖ రచయిత, సాహితీ విమర్శకులు ప్రొఫెసర్ ఎంకె సాను (98) శనివారం మృతి చెందారు. ఇటీవల అస్వస్థతకు గురైన ఆయన ఒక ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం 5.35 గంటలకు తుది శ్వాస విడిచారు. సాను మృతి పట్ల ముఖ్యమంత్రి పినరయి విజయన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కేరళ సాంస్కృతిక ఉద్యమానికి సాను చేసిన సేవలను ఈ సందర్భంగా విజయన్ కొనియాడారు. కాగా ప్రజాసందర్శనార్థం సాను భౌతికకాయాన్ని ఆదివారం ఉదయం 10 గంటలకు ఎర్నాకులం టౌన్‌హాల్‌కు తరలిస్తారు. అనంతరం అదే రోజు సాయంత్రం 5 గంటలకు అంత్యక్రియలు నిర్వహించనున్నారు. వృత్తిరీత్యా ఉపాధ్యాయులైన ఎంకె సాను 70కి పైగా పుస్తకాలు రచించారు. వీటిలో సాహితీ విమర్శ, పిల్లల సాహిత్యం, పర్యాటక రచనలు, జీవితగాథలు ఉన్నాయి. విద్యార్థి ఉద్యమాల కంచుకోట అయిన కొచ్చిలోని మహారాజా కళాశాలలో మలయాళ లెక్చరర్‌గా చాలా కాలం పనిచేశారు. ఆయన విద్యార్థుల్లో ప్రముఖ సినీ నటులు మమ్ముటి సహా అనేక మంది ఉన్నారు. వామపక్ష సిద్ధాంతాలను అమితంగా ప్రేమించే ఆయన తనకు రాజకీయాలు సరిపడవని చెప్పేవారు. ప్రఖ్యాత సామాజిక వేత్త శ్రీ నారాయణ గురు ఉపన్యాసాల ప్రభావితుడైన సాను ..అణగారిన ప్రజల పక్షాన తన కలాన్ని ఝులిపించేవారు. వామపక్షాల మద్దతులో 1987లో స్వతంత్ర అభ్యర్థిగా ఆయన ఎర్నాకులం నుంచి శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత రాజకీయాల నుంచి దూరంగా ఉంటూవచ్చారు.

ప్రసార మాధ్యమాలపై ట్రంప్ ప్రతాపం

ఆందోళన చేస్తున్న ఉద్యోగులు

వాషింగ్టన్ : విదేశాలకు మానవతా సాయం అందిస్తున్న యూఎస్ ఎయిడ్ సంస్థను మూసేసిన అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ ఈసారి తన ప్రతాపాన్ని కార్పొరేషన్ ఆఫ్ పబ్లిక్ బ్రాడ్‌కాస్టింగ్ (సిపిబి) సంస్థపై చూపించారు. ఇది లాభాపేక్ష లేని సంస్థ. ఫెడరల్ నిధులను దేశంలోని ప్రభుత్వ రేడియో, టీవీ కేంద్రాలకు పంపిణీ చేస్తుంటుంది. అయితే ట్రంప్ తన నిధులలో కోత పెట్టడంతో సంస్థను మూసివేయబోతున్నట్లు సీపీబీ ప్రకటించింది.తనకు అందజేస్తున్న నిధులలో సుమారు 1.1 బిలియన్ డాలర్లు కోత పెట్టడంతో కార్యకలాపాలను నిలిపివేయడం మినహా మరో దారి లేదని ఆ సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. 'సిపిబికి ఎప్పటి మాదిరిగానే నిధులు అందజేయాలంటూ లక్షలాది మంది అమెరికన్లు ప్రతినిధి సభకు లేఖలు రాసినా, అభ్యర్థనలు పంపినా, మొరపెట్టుకున్నా ప్రయోజనం లేకుండా పోయింది. మా కార్యకలాపాలను మూసివేసుకోవడం మినహా మరో దారి లేదు. ఇది వాస్తవం' అని సంస్థ అధ్యక్షులు పాట్రిసియా హర్రిసన్ తెలిపారు. సిబ్బందికి తగ్గించుకుంటున్నామని, మరో ఆరు నెలల పాటు మాత్రమే కార్యకలాపాలు నడిపిస్తామని ఆయన చెప్పారు. సిబ్బందిలో ఎక్కువ మంది సెప్టెంబర్ 30న విధుల నుంచి వైదొలుగుతారని, కేవలం కొద్ది మంది మాత్రమే వచ్చే సంవత్సరం జనవరి వరకూ ఉంటారని వివరించారు. ట్రంప్ ప్రభుత్వం రెండు కార్యనిర్వాహక చర్యల ద్వారా సిపిబి సంస్థకు గత నెలలో సమాధి కట్టింది.

గతంలో నిధుల విడుదలకు జారీ చేసిన ఆదేశాలను ప్రభుత్వం ఓ చట్టం ద్వారా రద్దు చేసింది. అంతకుముందు సెనెట్ ఈ బిల్లును 51–48 ఓట్లతో ఆమోదించింది. ప్రతినిధుల సభ కూడా 216–213 ఓట్లతో ఆమోదం తెలిపింది. అమెరికా చరిత్రలో గత ఐదు దశాబ్దాల కాలంలో ఇలా జరగడం ఇదే మొదటిసారి. నేషనల్ పబ్లిక్ రేడియో (ఎన్‌పిఆర్), పబ్లిక్ బ్రాడ్‌కాస్టింగ్ సర్వీస్ (పిబిఎస్) వార్తా సంస్థలు వామపక్షాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని ట్రంప్, ఆయన మిత్రులు ఎప్పటి నుంచో ఆరోపిస్తున్నారు. ఎన్‌పిఆర్‌కు 4.3 కోట్ల మంది శ్రోతలు ఉన్నారు. పిబిఎస్ తన టీవీ కార్యక్రమాల ద్వారా ఏటా 13 కోట్ల మందిని చేరుతోంది.

జనసేన ఎంపి బాలశౌరి పిఎ మోసం

(మొదటి పేజీ తరువాయి)

స్టేషన్‌కు వెళ్లి అక్కడే తేల్చుకోండని సమాధానం ఇచ్చారు. దీంతో, బాధితులు మీడియాను ఆశ్రయించారు. ఎంపి ఇంటి ముందు ఆందోళనకు దిగారు. గోపాల్ కోటి రూపాయలకు పైగా వసూలు చేసినట్టు బాధితులు చెప్తున్నారు.

ఈ నేపథ్యంలో గోపాల్‌పై చిలకలపూడి పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. ఉద్యోగాల పేరుతో నకిలీ ఆఫర్ లెటర్లను సృష్టించి సుమారు రూ.50 లక్షలు వసూలు చేసినట్టు పోలీసులు తెలిపారు. బాధితుడు అబ్దుల్ మజీద్ ఫిర్యాదు మేరకు గోపాల్‌పై 147/2025, 318 (4), 336 (3), 338, 340 (2) సెక్షన్ల కింద కేసు నమోదు చేశామని, విచారణ కొనసాగుతోందని చిలకలపూడి సిఐ షేక్ అబ్దుల్ నబీ తెలిపారు. నిరుద్యోగ యువత ఇటువంటి నకిలీ ఉద్యోగాల మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఎసిబికి ఎదురుదెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

ఇన్వెస్టిగేషన్ యూనిట్ ఆఫీసును పోలీస్ స్టేషన్‌గా 2022 సెప్టెంబరు 14న నోటిఫై చేస్తూ గెజిట్ నోటిఫికేషన్ వెలువడిందని గుర్తు చేసింది. అంతకు ముందు విజయవాడలోని సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ యూనిట్ ఆఫీసులో కేసులు నమోదు చేయడం చట్ట వ్యతిరేకమని వెల్లడించింది. ఎసిబి పోలీస్ స్టేషన్ హోదా లేని ప్రాంతంలో ఎఫ్ఐఆర్‌లను నమోదు చేయడం చెల్లదని తేల్చి చెప్పింది. అలా నమోదు చేసిన కేసులకు చట్టబద్ధత ఉండదని పేర్కొంది. కాబట్టి 2016 నుంచి 2021 మధ్య నమోదు చేసిన 15 కేసులను రద్దు చేస్తున్నట్లు కీలక తీర్పు వెలువరించింది.

భారత్‌పై ట్రంప్ సుంకాలు..

(మొదటి పేజీ తరువాయి)

చైర్మన్ సుధీర్ సేఖ్రీ ఆందోళన వ్యక్తం చేశారు. 'అధిక టారిఫ్‌లతో మా పరిశ్రమకు భారీ ఎదురుదెబ్బ. ఎగుమతిదారులు ఖర్చు తగ్గించి ఫ్యాక్టరీలను నడపాల్సి ఉంటుంది. లేకపోతే ఉద్యోగ కోతలు తప్పవు" అని అన్నారు. అమెరికా చర్యలతో ఎగుమతిదారులు కొత్త మార్కెట్లను అన్వేషించాల్సి వస్తుందని కాన్పూర్‌కు చెందిన గ్రోమోర్ ఇంటర్నేషనల్ ఎమ్‌డి యద్వేంద్ర సింగ్ సచాన్ పేర్కొన్నారు. అధిక సుంకాల వల్ల తమ రెండు ప్రధాన అమెరికా కస్టమర్లు ధర తగ్గింపును డిమాండ్ చేస్తున్నాయని, రాబోయే ఆరు నెలలు కష్టంగా ఉండొచ్చని కనోడియా గ్లోబల్ డైరెక్టర్ అశిష్ కనోడియా అన్నారు. 'మనకు ఇతర దేశాల కంటే దారుణమైన ఒప్పందం కుదిరింది." అని జెమ్ అండ్ జ్యువెలరీ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సబ్యసాచి రే ఆందోళన వ్యక్తం చేశారు.

జీవన సారథ్యం

ఆత్మవిశ్వాసం సడలితే ఓటమి ప్రారంభమైనట్లే..

మీ కోసం

ఇడ్లీ, దోశల పిండి పొంగకుండా ఉండాలంటే ఆ పిండి మధ్యలో గాజు గ్లాసును బోర్లించాలి.

ఆశాదీపం

రామాపురం అనే చిన్న పల్లెటూరిలో, కష్టపడి పనిచేసే రాముడు అనే రైతు ఉన్నాడు. అతని ఊరికి నీటి సమస్య ఉంది. అక్కడి పంట నేలంతా వర్షాలు సరిగా కురవక, ఎండిపోయి బీటలు వారేది. పొలాలు పచ్చబడక, రైతులు కన్నీరు పెట్టేవారు.

రాముడికి శుభోద్ అనే పదేళ్ల కొడుకు ఉన్నాడు. శుభోద్ చిన్నవాడే అయినా, ఊరి కష్టాన్ని అర్థం చేసుకునేంత సున్నితమైన మనసున్నవాడు. వర్షం పడినప్పుడల్లా, ఇంటి పైకప్పుల నుంచి కారిపోయే నీటిని చూసి, 'అయ్యో, ఇంత నీరు వృథాగా పోతోందే!' అని బాధపడేవాడు.

ఒక రోజు ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. తన పెంకుటింటి పైనుండి నీరు పెద్ద ధారల్లా కిందకు దూకుతోంది. శుభోద్ ఆ ధారను చూస్తూ ఉండగా, మెరుపులాంటి ఆలోచన ఒకటి అతని మదిలో మెరిసింది. వెంటనే తండ్రి దగ్గరికి వెళ్లి 'నాన్నా! మన ఇంటి పైకప్పు మీద పడే వర్షపు నీటిని ఒక గుంట తవ్వి అందులో నిల్వ పెట్టుకుంటే బాగుంటుంది కదా?' అని చెప్పాడు.

మరుసటి రోజే, తండ్రీకొడుకులు ఇద్దరూ కలిసి పని మొదలుపెట్టారు. ఇంటి పక్కన పెద్ద గుంట తవ్వారు. నీటిని గుంటలోకి మళ్ళించడానికి కొన్ని పాత పైపులను, పెంకులను ఉపయోగించి ఒక చిన్న కాలువను నిర్మించారు.

ఆ రోజు రాత్రే మళ్ళీ భారీ వర్షం కురిసింది. తెల్లారి ఉదయం లేచి చూస్తే, వారి శ్రమకు తగ్గ ఫలితం కనిపించింది. గుంట వర్షపు నీటితో నిండి, ఉంది. ఈ విషయం క్రమంగా ఊరంతా పాకింది. శుభోద్ ఆలోచనను విని గ్రామస్తులు ఆశ్చర్య పోయారు. ప్రతి ఇంట్లోనూ గుంటలు తవ్వి, వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం మొదలుపెట్టారు. కొద్ది కాలంలోనే రామాపురం నీటి సమస్య నుంచి పూర్తిగా బయటపడింది. ఎండిన పొలాలు పచ్చ బడ్డాయి, రైతుల ముఖాల్లో చిరునవ్వులు వికసిం చాయి. శుభోద్ చిన్న ఆలోచన రామపురం ప్రజల జీవితాలలో కొత్త వెలుగు నింపింది.

- అడ్డూరి వెంకటరమణ.

ఒత్తులు రాయండి

అమ --	నాన --
చెలి --	అక --
గొడలి --	తండి --
మొక --	మొగ --
చెటు --	పువు --

పిల్లలూ, ఇక్కడ కొన్ని తెలుగు పదాలు ఇచ్చాం. అయితే గీత గీసిన అక్షరం కింద ఒత్తు రాయలేదు. ఒత్తు రాసి సరైన పదం వచ్చేలా మీరు చేయండి.



నేను గీసిన బొమ్మ

జడ జాన్ వెస్లీ,
1వ తరగతి,
కేంద్రీయ విద్యాలయం,
సత్తెనపల్లి, పల్నాడు జిల్లా.

కె.రాజేశ్వరి.
5వ తరగతి
ఎంపియుపి స్కూలు,
పి.నైనవరం,
విజయవాడ రూరల్ మండలం, ఎన్‌టిఆర్ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

థైరాయిడ్‌ను నిర్లక్ష్యం చేయొద్దు...

నేటి రోజుల్లో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల్లో థైరాయిడ్ ప్రధానమైంది. ఇది చాలా సున్నితమైన సమస్య. దీనిని నిర్లక్ష్యం చేస్తే అనేక కాంప్లికేషన్స్ ఎదురవుతాయి. అందుకే ముఖ్యంగా మహిళలు ఆరోగ్యం విషయంలో అనేక జాగ్రత్తలు తీసుకోవాలి. థైరాయిడ్ ఉన్నట్లుగా తెలిసిన తర్వాత డాక్టరు సూచనలు పాటించటం ముఖ్యం. మందుల వాడకం, తినే ఆహారం విషయంలోనూ కొన్ని జాగ్రత్తలు పాటించటం అత్యుత్తమం. అందుకే ఒత్తిడులకు దూరంగా ఉంటూ ప్రతిరోజూ కొంత సమయమైనా వ్యాయామానికి కేటాయించాలి. తద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. థైరాయిడ్‌ను క్రమంగా తగ్గించుకోవచ్చు.

- డాక్టర్ కోలా విజయకుమారి,
ప్రొఫెసర్, ఎండి ఆయుర్వేద,
డాక్టర్ నోరి రామశాస్త్రి ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల, విజయవాడ
వైస్ ప్రిన్సిపల్, ప్రసూతి వైద్య నిపుణురాలు, సెల్ : 9490106269



శరీర జీవక్రియలన్నీ సక్రమంగా జరగాలంటే థైరాయిడ్ గ్రంథి సరిగ్గా పని చేయాలి. థైరాయిడ్ గ్రంథి నుంచి విడుదలైన హార్మోన్లు రక్తప్రవాహంలో కలిసి చాలా కీలకమైన జీవక్రియలను నిర్వహిస్తుం టాయి. శ్వాసవ్యవస్థ, గుండె, నాడీ, జీర్ణవ్యవస్థ, సంతానోత్పత్తి వ్యవస్థ... ఇలా చాలా వాటిపై థైరాయిడ్ హార్మోన్ ప్రభావం ఉంటుంది. శరీరం శక్తిని వినియోగించుకునేందుకు, వెచ్చగా ఉండేందుకు, మెదడు, గుండె, కండరాలు, ఇతర అవయవాలు సక్రమంగా పని చేసేందుకు అవసరమైన హార్మోన్లను ఈ గ్రంథి ఉత్పత్తి చేస్తుంది. నిశ్చల జీవనశైలి, చెడు ఆహార అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం, అయోడిన్ లోపం, ఆటో ఇమ్యూనిటీ కారణంగా థైరాయిడ్ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. థైరాయిడ్ సమస్య ఉంటే.. జీవక్రియలు సజావుగా జరగడానికి సరిపడ థైరాక్సిన్ హార్మోన్‌ను థైరాయిడ్ గ్రంథి ఉత్పత్తి చేయలేదు. హైపోథలామస్, పిట్యూటరీ, థైరాయిడ్ వ్యవస్థలలో మార్పులు రావడం వల్ల థైరాయిడ్ గ్రంథి పనితీరులో మార్పులు వచ్చి.. హైపర్ థైరాయిడిజమ్, హైపోథైరాయిడిజం వంటి సమస్యలు వస్తాయి. థైరాయిడ్ కారణంగా బరువు పెరగడం లేదా తగ్గడం, జుట్టు రాలడం, అలసట, నెలసరి సక్రమంగా రాకపోవడం, గర్భం దాల్చకపోవడం.. వంటి ఎన్నో సమస్యలు ఎదురవుతుంటాయి.

శరీర విధులపై ప్రభావం

థైరాయిడ్ గ్రంథి మెడ మధ్య స్వరపేటిక క్రింద భాగాన, కాలర్ ఎముక పైన సీతాకోక చిలుకను పోలిన ఆకారంలో ఉంటుంది. శరీరం పనితీరుకు అవసరమైన హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది. ఈ గ్రంథి ద్వారా స్రవించే హార్మోన్ల కారణంగానే మానవ శరీరంలో జీవక్రియలు, అభివృద్ధి సక్రమంగా జరుగుతాయి. థైరాయిడ్ గ్రంథిలో ఏదైనా సమస్య ఏర్పడితే అది మొత్తం శరీర విధులను ప్రభావితం చేస్తుంది. థైరాయిడ్ వ్యాధి ఒక దీర్ఘ కాలిక సమస్య. ఈ వ్యాధితో బాధపడే వారు అనేక ఆరోగ్య సమస్యలను (హృదయ స్పందన రేటు, మానసిక స్థితి, శరీరంలో శక్తి స్థాయిలు, జీవక్రియలు, ఎముకల ఆరోగ్యం, గర్భధారణ, శరీర ఉష్ణోగ్రత, కొవ్వు నియంత్రణ) ఎదుర్కోవాల్సి ఉంటుంది. థైరాయిడ్ వ్యాధి అనేది లింగం, వయస్సుతో సంబంధం లేకుండా ఎవరికైనా రావొచ్చు. అయితే ఈ సమస్య మగవారి కంటే ఆడవారిలోనే దాదాపు రెండింతలు ఎక్కువగా కనిపిస్తుంది.

డిఎస్‌హెచ్‌తో నిర్ధారణ

థైరాయిడ్ గ్రంథి ముఖ్యంగా రెండు ప్రధాన హార్మోన్లను థైరాక్సిన్ (టి-4), ట్రైయోడోథైరోనిన్ (టి-3)ని తయారు చేస్తుంది. టి 3, టి 4 హార్మోన్లు అనేవి మన శరీరంలోని అవయవాల జీవక్రియలకు సంబంధించిన హార్మోన్లు. ఈ హార్మోన్లు శరీరంలోని ప్రతి కణాన్ని ప్రభావితం చేస్తాయి. టి3, టి 4 తయారీకి టిఎస్‌హెచ్ (థైరాయిడ్ స్టిములేటింగ్ హార్మోన్) అనేది అవసరం. ఎప్పుడైతే శరీరంలో టి 3, టి 4 తగ్గుతాయో, అప్పుడు వీటి ఉత్పత్తిని పెంచడానికి టిఎస్‌హెచ్ విడుదల అవుతుంది. ముఖ్యంగా థైరాయిడ్ స్టిమ్యులేటింగ్ హార్మోన్ల స్థాయిని తెలుసుకోవడానికి టిఎస్‌హెచ్ పరీక్ష నిర్వహిస్తారు. టిఎస్‌హెచ్ సాధారణ స్థాయి పిఐయు/ ఎంఎల్ 0.35-5.50 సిఎల్ఐఎ వరకూ టిఎస్‌హెచ్ ఉంటుంది. 5.5 దాటితే టిఎస్‌హెచ్ స్థాయిని హైపోథైరాయిడ్‌గా పరిగణిస్తారు. అదేవిధంగా టిఎస్‌హెచ్ స్థాయి 0.4 ఎం యు/ ఎల్‌కంటే తక్కువగా ఉంటే హైపర్ థైరాయిడ్‌గా పరిగణిస్తారు.

ఈ జాగ్రత్తలు తీసుకోవాలి

శరీరంలో థైరాయిడ్ హార్మోన్ అధికంగా ఉత్పత్తి అయినప్పుడు 'హైపర్ థైరాయిడిజం', అదేవిధంగా థైరాయిడ్ హార్మోన్ తక్కువ పరిమాణంలో ఉత్పత్తి అయినప్పుడు 'హైపోథైరాయిడిజం' సమస్యల భారిన పడతారు.

డాక్టర్‌ను సంప్రదించటం మేలు

థైరాయిడ్ గ్రంథిలో వాపు లేదా అసౌకర్యంగా ఉన్నట్లు అయితే వైద్యులను సంప్రదించడం చాలా అవసరం. ఒకవేళ రక్త పరీక్షలో బాగున్నప్పటికీ గొంతు ముందు భాగంలో గడ్డ లాగా, లేక వాపు లాగా ఉంటే, నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల సలహా మేరకు వెంటనే గొంతు స్కాన్ చేయించడం వంటివి చేయాలి. అవసరమైతే ఆ వాపుకు (ఎఫ్ఎన్ఎసి) పరీక్ష వంటివి కూడా తప్పక చేయించాలి. కుటుంబంలో గాయిటర్ లాంటి థైరాయిడ్ జబ్బు ఉన్నవాళ్లు అతిగా ఫ్రైడ్, ప్రాసెస్డ్ ఫుడ్స్, సోయా ఉత్పత్తి ఆహారం, క్యాబేజీ తినడం వంటి విషయాల్లో జాగ్రత్తలు తీసుకోవాలి.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలి.
- తగినంతగా అయోడిన్, థైరాయిడ్ హార్మోన్‌ను కలిగి ఉండడం (థైరాయిడ్ హార్మోన్ సరిగ్గా ఉత్పత్తి కావడానికి అయోడిన్ ఎంతో అవసరం. ఆహారంలో అయోడిన్ తగినంత లేకపోతే థైరాయిడ్ హార్మోన్ అనేది అవసరమైనంత విడుదల కాదు, దీంతో థైరాయిడ్ గ్లాండ్ కూడా వాపుకు గురవుతుంది)
- థైరాయిడ్ స్థాయిలను అదుపులో ఉంచుకోవడానికి ఆహారం ప్రధాన పాత్ర పోషిస్తుంది కావున ప్రొటీన్స్, విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండే సమతుల్యమైన ఆహారం తీసుకోవాలి.
- థైరాయిడ్ సమస్య ఉన్న వారు శరీర బరువును అదుపులో ఉంచుకోవాలి.
- డాక్టర్ సూచనల మేరకు ప్రతిరోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ఒత్తిడి, ఆందోళనలను అదుపులో ఉంచుకోవాలి.
- వైద్యులు సిఫారసు చేసిన ట్యాబ్లెట్లను ప్రతి రోజూ క్రమం తప్పకుండా వేసుకోవాలి.
- థైరాయిడ్ టాబ్లెట్ వేసుకున్నాక ఇతర టాబ్లెట్స్ వేసుకోకూడదు.
- థైరాయిడ్ టాబ్లెట్లకు ఎండ తగలడం వలన కూడా వాటి ప్రభావం తగ్గిపోగలదు. కాబట్టి వాటిని ఎండ తగలని స్థలంలో పెట్టుకోవాలి.

జాతీయ అవార్డు గ్రహీతలకు అభినందనలు : అల్లు అర్జున్

71వ జాతీయ అవార్డుల్లో ఉత్తమ నటుడిగా షారూఖ్‌ఖాన్, విక్రాంత్ మస్సేలను గతేడాది జాతీయ ఉత్తమ నటుడు అవార్డు అందుకున్న అల్లు అర్జున్ అభినందించారు. 12త్ ఫెయిల్ తన ఫేవరెట్ చిత్రాల్లో ఒకటని, ఇందులో హీరోగా చేసిన విక్రాంత్ మస్సేకి అవార్డ్ రావడం తనకు ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఉత్తమ నటిగా నిలిచిన రాణీ ముఖర్జీకి కూడా శుభా కాంక్షలు తెలిపారు. తెలుగు సినిమా జాతీయ అవార్డుల్లో మెరవడం తనకు ఎంతో సంతోషంగా ఉందని చెప్పుకొచ్చారు. ఉత్తమ తెలుగు చిత్రంగా నిలిచిన 'భగవంత్ కేసరి' టీమ్‌కి అభినందనలు తెలిపారు. బాలనటిగా నిలిచిన సుకృతి(సుకుమార్ కుమార్తె)కి కూడా అభినందనలు తెలిపారు. విఎఫ్ఎక్స్ విభాగంలో 'హనుమాన్'కి అవార్డు రావడంపై దర్శకుడు ప్రశాంత్ వర్మ, 'బేబి' చిత్రానికి స్క్రీన్ ప్లే విభాగంలో సాయి రాజేష్, సింగర్ రోహిత్ అవార్డులు దక్కించుకోవడంపై ఆనందాన్ని వ్యక్తంచేశారు.

మలయాళ నటుడు నవాస్ మృతి

మలయాళ నటుడు కళాభవన్ నవాస్ (51) అనుమానాస్పద స్థితిలో మృతిచెందారు. చొట్టనిక్కరలోని హోటల్ గదిలో శవమై కనిపించారు. సినిమా షూటింగ్‌లో భాగంగా ఓ హోటల్‌లో బస చేశారు. హోటల్ సిబ్బంది తలుపుకొట్టినా తెరవలేదు. సమాచారం మేరకు పోలీసులు వచ్చి తలుపులు పగలగొట్టి చూడగా శవమై కనిపించారు. దీంతో ఆయన మరణవార్త వెలుగులోకి వచ్చింది.

కళాభవన్ నవాస్ బహుముఖ ప్రజ్ఞాశాలి. మలయాళ సినిమాలో మిమిక్రీ కళాకారుడిగా, ప్లేబ్యాక్ సింగర్‌గా, నటుడిగా ప్రశంసలు అందుకున్నారు. కళాభవన్ మృతి పట్ల ముఖ్యమంత్రి పినరయి విజయన్ సంతాపం తెలిపారు. పలువురు సినీ ప్రముఖులు భౌతికకాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.

మంచి విజయాన్నిచ్చారు : విజయ్ దేవరకొండ



'కింగ్‌డమ్' సినిమాకి ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది. తెలుగు రాష్ట్రాల్లో మాత్రమే కాకుండా.. ఇతర రాష్ట్రాల్లోనూ, ఓవర్సీస్‌లో విశేష స్పందన లభిస్తుంది. ముఖ్యంగా మలయాళంలో ఈ స్థాయి స్పందన ఊహించలేదు. మలయాళ వెర్షన్ విడుదల చేయకపోయినా.. అక్కడి ప్రేక్షకులు ఇంతటి ప్రేమ చూపించడం చాలా ఆనందంగా ఉంది. దర్శకుడు గౌతమ్ తిన్ననూరి గౌతమ్ కుటుంబ బంధాలను, ఎమోషన్స్‌ని డీల్ చేసే విధానం నాకు ఇష్టం. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో ప్రధానంగా కథ ఉంటుంది. మొదటి భాగంతో పోలిస్తే రెండో భాగంగా ఇంకా అద్భుతంగా ఉండబోతుంది' అని కథానాయకుడు విజయ్ దేవరకొండ అన్నారు. ఆయన నటించిన 'కింగ్‌డమ్' సినిమా జులై 31న విడుదలై విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. ఈ సందర్భంగా విజయ్‌దేవరకొండ పై విధంగా స్పందించారు.

'ఓజీ'లో 'ఫైర్ స్టార్మ్' పాట విడుదల

పవన్ కళ్యాణ్ నటిస్తున్న తాజా చిత్రం 'ఓజీ'. ఈ సినిమా నుంచి మొదటి గీతం 'ఫైర్ స్టార్మ్' విడుదలైంది. డివివి ఎంటర్‌టైన్మెంట్ పతాకంపై డివివి దానయ్య నిర్మిస్తున్నారు.

సుజీత్ దర్శకత్వం వహిస్తున్నారు. గ్యాంగ్‌స్టర్‌గా పవన్ కళ్యాణ్ నటిస్తున్నారు. ఇమ్రాన్ హష్మీ, ప్రియాంక మోహన్, అర్జున్ దాస్, ప్రకాష్ రాజ్, శ్రియా రెడ్డి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఎస్.తమన్ సంగీతం. ఛాయాగ్రాహకుడిగా రవి కె చంద్రన్, ఎడిటర్‌గా నవీన్ నూలి వ్యవహరిస్తున్నారు. సెప్టెంబర్ 25న ఈ సినిమా విడుదల కానుంది.

సందేశాత్మక చిత్రంగా 'ఇద్దరికీ కొత్తేగా!



'మానవ సంబంధాలు అంటే మనుషుల మధ్య ఉన్నటువంటి సంబంధాలు. ఇవి కుటుంబ, స్నేహ, సామాజిక, వృత్తి సంబంధాలు. సమాజంలో ఇవి వ్యక్తుల జీవితాల్లో చాలా ముఖ్యమైనవి. మానసిక, సామాజిక అభివృద్ధికి దోహదం చేస్తాయి. మానవ సంబంధాలను పట్టిచూపే చిత్రంగా 'ఇద్దరికీ కొత్తేగా...!!" నిలుస్తుంది. సమాజంలోని వ్యక్తుల మధ్య ప్రేమలు, ప్రేమకథలు ఉంటాయి. సినిమాల్లో నాయికా నాయకుల వ్యక్తిత్వాలూ, ఇష్టాఇష్టాలూ, పరిచయ-ప్రణయాలూ సినిమాలో చూపడం సహజం. కానీ ఈ చిత్రంలోని ప్రేమతత్వం తొణికిసలాడుతుంది. సమాజం పట్ల బాధ్యతగా ఉండే వ్యక్తుల కథ ఇది. మానవీయ విలువలను పెంపొందించే చిత్రంగా నిలుస్తుందని నేను నమ్ముతున్నా' అని భారత క్రికెట్ మాజీ కెప్టెన్ అజారుద్దీన్ అన్నారు. క్రిష్ణ క్రియేషన్స్ బ్యానర్‌పై కుల్లపరెడ్డి హేమచంద్రారెడ్డి కథానాయకుడిగా, వకీల్‌నామా సురేష్‌బాబు కుల్లపరెడ్డి దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కనుంది. హైదరాబాద్‌లో ఈ సినిమా పరిచయ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వివరాలు అజారుద్దీన్ పై విధంగా మాట్లాడారు. సుజాత, హరిత, లావణ్య కథానాయికలు నటిస్తున్న ఈ చిత్రంలో టాలీవుడ్‌కు చెందిన ప్రముఖ సీనియర్ నటులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు.

జైస్వాల్ సెంచరీ

- ఆకాశ్‌దీప్, జడేజా, సుందర్ అర్ధసెంచరీలు
- టంగ్‌కు ఐదు వికెట్లు
- ఇంగ్లండ్ లక్ష్యం 374, ప్రస్తుతం 50/1

ఓవల్: ఐదో, చివరి టెస్ట్‌లో ఇంగ్లండ్ ముందు 374 పరుగుల లక్ష్యాన్ని టీమిం డియా నిలిపింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ సెంచరీకి తోడు, నైట్‌వాచ్‌మన్ ఆకాశ్ దీప్, ఆల్‌రౌండర్లు జడేజా, సుందర్ అర్ధసెంచరీ లతో రాణించారు. దీంతో భారతజట్టు రెండో ఇన్నింగ్స్‌లో 396పరుగులకు ఆలౌటైంది. తొలి ఇన్నింగ్స్‌లో 23 పరుగులు వెనుకబడి భారతజట్టు ఇంగ్లండ్ ముందు ఒకరకంగా భారీ లక్ష్యాన్ని నిలిపింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ జట్టు మూడోరోజు ఆట నిలిచే సమయానికి వికెట్ నష్టపోయి 50 పరుగులు చేసింది. ఓవర్‌నైట్ బ్యాటర్లు జడేజా, జురెల్ రాణించడంతో మూడోరోజు టీ విరామ సమయానికి భారతజట్టు 71 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 304 పరుగులు చేసింది. ఆ సమయానికి భారతజట్టు ఇంగ్లండ్‌పై 281పరుగుల ఆధిక్యతలో నిలిచింది. ఓవర్ నైట్ బ్యాటర్లు యశస్వి జైస్వాల్, ఆకాశ్ దీప్ కలిసి తొలి సెషన్‌లో వికెట్ కోల్పోకుండా జాగ్రత్తగా ఆడారు. అట్కిన్సన్ ఓవర్లో బౌండరీలతో ఆకాశ్‌దీప్ కెరీర్లో మొదటి అర్ధ శతకం నమోదు చేశాడు. సీనియర్ ప్లేయర్లు విఫలమైనా కెప్టెన్ నమ్మకాన్ని ఆకాశ్ దీప్ నిలబెట్టాడు. ఇక జైస్వాల్ తొలి ఇన్నింగ్స్‌లో విఫలమైనప్పటికీ, రెండో ఇన్నింగ్స్‌లో తన శైలిలో దూకుడుగా ఆడుతూ సెంచరీ కొట్టాడు. లంచ్ సమయానికి భారత జట్టు 3 వికెట్ల నష్టానికి 189 పరుగులు చేసింది.

ముందు జైస్వాల్.. చివర్లో సుందర్..

ఓపెనర్ యశస్వి జైస్వాల్ మూడోరోజు సెంచరీతో కదం తొక్కాడు. చివర్లో సుందర్ సిక్సర్లు, ఫోర్లతో అర్ధసెంచరీని పూర్తి చేశాడు. జైస్వాల్ కేవలం 127 బంతుల్లో 13 బౌండరీలు, రెండు సిక్సర్ల సాయంతో సెంచరీ సాధించాడు. జైస్వాల్ కెరీర్‌లో ఇది టెస్టుల్లో 6వ సెంచరీ. భారతజట్టు 357 పరుగులకు 9వికెట్లు కోల్పోయిన దశలో సుందర్ ఫోర్లు, సిక్సర్లతో అర్ధసెంచరీని పూర్తి చేశాడు. కేవలం 46బంతుల్లోనే 4ఫోర్లు, 4సిక్సర్ల సాయంతో అర్ధసెంచరీని పూర్తి చేశాడు. వ్యక్తిగత స్కోర్ 53పరుగుల వద్ద టంగ్ బౌలింగ్‌లో క్రాలే క్యాచ్ అందుకోవడంతో ఇండియా ఇన్నింగ్స్ ముగిసింది. ఇక టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 11 పరుగుల వద్ద ఔటై.. ఇంగ్లండ్‌పై అత్యధిక పరుగులు చేసిన సునీల్ గవాస్కర్ రికార్డును శుభ్‌మన్ బ్రేక్ చేయలేకపోయాడు.

ఆకాశ్ దీప్ తొలి అర్ధసెంచరీ

నైట్‌వాచ్‌మన్‌గా వచ్చి అర్ధసెంచరీ కొట్టిన రెండో భారత క్రికెటర్‌గా ఆకాశ్ దీప్ చరిత్రకెక్కాడు. 2011లో అమిత్ మిశ్రా ఇంగ్లండ్‌పైనే 84 పరుగులు కొట్టాడు. ఆ తర్వాత 14ఏళ్లకు ఆకాశ్ నైట్ వాచ్‌మన్‌గా క్రీజ్‌లో వచ్చి అర్ధసెంచరీతో మెరిసాడు. బర్మింగ్‌హమ్ టెస్టులో 9 వికెట్లతో ఇంగ్లండ్ ఓటమిలో కీలక పాత్ర పోషించిన ఆకాశ్ దీప్ ఓవల్‌లో తన బ్యాట్ పవర్ చూపిస్తున్నాడు. సాయి సుదర్శన్ ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన అతడు.. మూడో రోజు తనదైన షాట్లతో అలరిస్తున్నాడు. ఇంగ్లండ్ పేస్ బౌలర్లను అలవోకగా ఎదుర్కోవడమే కాదు ఏకంగా అర్ధ శతకం కూడా సాధించాడు. అట్కిన్సన్ ఓవర్లో బౌండరీతో ఫిఫ్టీ పూర్తి చేసుకున్నాడు ఆకాశ్. ఇంతకుముందు టెస్టుల్లో తన అత్యధిక స్కోర్ 31ను అధిగమించిన ఆకాశ్.. చిరస్మరణీయ హాఫ్ సెంచరీతో ఔరా అనిపించాడు.

స్కోర్‌బోర్డు...

ఇండియా తొలి ఇన్నింగ్స్: 224పరుగులు

ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ : 247పరుగులు

ఇండియా రెండో ఇన్నింగ్స్: జైస్వాల్ (సి)ఓవర్టన్ (బి)టంగ్ 118, కెఎల్ రాహుల్ (సి)రూట్ (బి)టంగ్ 7, సాయి సుదర్శన్ (ఎల్‌బి)అట్కిన్సన్ 11, ఆకాశ్‌దీప్ (సి)అట్కిన్సన్ (బి)ఓవర్టన్ 66, శుభ్‌మన్ గిల్ (ఎల్‌బి)అట్కిన్సన్ 11, కరణ్ నాయర్ (సి)జేమీ స్మిత్ (బి)అట్కిన్సన్ 17, జడేజా (సి)బ్రూక్ (బి)టంగ్ 53, జురెల్ (ఎల్‌బి)ఓవర్టన్ 34, సుందర్ (సి)క్రాలే (బి)టంగ్ 53, సిరాజ్ (ఎల్‌బి)టంగ్ 0, ప్రసిధ్ (నాటౌట్) 0, అదనం 26. (88 ఓవర్లలో ఆలౌట్) 396 పరుగులు.

వికెట్ల పతనం: 1/46, 2/70, 3/177, 4/189, 5/229, 6/273, 7/323, 8/357, 9/357, 10/396

బౌలింగ్: అట్కిన్సన్ 27-3-127-3, టంగ్ 39-4-125-5, ఓవర్టన్ 22-2-98-2, బేథెల్ 4-0-13-0, రూట్ 5-1-15-0.

సెమీస్‌లో ఓడిన లక్ష్యసేన్, తరుణ్

మకావు బ్యాడ్మింటన్ టోర్నీ



మకావు: మకావు బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్ల పోరాటం ముగిసింది. పురుషుల సింగిల్స్‌లో సెమీస్‌కు చేరిన లక్ష్యసేన్, తరుణ్ మన్నేపల్లి ఓటమి పాల య్యారు. తరుణ్ మూడు సెట్ల హోరాహోరీ పోరులో మలేషియా షట్లర్ చేతిలో, లక్ష్యసేన్ 5వ ర్యాంకర్, ఇండోనేషియా చెందిన ఫర్హాన్ చేతిలో వరుససెట్లలో పరాజయాన్ని చవిచూశారు. తొలి సెమీస్‌లో తరుణ్ మన్నేల్లి 21-19, 16-21, 16-21తో జస్టిన్ హో చేతిలో పోరాడి ఓడాడు. తొలి గేమ్‌ను చేజిక్కించుకున్న తరుణ్.. ఆ తర్వాత రెండు గేమ్‌లలో పోరాడినా ప్రయోజనం లేకపోయింది. ఈ మ్యాచ్ సుమారు గంటా 21 నిమిషాలసేపు సాగింది. ఇక 2వ సీడ్‌గా బరిలోకి దిగిన లక్ష్యసేన్ 16-21, 9-21తో నిరాశపరిచాడు. ఈ గేమ్ కేవలం 39 నిమిషాల్లోనే ముగిసింది.

డబుల్స్ ఫైనల్‌కు మానుష్ జోడి

ఇగుకు (బ్రెజిల్): ప్రపంచ టేబుల్ టెన్నిస్ టోర్నీ ఫైనల్లోకి మానుస్ షా ప్రవేశించాడు. శుక్రవారం రాత్రి జరిగిన సెమీస్ పురుషుల, మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్లోకి మానుష్ ప్రవేశించాడు. మానుష్-మానవ్ ఠక్కర్‌లతో కూడిన పురుషుల డబుల్స్ జంట 3-2(5-11, 11-9, 11-6, 8-11, 11-5)తో చైనీస్ తైపీకి చెందిన హుయాంగ్-యాన్‌లను చిత్తుచేశారు. టాప్‌సీడ్‌గా బరిలోకి దిగిన భారత జంట క్వార్టర్‌ఫైనల్లో ఫ్రాన్స్‌కు చెందిన ఫ్లోరియన్-బర్డెట్‌లపై విజయం సాధించారు. ఫ్రెంచ్‌పై మానుష్-మానవ్ 3-2(11-6, 2-11, 6-11, 11-3, 11-6)తో జపాన్ జంటను చిత్తుచేశారు. ఇక ప్రి క్వార్టర్స్‌లో జపాన్ జంటపై 3-1(11-8, 3-11, 11-8, 11-6)తో విజయం సాధించి తుది పోరుకు అర్హత సాధించారు. ఈ ఏడాది జూన్‌లో జరిగిన డబ్ల్యుటిటి కంటెండర్ టోర్నీలో భారతజంట రన్నరప్‌తో నిలిచారు. ఫైనల్లో వీరు 2వ సీడ్ జర్మనీకి చెందిన బెనెడిక్-డాంగ్ క్యూలతో తలపడనున్నారు. ఇక మిక్స్‌డ్ డబుల్స్ సెమీస్‌లో మానుష్ షా-దివ్య ఛితాలే జంట 3-0(11-7, 11-2, 11-7)తో ట్యునీషియాకు చెందిన నికోలాస్-పాలినా వెగాను ఓడించారు. ఆదివారం జరిగే ఫైనల్లో వీరు జపాన్‌కు చెందిన ఐదా-హౌనోకాలతో తలపడనున్నారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68